ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో **ఒక పూర్తి పేజీ**



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-2-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 9 పేజీలు: 12 వెల: 6.50


## ఇంకా తేలని ఢిల్లీ ముఖ్యమంత్రి

## నమీబియా జాతిపిత నుజోమా కన్నుమూత

9లో



# మళ్లీ దద్దరిల్లిన దండకారణ్యం

## భారీ ఎన్‌కౌంటర్

# 31మంది మావోయిస్టులు హతం

### ఇద్దరు జవాన్లు మృతి, మరికొందరికి గాయాలు

### మృతుల్లో పలువురు అగ్రనేతలు

### చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర జాయింట్ ఆపరేషన్

### 40 రోజుల్లో 80 మంది నక్సల్స్ మృత్యువాత



**చర్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** వరస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో రక్తమోడుతుంది.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విధంగా మాటలు నిజం అయ్యేలా కనిపిస్తుంది. తాజా సంఘటనలు చూస్తుంటే ..గడిచిన 40 రోజుల వ్యవధిలో వివిధ ఎన్ కౌంటర్లలో సుమారు 80 మందికి పైగా మావోయిస్టులు మృత్యువాత పడ్డారు..తాజాగా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఇంద్రావతి నేషనల్ ఏరియా పార్క్ అటవి ప్రాంతంలో ఆదివారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా ఇద్దరు జవాన్లు మృతిచెందారు.మరో ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి.నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో ఇంద్రావరి ఏరియా కమిటీతో పాటు మరికొందరు మావోయిస్టు అగ్రనేతలు సమావేశం అయ్యారన్న ఇంటిలిజెన్సీ (నిఘా వర్గాల ) సమాచారం మేరకు బీజాపూర్ దంతెవాడ జిల్లాలకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ బలగాలతో పాటు మహరాష్ట్రకు చెందిన సి60 బలగాలు ఉమ్మడి ఆపరేషన్ చేపట్టాయి. మావోయిస్టులే లక్ష్యంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టిమ భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో >>2


# పెత్తనం కాదు.. సేవ ముఖ్యం

## ఏ వ్యక్తికి నేను వ్యతిరేకం కాదు..

### ప్రజలకు మేలు చేయని విధానాలతో విభేదిస్తా

### తలసరి ఆదాయంలో రాష్ట్రం పస్ట్ కావాలన్నదే లక్ష్యం

### మీడియాతో సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికి అని నాయకులు గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆయన తన వ్యక్తిగత కార్యాలయంలో ఈ రోజు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, అధికారం, రాజకీయంతో పెత్తనం చేయాలనుకుంటే కాలగతిలో కనుమరగువుతారన్నారు.తాను ఏ వ్యక్తికి వ్యతిరేకం కాదన్నారు. ఎవ్వరితోనైనా సైద్దాం తికంగా విబేధిస్తానన్నారు.తనదైన మార్గంలో ప్రజా సంక్షేమానికి కృషి మంచిని సాధించామన్నారు. వ్యకిగత కక్షలతో వ్యవహరించిన అధినేతలకు ప్రజలే గట్టి బుద్ది చెబుతారు. విధ్వంసం చాలా సులభం. నిర్మాణాత్మకంగా పనిచేయడం చాలాకష్టం. మొత్తం ప్రజల అవకాశాలను సర్వ నాశనం చేశారు. సంపద సృష్టించలేని వ్యక్తులు, ప్రభుత్వ ఆదాయం పెంచలేని వ్యక్తులకు బటన్ నొక్కే అర్హతలేదు. ప్రజలకు సంక్షేమం అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. అదే సుస్థిర పాలన. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలుగా మనందరం ఎన్నికల మేనిఫెస్టో చెప్పాం కాబట్టి ఏం చేసినా పర్లేదు, ఇష్టానుసారంగా మాట్లాడతానంటే కుదరదు.తాను వ్యక్తులను విమర్శించడంలేదు. వారు అవలంభించిన సిద్ధాంతాల వల్ల ప్రజలకు మేలు జరగలేదని చెబుతున్నారు. జగన్ రెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగానే గెలిపించారు. ప్రతిపక్ష నేతగా కాదు. విలువలు లేని వారు విలువలపై మాట్లాడటం సబబు కాదు. నా అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ 60 దేశాల్లో నిరసనలు తెలిపారు. తెలంగాణలోనూ నిరసనలు జరిగాయి. వాటిని అణగదొక్కాలని చూశారు. కానీ ఏమైందో అందరం చూస్తున్నాం. ఒకప్పుడు కమ్యూనిస్టులు బలంగా ఉన్నారు. నేడు ఆదరణ కోల్పోయారు. 1995లో నేను ప్రజలను చైతన్య పరిచాను. నేడు నరేంద్ర మోడీ అదే చేస్తున్నారు. నేడు >>2



# మణిపూర్ సిఎం రాజీనామా

### గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన బీరేన్‌సింగ్

### తెగల సంక్షోభంలో కునారిల్లిన రాష్ట్రం

**ఇంపాల్, ఫిబ్రవరి 9:** మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ ఆదివారం తన పదవికి రాజీనామా చేసారు. తన రాజీనామా లేఖను ఇంఫాల్‌లోని గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లాకు అందచేసారు. తొలతిసారి 2017లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బీరేన్‌సింగ్ రెండోసారి 2022లో సీఎంగా నియమి తుల య్యారు. సీఎంగా రాజీనామా చేయడానికి ముందు బీరేన్‌సింగ్ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమి త్‌షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర సీఎంగా బాధ్యతలుచేపట్టిన తర్వాత గత రెండేళ్లుగా మణి పూర్‌లోని మెయిటీ కుకీజాతుల మధ్య హింసకొనసాగుతున్నది. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య >>2

# అలసత్వం విడనాడండి

### ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాఖల తీరు మార్చుకోవాలి

### అధికారుల తీరుపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిష్కరించడంలో రెవెన్యూశాఖలో అలసత్వం వీడనాడకుంటే తీవ్రస్థాయిలో స్పందించాల్సి వస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను పరిష్కరించడంలో రెవెన్యూ యంత్రాంగం నాన్చుడు వైఖరిని ఎందుకు ప్రదర్శిస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.ఈ విషయంలో పదేపదే చెబుతున్నా జిల్లాల్లో పరిష్కార చర్యలు తీసుకోవడంలో ఎందుకు రెవెన్యూ అంశాలను పరిష్కరించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారంటున్నారు.రెవెన్యూ అంశాలకు సంబంధించి పౌరసదస్సులో, టీడీపీ ప్రజా దర్బారులో వస్తున్న ఇంకా,ఇంకా ఫిర్యాదులు రావడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా స్పందించి, అధికారులను వర్చువల్‌గా ప్రశ్నించారంటున్నారు.ఇక వివిధ మార్గాల్లో గతేడాది జూన్ 15 నుంచి ఇటీవల వరకు రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రభుత్వానికి సుమారు 3.53 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో ఇప్పటివరకు 1.71 లక్షల అర్జీలను మాత్రమే పరిష్కరించినట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది. పరిష్కారమైనట్లు చెబుతున్న వాటిలోనూ కొన్ని దరఖాస్తులపై తీసుకున్న చర్యలు కాగితాలపైనే ఉన్నాయని సమచారం. వినతులు పరిష్కార చర్యలపై రెవెన్యూ శాఖ ప్రతి వారం సమీక్షిస్తూనే ఉంది. బాధితుల వినతులు తహసీల్దార్ల నుంచి వీఆర్వోల వద్దకు వెళ్తున్నాయి. వీఆర్వోల్లో కొందరు వీటిపై శ్రద్ధపెట్టకుండానే పరిష్కరించినట్లు చూపుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీఆర్వోలు, ఇతర రెవెన్యూ సిబ్బంది కొరతతోపాటు, ఇతర విధుల భారం ఉన్నతాధికారులను ఇబ్బందిపెడుతోంది. వీటిలో ఇప్పటివరకు 78,767 మాత్రమే పరిష్కారమయ్యాయి. మరో 1.6 లక్షలు పరిశీలనలో ఉన్నాయి. భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు 83శాతం, ప్రభుత్వ భూఆక్రమణలపై 80 శాతం, భూ కేటాయింపులకు సంబంధించి 73 శాతం వరకు ఉన్నాయి. కొన్ని ఫిర్యాదులు రీసర్వేకు చెందినవి. ఫిర్యాదుల పరిష్కారంలో పార్వతీపురం, పాలకొండ, శ్రీకాకుళం, పలాస రెవెన్యూ డివిజన్లు బాగా వెను కబడ్డాయి. ఫిర్యాదుల పరిష్కారంలో విజయవాడ, తిరు వూరు, చీరాల డివిజన్లు ముందు వరసలో ఉన్నాయి. వార్డు, రెవెన్యూ కార్యదర్శుల పని తీరుపై 7,677 ఫిర్యాదులు వచ్చాయి. అత్యధిక ఫిర్యాదులు ఎన్టీఆర్ జిల్లాలో నమోదయ్యాయి. కొందరు అన్నదాతలు తమ భూమికి 1బి అడంగల్ ఆన్‌లైన్‌లో కనిపించడం లేదని, చర్యలు తీసుకోవాలని అధికారులందరికీ విజ్ఞప్తులు ఇచ్చినా పరిష్కారం దొరకడంలేదని చెబు >>2

# మిర్చి కూలీల ట్రాక్టర్ బోల్తా

### నలుగురు మహిళల దుర్మరణం

### పలువురికి తీవ్రగాయాలు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ముప్పాళ్ళ మండలం చాగంటివారి పాలెం గ్రామం వద్ద ఆదివారం సాయంత్రం మిర్చి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాకొట్టిన సంఘటనలో నలుగురు మహిళా కూలీలు దర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు సుమారు 30 మంది ట్రాక్టర్‌లో మిరపకాయలు కోసేందుకు వెళ్ళారు. పని ముగించుకొని తిరిగి సాయంకాలం సమయంలో అదే ట్రాక్టర్‌లో ఇంటికి వస్తుండగా కూలీలతో ఉన్న ట్రాక్టర్ అదుపు తప్పి సమీపంలోని మాదల పంట కాలువలో బోల్తా పడింది. ఈ సంఘటనలో చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మధిరా గంగమ్మ (60), తేనేపల్లి పద్మావతి (53), మధిరా సామ్రాజ్యం (60), చక్కిర మాధవి (33)మృతిచెందారు. ప్రమాదవిషయం తెలుసుకున్న పోలీసులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అదే విధంగా మృత >>2

# కొత్త జిల్లాలపై కసరత్తు

## మరో రెండు జిల్లాల ఏర్పాటుకు సిద్ధం

### రంపచోడవరం, మర్కాపురం జిల్లాల కోసం డిమాండ్లు

### గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పం

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన తరువాత ఏపీలో 13 జిల్లాలు ఉండేవి. అవి కూడా 1978లో చివరి సారి విజయనగరం జిల్లా ఏర్పాటు తరువాత మళ్లీ కొత్తగా ఏపీ ఏర్పడలేదు. దాంతో విభజన తరువాత కొత్త జిల్లాలు కావాలనే డిమాండ్ వచ్చింది. దానిని టీడీపీ తొలి విడత అధికారంలో చేయలేకపోయింది. టీడీపీకి ఈ విషయంలో కొనిన ఆలోచనలు ఉన్నాయి. దాంతో నెమ్మదిగా చేద్దామనుకునేలోపే 2019లో అధికారం చేజారింది. ఇక వైసీపీ అదికారంలోకి వచ్చాక పార్లమెంటు ప్రాతిపదికన జిల్లాలను కొత్తగా ఏర్పాటు చేసింది. అయితే దీనిపై కూడా రకరకాల విమర్శలు వచ్చాయి. శాస్త్రీయ విభజన అయితే జరగలేదని కూడా అన్నారు. వైసీపీ ఓటమిలో ఈ కొత్త జిల్లాల ఏర్పాటు వెనుక ఉన్న కొన్ని ప్రాంతాల ప్రజానీకం అసంతృప్తి కూడా బలంగా పని చేసిందని చెప్పవచ్చు. ఇక దానిని పట్టుకున్న టీడీపీ ఎన్నికల వేళ కొత్త జిల్లాల ఏర్పాటుకు హామీ ఇచ్చింది. అంతే కాదు వైసీపీ చేసిన కొత్త జిల్లాల వల్ల ఏర్పడిన అన్యాయం వల్ల కూడా శ్రద్ద వహించి పని చేస్తామని పేర్కొంది. అలా చూస్తే చాలా డిమాండ్లే కూటమి ప్రభుత్వం ముందు ఉన్నాయి. అయితే ఇప్పుడు అర్జెంట్‌గా రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అంటున్నారు. అందులో ఒకటి రంపచోడవరం కేంద్రంగా జిల్లా, రంపచోడవరం గిరిజన ప్రాంతం ఈ ప్రాంతాన్ని తెచ్చి ఏకంగా 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైసీపీ ప్రభుత్వం కలిపింది. అంతకముందు తూర్పుగోదావరి జిల్లాలోభాగంగా రంపచోడవరం ఉండేది. ఆనాడుజిల్లా కేంద్రానికి ఇంత దూరమైతే >>2

## 'కల్తీ నెయి' కేసులో కీలకపరిణామం

### సిబిఐ అదుపులో నలుగురు నెయ్యి సరఫరాదారులు 2లో




10-2pg2exHMNWJQE.qxd:10-2pg2exHMNWJQE.qxd 10/02/25 12:08 AM Page 1





ఆదివారం బెంగుళూరులోని హెచ్ఎఎల్‌ను సందర్శించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# మావోయిస్టులు హతం

>> ఇరువురి మధ్య హోరాహోరీగా ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టుల జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందగా మరో ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి.గాయపడిన జవాన్లను హుటాహుటిన హెలికాప్టర్ సహాయంతో బీజాపూర్ జిల్లా హాస్పటల్ తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ ఐజి సుందర్ రాజ్.పి బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్‌లు మీడియాతో మాట్లాడారు.ఎన్ కౌంటర్లో 31 మంది మావోలు చనిపోయారని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.మావోయిస్టులపై భద్రతా బలగాలు పై చేయి సాధించినారని ఎన్‌కౌంటర్ మృతిచెందిన వారిని గుర్తు పట్టే ప్రక్రియ కొనసాగుతుందని మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని అన్నారు.సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.కాగా గడిచిన ఏడాది కాలంలో ఇదే అతిపెద్ద ఎన్ కౌంటర్ కావడం గమనార్హం. గడిచిన 14 నెలల వ్యవధిలో ఇప్పటి వరకు 274 మంది మావోయిస్టులు మృతిచెందగా 1169 మందిని అరెస్టు చేయగా 970 మంది లొంగిపోయినట్లు ఘటనాకాలు తెలుస్తున్నాయి. మావోలపై దాడులు కొనసాగుతాయి... ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి విజయ్ శర్మ ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోలపై నిత్యం దాడులు జరుగుతాయని మావోయిస్టు రహిత ఛత్తీస్‌గఢ్ ఎజెండా ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి విజయ్ శర్మ అన్నారు.ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియా లో ఆదివారం ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ పై ఆయన మాట్లాడారు.మావోయిస్టులపై మా బలగాలు పట్టు సాధించాయని 31 మంది చనిపోయిన ఘటన భద్రతా బలగాల విజయాన్ని పేర్కొన్నారు. అయితే మావోల జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందడం బాధాకరం అన్నారు మృతిచెందిన జవాన్లకు నివాళి అర్పిస్తు వారి పోరాట పటిమను కొనియాడారు.మావోయిస్టుల అణివేతకు నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.ఎన్ కౌంటర్ ఘటన ప్రదేశం పెద్ద ఎత్తున ఆయుధాలు లభ్యం అయ్యాయని తి47 303 రైఫిల్ ఇన్సాస్ బిజిఎల్ రాకెట్ లాంఛర్లు వంటి అత్యాధునికమైన ఆయుదాలు లభ్యం అయ్యాయని అన్నారు.

## డోజ్ వ్యవస్థకు అమెరికా కోర్టులు షాక్‌లు!

### ట్రెజరీ పత్రాలు ఇచ్చేవీలులేదని ఇంజక్షన్ ఉత్తర్వులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** అధికార బాధ్యతలుచేపట్టినప్పటినుంచి అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు వివాదాలే ఎదురవుతున్నాయి. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను ఫెడరల్‌కోర్టులు నిలిపివేస్తున్నాయి. యుఎస్ ఎయిడ్ సంస్థ ఉద్యోగుల ఉద్వాసనను వెంటనే నిలిపివేయాలని జిల్లాకోర్టు ఒకటి ఆదేశాలు జారీచేస్తే ఇపుడు మరో కోర్టు ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని డోజ్ విభాగం అమెరికా ట్రెజరీ విభాగం రికార్డులు కోరడాన్ని వ్యతిరేకిస్తూ స్తంభింపచేసింది. డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నరమెంట్ ఎఫిషియన్సీ (డోజ్)కు ఎలాన్‌మస్క్ ఛీఫ్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. వ్యయనియంత్రణ వృధా ఖర్చును తగ్గించడం వంటి వాటిపై పనిచేసే డోజ్ తాజాగా అమెరికా ట్రెజరీ శాఖ రికార్డులు కావాలనికోరింది. అయితే అందుకు ట్రెజరీ అధికారులు వ్యతిరేకించారు సామాజిక భద్రత డేటా, మిలియన్లకొద్దీ అమెరికన్ల బ్యాంకు ఖాతాల నంబర్లు ఉంటాయని రహస్య పత్రాలను ఒక ప్రభుత్వపరిధిలోకి రాని సంస్థకు ఇవ్వడం వీలుకాదని వ్యతిరేకించాయి. దీనిపై అమెరికా కోర్టులో కూడా పిటిషన్ దాఖలుచేయడంతో అమెరికా జిల్లాకోర్టు జడ్జి పాల్ ఎ ఎంజెల్‌మేయర్ ప్రాథమిక ఇంజక్షన్ ఉత్తర్వులు జారీచేసారు. 19 మంది డెమొక్రటిక్ అటార్నీ జనరల్స్ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై వ్యాజ్యం దాఖలుచేయడంతో కోర్టు ఈపిటిషన్‌ను విచారించి డోజ్ ఉత్తర్వులపై నిలిపివేత ఉత్తర్వులు జారీచేసారు. ట్రెజరీ శాఖ చెల్లింపుల వ్యవస్థ పన్ను రీఫండ్‌లు, సామాజిక భద్రత ప్రయోజనాలు, వెటరన్స్ బెనిఫిట్స్ మరిన్ని ఇతర కీలక విభాగాలు ఉంటాయని ప్రతి ఏటా లక్షలకోట్ల డాలర్లు చెల్లింపులు జరుపుతోందని, ఈ విభాగంలో అమెరికన్ల వ్యక్తిగత ఆర్థికడేటా మొత్తం ఉంటుందని వాదించారు. జడ్జి ఎంజెల్‌మేయర్‌ను గత అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో నియమితులయ్యారు. ఆయన తన ఉత్తర్వుల్లో ఎవరైనా ట్రెజరీ శాఖ డాక్యుమెంట్లను యాక్సెస్‌చేసునేందుకు ప్రయత్నించినా, చోరీజరిగినట్లు అనుమానం ఉన్నా వెంటనే ట్రెజరీ డిపార్టుమెంట్ సిస్టమ్స్ నుంచి డౌన్‌లోడ్‌చేసిన కాపీలన్నింటినీ ధ్వంసంచేయాలని ఆదేశించారు. తదుపరి ఈ పిటిషన్‌ను 14వ తేదీకి వాయిదావేసారు. డోజ్ వ్యవస్థ ఏర్పాటుపైనా డోజ్ నిర్ణయాలను ట్రంప్ అమలుచేయడంపైనా ఆరిజోనా, కాలిఫోర్నియా, కొలరాడో, కనెక్టికట్, డెలావేర్, హవాయి, ఇల్లినాయిస్,మెయినే, మేరిల్యాండ్, మసాచుసెతట్స్, మిన్నెసోటా, నెవాడా,న్యూజెర్సి, నార్తకరోలినా, ఒరెగాన్; ఋోడ్ ఐలాండ్, వెర్మంట్, విస్కాన్సిన్ రాష్ట్రాల్లో కేసులు కూడా దాఖలయ్యాయి.

దక్షిణ మెక్సికోలో ప్రమాదం

## 41 మంది ప్రయాణీకులు మృతి

**మెక్సికోసిటీ, ఫిబ్రవరి 9:** దక్షిణ మెక్సికోప్రాంతంలో జరిగిన ఘోర బస్సుప్రమాదంలో కనీసం 41 మంది మరణించినట్లు మెక్సికో టబాస్కో రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ముందురోజు తెల్లవారుఝామున జరిగిన ఈప్రమాదం ఎస్కార్సెగా అనే చిన్న గ్రామసరిహద్దుల్లో జరిగిందని, ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయిందని తెలిపింది.

బస్సు పూర్తిగా దగ్ధం అయిన చిత్రాలు వైరల్ అయ్యాయి. కాన్‌కున్ నుంచి డబాస్కోకు ప్రయాణిస్తున్న బస్సు ట్రైలర్‌ను ఢీకొనడంతో 41 మంది మరణించారని, ప్రమాదం సమయంలో బస్సులో 48 మంది ఉన్నారని టూర్ ఆపరేటర్ సంస్థ అకోస్టా వెల్లడించింది.

ప్రమాదానికి గలకారణాలను గుర్తించేందుకు అధికారులతో కలిసి పనిచేస్తున్నామని బస్సు నియంత్రిత వేగ పరిమితుల్లోనే వెళుతోందని అన్నారు. సహాయక చర్యలు జరుగుతున్నాయని టబాస్కో ప్రభుత్వంప్రకటించింది.

## మిర్చి కూలీల ట్రాక్టర్ బోల్తా

>> దేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పొట్టకూటి కోసం మిరపకాయలు కోసేందుకు వెళ్ళి మృత్యువాతపడిన తమవారి మృతదేహాలను చూసి కుటుంబసభ్యులు, బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో ఒకేసారి, ఒకే రోజు ట్రాక్టర్ ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ఈ మేరకు ముప్పాళ్ళ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెత్తనం కాదు.. సేవ ముఖ్యం

>> ప్రజలకు సంతృప్తి కలిగే పాలన అందిస్తున్నాం. ఏ ఆఫీసర్, ఏ కార్యకర్త తప్పు చేసినా నాదే బాధ్యత. సాంకేతికత సాయంతో ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని నేను మంత్రులకు చెబితే వక్రీకరించి రాస్తున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా నోటీకర్నినట్టు మాట్లాడుతున్నారు. ప్రజలను మభ్య పెట్టే ఇష్టానుసారంగా పక్కదారి పట్టిస్తున్నార్రు అని సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీ ప్రజలు బీజేపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారు. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వానికి, సుస్థిర పాలనకు పట్టం కట్టారు. ఇది దేశ ప్రజలందరి గెలుపు. గత ఐదేళ్లలో ఏపీలో, ఢిల్లీలోని ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తుపై కాటేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచాల్లి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో అధికార మార్పిడికి మోడీనే కారణమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.దేశంలో ఆదర్శవంతంగా సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని మోదీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మనదేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడికిపోయిన మనది భారతదేశం అంటాము. ఢిల్లీ రాజధాని అని చెబుతాము. ఎవరైనా సరే మంచి భవిష్యత్ , అవకాశాల కోసం రాష్ట్ర రాజధాని , దేశ రాజధానికి వెళ్లాలనుకుంటారు. కానీ వెదర్ పొల్యూషన్ , పొలిటికల్ పొల్యూషన్ కారణంగా ప్రజలు ఢిల్లీకి వెళ్లడం మానేసి ఇతర ప్రాంతాలకు వెళతున్నారు. ఒకప్పుడు ప్రతిరోజూ బీహార్ నుంచి ఢిల్లీకి కార్మికులు వెళ్లేందుకు ట్రైన్ ఉండేది. కొన్నేళ్లుగా వారు ఢిల్లీకి రావడంలేదు. ఒక్కోసారి పరిస్థితులు తారుమారు అవుతాయి అనడానికి ఢిల్లీనే ఉదాహరణ. ప్రపంచంలో ఎక్కడైన పీపుల్స్ ఫస్ట్ నినాదమే పనిచేస్తుందనడానికి ఈ ఢిల్లీ ఎన్నికలే ఉదాహరణ. అభివృద్ధి జరగితే సంపద సృష్టించవచ్చు. సంపద వస్తే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయం ఖర్చు పెడితే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చు. తలసరి ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చు. గుడ్ గవర్నెన్స్, గుడ్ పాలిటిక్స్ ఎంతో ముఖ్యం. మన దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34 సంవత్సరాలు అయింది. అంతకుముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీష్ పాలన అమలయ్యేది.మద్రాసు, కలకత్తా ఇలా ప్రెసిడెన్సీలు ఉండేవి. హైదరాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు ఉండేవి. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంస్కరణలకు ముందు మన గ్రోత్ రేటుపై ప్రపంచం ఎగతాళి చేసేది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. అందరికీ సమాన అవకాశాలు వచ్చాయి. 1995లో మహారాష్ట్ర స్థూల రాష్ట్ర ఉత్పత్తి 55 బిలియన్ యూఎస్ డాలర్లు.. అది 2024 నాటికి 490 బిలియన్ యూఎస్ డాలర్లు అయ్యింది. అంటే 9 రెట్లు వృద్ధి చెందింది. గుజరాత్ ...24 బిలియన్ యూఎస్ డాలర్లు కాగా ఇప్పుడు 370 బిలియన్ యూఎస్ డాలర్లంటే 15 రెట్లు పెరిగింది. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో 3000 డాలర్ల తలసరి ఆదాయం ఉంది. 1995లో ఆర్థిక సంస్కరణలు రాగానే టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్లాము. జనాభా ,నియంత్రణపైనా దృష్టి పెట్టాము. పబ్లిక్ పాలసీలు తెచ్చాము. పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడ్డాము. ఐటీని ప్రమోట్ చేశాము. అదే సమయంలో సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతో అభివృద్ధి చేశాము. సుస్థిర పాలన, సమర్థ నాయకత్వంతోనే గుజరాత్ లో వృద్ధి రేటు పెరిగింది. 2047 నాటికి రాష్ట్రంలో తలసరి ఆదాయం 42,000 డాలర్లకు చేరాలి. మంచి నాయకత్వంతో ముందుకెళ్తే 2047 నాటికి మన దేశమే నంబర్‌వన్ గా నిలుస్తుంది. 2047 నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం ఏపీలోనే ఉండాలన్నది మా లక్ష్యం. అలాగే రాష్ట్రంలో 15 శాతం వృద్ధిరేటు రావాలి ఢిల్లీ ప్రజలు కొంత సమయం తీసుకున్నారు కానీ మన ఏపీ ప్రజలు బటన్ నొక్కే కార్యక్రమానికి విసుగొందారు. గత ఐదేళ్లలో పాలకులు చిన్న, పెద్దా లెక్కలేకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. లిక్కర్‌లో జోక్యం చేసుకున్న కుటుంబాలు బాగుపడవు. అది పాపిష్టి డబ్బు. పేదవారి ఆరోగ్యాన్ని నాశనం చేసి ఎంజాయ్ చేసే అధికారం పాలకులకు లేదు. లిక్కర్ మాఫియాను నడిపారు. వ్యవస్థలను నాశనం చేశారు. దేవతలు ద్యానం చేసిన రిషికొండ ప్రాంతంలో ప్యాలెస్ కట్టుకున్నారు. ఢిల్లీలోనూ శేషమహల్ కట్టారు. అక్కడా, ఇక్కడా ప్యాలెస్ లోకి వారు వెళ్లలేదు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఓటేసిన పాపానికి కాటేశారు. ప్రజలను తక్కువ అంచనా వేసిన వారు బొక్కబోర్లా పడ్డారని వ్యాఖ్యానించారు.

# కొత్త జిల్లాలపై కసరత్తు

>> లేదు. ఈ విభజనతో పాడేరుకు రంప చోడవరం ప్రజలు వెళ్లాలంటే చాలా కష్టమయ్యేది. 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాడేరు జిల్లా కేంద్రం ఉంది. దాంతో తమ ప్రాంతాన్ని జిల్లాగా చేయమని కోరుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి రంపచోడవరం కొత్త జిల్లాగా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. అల్లూరు జిల్లాలో కలపడం వల్ల స్థానికులకు ఎంతో ఇబ్బందిగా ఉందని ఆమె అన్నారు. మంత్రిగా ఆమె ఈ విజ్ఞప్తి చేశారు కాబట్టి ప్రభుత్వం సానుకూలంగానే పరిశీలిస్తుందని అంటున్నారు. అలాగే మార్కాపురాన్ని కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరుతున్నారు. కొత్త జిల్లా ఖచ్చితంగా ఏర్పాటవుతుందని రాష్ట్ర మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో కూటమి చంద్రబాబు దగ్గర నుంచి లోకేశ్ కూడా మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల సభల్లో చెప్పారు. ఇదిలా ఉంటే మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా కావాలన్న డిమాండ్ సుదీర్ఘమైందిగా ఉంది. దీని మీదగా కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని అన్నాయి. అయితే రెండు జిల్లాలేనా ఇంకా ఏమైనా వస్తాయా అన్నది చర్చగా ఉంది. ఏపీలో చూస్తే అనేక ప్రాంతాల నుంచి డిమాండ్లు ఉన్నాయి. కొన్ని చోట్ల జిల్లాల కేంద్రాల మార్పు కోరుతున్నారు.

అలాగే రెవెన్యూ డివిజన్లు కొత్తగా కోరుతున్నారు. పాత వాటిలో మార్పులు కావాలని అడుగుతున్నారు.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు తీర్చేందురిసీరియస్‌గానే ఆలోచిస్తుందని అంటున్నారు. ప్రస్తుతంలో ఏపీలో 26 జిల్లాలు ఉన్నాయి. అందులో గిరిజన ప్రాంతంలో మూడో జిల్లా రావడం ఖాయంగా ఉంది. అలాగే 2,3 కొత్త జిల్లాలు కలుపుకుని 30కి చేరుతుందా అన్నది చర్చనీయాంశంగా ఉంది.



ఆదివారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సిఎం పదవికి రాజీనామా పత్రం అందజేస్తున్న అతిశి

# ముఖ్యమంత్రి పదవికి అతిశి రాజీనామా

### ఢిల్లీ అసెంబ్లీని రద్దుచేసిన లెఫ్టినెంట్ గవర్నర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీముఖ్యమంత్రిపదవికి అతిశిమర్లేనాసింగ్ రాజీనామాచేసారు. ఆమె తన రాజీనామాపత్రాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు అందచేసారు. వెనువెంటనే గవర్నర్ సక్సేనా కూడా ఢిల్లీప్రభుత్వాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం వెల్లడయిన ఫలితాల్లో ఆమ్ ఆద్మీపార్టీకి ఘోరపరాభవం ఎదురయింది. మొత్తం 70 స్థానాలకుగాను బిజెపి 48 స్థానాల్లో గెలిచి అధికారం కైవసంచేసుకోగా అధికార ఆమ్ ఆద్మీపార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితం అయింది. ఈ క్రమంలోనే అతిశిసింగ్ సీఎం పదవికి రాజీనామాచేసారు. గత ఏడాది సెప్టెంబరులో ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామాచేసి అతిశికి సీఎం పదవిని కట్టబెట్టారు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో జైలుకువెళ్లిన కేజ్రీవాల్ గత సెప్టెంబరులో బెయిల్‌పై బయటికి వచ్చినపుడు సీఎం పదవికి రాజీనామాచేసారు. అతిశి రాజీనామా అనంతరం ఎల్జీ ఢిల్లీ అసెంబ్లీని రద్దుచేస్తూ ప్రకటన విడుదలచేసారు. ఢిల్లీ ఏడవ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ తన ప్రకటనలో వెల్లడించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తులు మొదలుపెట్టింది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై గెలిచిన పర్వేష్ వర్మకే సీఎంపదవి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ ప్రస్తుతం విదేశీ పర్యటనకు వెళుతున్నందున ఆయన అమెరికానుంచి రాగానే ఢిల్లీ సీఎం అభ్యర్థిని ఖరారు చేస్తారని తెలుస్తోంది.

## నేడు మహాకుంభమేళాలో రాష్ట్రపతి పుణ్యస్నానం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న కుంభ్‌మేళాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానమాచరించడంతోపాటు స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు. రాష్ట్రపతి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రయాగ రాజ్ చేరుకుంటారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ప్రార్థనలుచేస్తారు. అనంతరం బడే హనుమాన్ ఆలయం,పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటుచేసిన డిజిటల్‌కుంభ్ అనుభవ్‌సెంటర్‌ను పరిశీలిస్తారని రాష్ట్రపతిభవన్ వర్గాలు తెలిపాయి. ద్రౌపదిముర్ము పర్యటన సమయంలో ఆమె వెంట యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారని సిఎంఒ వెల్లడించింది. గతంలో భారత తొలిరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కూడా కుంభమేళాకు హాజరయి త్రివేణి సంగమంలో పవిత్రస్నానం చేసారు.

# మణిపూర్ సిఎం రాజీనామా

>> తలెత్తడంతో బీరేన్‌సింగ్‌ప్రభుత్వానికి వనయతిరేకంగా త్వరలో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందు సిద్ధం అవుతున్న నేపథ్యంలో ఆయన రాజీనామాచేయడం గమనార్హం. ఆరుగురు ఎమ్మెల్యేలున్న నేషనల్ పీపుల్స్ పార్టీ నేతలతో కాంగ్రెస్ పార్టీ నేతలు సంప్రదిస్తున్నారు. మెయిటీ కుకీ జాతులమధ్య సమస్య పరిష్కారంలో బీరేన్‌సింగ్ విఫలం అయ్యారని మేఘాలయ సీఎం కోన్రాడ్ సంగ్మా ఆరోపించారు. మేఘాలయ సీఎంను మార్చాల్సిందేనని డిమాండ్‌చేస్తున్నరు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించే అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా కొందరు బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి గైర్హాజరుకావాలని నిర్ణయంచుకున్నారు. దీనితో ఇక పదవీగండం తప్పదని మణిపూర్‌లో బిజెపికి సమస్యలు వస్తాయని గుర్తించిన హైకమాండ్ బీరేన్‌సింగ్‌ను రాజీనామా చేయాలని ఆదేశించడంతో తప్పని పరిస్థితుల్లో బీరేన్‌సింగ్ రాజీనామాచేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా గడచిన రెండేళ్లుగా మణిపూర్ రావణకాష్టంగామారినసంగతి తెలి సిందే. ఆర్మీ ప్రత్యేకదళాలు అక్కడ మకాంవేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నా ఎక్కడో ఒకచోట మిలిటెంట్లు తెగలమధ్య ఘర్షణలు, ఉద్రిక్తతలు చెలరేగి పెద్ద ఎత్తున హింస చెలరేగుతోంది.ఈ క్రమంలోనే సుమారు 300 మందివరకూ ప్రాణాలు కోల్పోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ మణిపూర్‌లో ప్రత్యేక శిబిరాలు కొనసాగుతున్నాయి. పొరుగుననే ఉన్న త్రిపుర, నాగాలాండ్, అస్సాం ప్రాంతాలకు రక్షణకోసం లక్షలాదిమంది వలసలు పోయారు. ఈ పరిస్థితుల్లో బీరేన్‌సింగ్‌ను మార్చి కొత్తనాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తే పరిస్థితులు అదుపులోకి వస్తాయని కేంద్రం భావిస్తోంది. దీనికితోడు హోంశాఖ కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన సీనియర్ ఐఎఎస్ అధికారి అజయ్‌కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించడంతో మొత్తం సమగ్ర నివేదిక హోంశాఖకు వెళ్లిందని సమాచారం. ఈ క్రమంలోనే ఇపుడు మణిపూర్‌లో నాయకత్వ మార్పిడికి అనివార్యపరిస్థితులు ఏర్పడ్డాయని మణిపూర్ నేతలు విశ్లేషిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-02-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి సా. 6.58
పునర్వసు సా. 6.00
వర్జ్యం : రా. 2.11-3.49
దు.మ. 12.53-1.39, 2) మ. 3.11-3.57
శుభసమయం : ఉ. 6.30-7.30,
సా. 6.00-7.00
రాహుకాలం - ఉ. 7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. సన్నిహితుల నుండి సాయం అందిస్తారు.

**వృషభం :** ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**మిథునం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దైవదర్శనాలు చేసుకొంటారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు.

**సింహం:** కొత్త విద్యావకాశాలు పొందుతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** ముఖ్యమైనది. వనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు పెరుగుతుంది.

**తుల :** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. అనారోగ్యం, వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. వస్తు, వస్త్రా కొనుగోలు.

**ధనుస్సు:** పనులు ముందుకు సాగవు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ఔషధ సేవనం.

**మకరం:** కీలక నిర్ణయాలలో తొందరపాటుల వద్దు. ధనవ్యయం పెరుగుతుంది.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వస్తు లాభం.

**మీనం :** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'కల్తీనెయ్యి' కేసులో కీలక పరిణామం

### సిబిఐ అదుపులో నలుగురు నెయ్యి సరఫరాదారులు

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో ఎట్టకేలకు సిబిఐ సిట్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సరఫరాలో కీలకంగా వ్యవహరించిన తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరాదారులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన విపిన్‌గుప్త, షోమిల్‌జైన్, అపూర్వచావ్డాలను సిబిఐ ఆదివారం సాయంత్రం అదుపులోకి తీసుకుంది. ఈ నలుగురిని సోమవారం ఉదయం తిరుపతిలో కోర్టులో హాజరుపరచనుందని సమాచారం. ఆదివారం రాత్రి సిబిఐ సిట్ చీఫ్ వీరేష్‌ప్రభు, మరో ఐదుగురు కీలక అధికారులు ఈ నిందితుల అరెస్టులో పాల్గొన్నారు. గత ఏడాది జూన్‌లో టిటిడికి కల్తీనెయ్యిసరఫరాచేశారని ప్రభుత్వం గుర్తించింది. దీంతో ఈ కల్తీపై దర్యాప్తుకు ప్రభుత్వం తొలుత రాష్ట్రపోలీసు అధికారులతో సిట్‌ను ఏర్పాటు చేసినా ఆరోపణలు రావడంతో చివరకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో సిబిఐ అధికారులతో, రాష్ట్రపోలీసుఅధికారులుతో, ఆహారభద్రత అధికారితో సిట్‌ను ఏర్పాటుచేసి కీలకంగా 25రోజులు దర్యాప్తు చేపట్టింది. తిరుపతిలోనే సిబిఐ సిట్ అధికారులు తిష్టవేసి అనేక కోణాల్లో ఆధారాలు సేకరించారు. టీమ్ అధికారులు తిరుమల,తిరుపతికి చేరుకుని దాదాపు మూడువారాలు పాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. పలు రకాల రికార్డులు, ఆధారాలు సేకరించారు. నేడు కోర్టులోహాజరుపరిచిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.




# అలసత్వం విడనాడండి

>> తున్నారు. భూమిని ఆక్రమించారని పలుమార్లు అధికారులకు ఫిర్యాదుచేసినా న్యాయం జరగలేదని మరికొందరు ఆరోపిస్తున్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్, 1బిలో తప్పులు ఉండటంతో మరి కొందరు రైతులకు ప్రభుత్వ నుంచి అందాల్సిన ఆర్థిక లబ్ధితోపాటు పంట రుణాలను పొందలే కపోతున్నారు. రీ సర్వే జరిగే గ్రామాలకు కొన్ని మండలాల నుంచి సిబ్బందిని డిప్యూటేషన్‌పై పంపారు. రాష్ట్ర ప్రభుత్వానికి అందిన 3.53 లక్షల ఫిర్యాదులు లేదా వినతుల్లో 1.85 లక్షలు రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చాయి. 28 క్యాట గిరీలకు చెందిన సమస్యలను వెంటనే పరిష్క రించాలని సీఎం చంద్రబాబు రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. ఇక పీపుల్‌ఫస్ట్‌అనే విధానంలో ప్రజల జన అభిప్రాయాలు, అంచనాల మేరకు ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వ సేవలపై నేరుగా లబ్ధిదారులు ఏమంటున్నారు అనే అంశంపై ఐవిఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వే రిపోర్టుల ఆధారంగా సిఎం శాఖల వారీగా అధికారులతో చర్చించారు.నివేదికల పరిధిలో తీసుకున్న చర్యలపైన సీఎం చంద్రబాబు నివేదికల్లో సమగ్ర సమాచారం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు.ఎవరు ఏం చెప్పినా లబ్ధిదారుల మాటే ఫైనల్ అని, ప్రజలు క్షేత్ర స్థాయి నుంచి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌నే ప్రామాణికంగా తీసుకుంటామని అధికారులకు సిఎం స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి వరకు విధానాల అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఆ శాఖల్లో బెస్ట్ ప్రాక్టీసెస్ వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇదే సమయంలో కొన్ని శాఖల్లో 7 నెలల కాలంలో అనుకున్న స్థాయిలో మార్పు రాకపోవడంపై సిఎం లోతుగా సమీక్షించారు. కారణాలు తెలుసుకుని దానికి అనుగుణంగా మార్పులు తేవాలని అధికారులకు సూచించారు. మొత్తం 10 అంశాల్లో నిర్వహించిన సర్వేల ఆధారంగా సమీక్ష నిర్వహించిన సిఎం...ప్రభుత్వ సేవల్లో వేగం, నాణ్యత పెరగాలని, పథకాల పంపిణీలో 1 శాతం కూడా అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సూచించారు.

రాష్ట్రంలోని 7 ఆలయాల్లో దర్శనాల తీరుపై సర్వే నిర్వహించగా 70 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. వసతులపై 37 శాతంమంది భక్తుల్లో అసంతృప్తి కనిపించింది. ప్రసాదంపై మాత్రం 81 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. గతకొద్ది కాలంగా తీసుకున్న చర్యలతో ఈ విషయంలో సంతృప్తి పెరిగిందని అధికారులు నీవేదికల్లో వివరించారు.ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఆసుపత్రుల్లో అడ్మిషన్‌పై 90 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. సేవల విషయంలో 87 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యమిత్రల పనితీరుపై 87 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుపైన అధికారులు సీఎం చంద్రబాబుకు పలు విషయాలు వివరించారు.వైద్యులు, సిబ్బంది అందుబాటుపై 65 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవినీతి జరుగుతుందని 37 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. దీపం2 పథకంలో భాగంగా సిలిండర్ అందుకున్న 48 గంటల్లో డబ్బులు తమ అకౌంట్లలో జమ అవుతున్నాయని 48 శాతం మంది చెప్పారు. ఈ విషయంలో సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించి నిర్ధేశిత సమయంలో డబ్బులు అకౌంట్లో పడేలా చూడాలని సిఎం ఆదేశించారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం అని 88 శాతంమంది భావిస్తున్నారు. అయితే గమ్యస్థానాలను నిర్ధేశించిన సమయానికి చేరుకునే విషయంలో 27 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్‌స్టాండ్‌లలో మోలిక వసతులపై 63 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇకపోతే ఇసుక, ఎరువుల విషయంలో సంతృప్తి స్థాయి మరింత పెరగాలని సిఎం అధికారలుకు సూచించారు. ఇసుక లభ్యతపై 78 శాతం మంది, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై 79 శాతం, రవాణా ఛార్జీలపై 75 శాతం మంది లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక విధానం మరింత మెరుగుపడాలని.నూరు శాతం సంతృప్తి కనిపించాలని సిఎం అధికారులను ఆదేశించారు.

10-02Pg3exHMNWJQEB.qxd:10-02Pg3exHMNWJQEB.qxd 10/02/25 11:55 PM Page 1





## కమ్మసిగడాం మహాలక్ష్మిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**శ్రీకాకుళం జిల్లా (రణస్థలం), ఫిబ్రవరి 9ప్రభాతవార్త** ఉత్తరాంధ్ర కల్పవల్లి భక్తుల ఇలవేల్పు అయిన శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండలంలోని కమ్మసిగడాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మితల్లి అమ్మవారిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన పురందేశ్వరికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్వాగతం పలికి అమ్మవారి సన్నిధికి తీసుకువెళ్లారు. మహాలక్ష్మితల్లికి పురందేశ్వరితో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎంపీ పురందేశ్వరిని ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంటుపల్లి సర్పంచ్ నడుకుదిటి రజని ఎన్ఈఆర్, ఎన్ఈఆర్ స్కూల్ డైరెక్టర్ ఎన్ తేజ, కూటమి నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో మంత్రుల పర్యటన విజయవంతం

**ఆత్మకూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి** ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో మంత్రుల బృందం పర్యటన ఆత్మకూరు నియోజకవర్గం నుంచే నాంది పలికింది. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారధ్యంలో 5గురు మంత్రులు ఆదివారం పట్టణంలో పర్యటన జరిపి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈకార్యక్రమాన్ని తెలుగుదేశం శ్రేణులు ఏర్పాట్లను ఘనంగా చేసి మంత్రుల పర్యటనను విజయవంతం చేశారు. రాష్ట్రంలోనే టిడ్కో గృహ సముదాయంలో తొలిసారిగా ఆత్మకూరు పట్టణంలోని టిడ్కో ఇళ్ళ సముదాయంలో 20లక్షల రూపాయలతో నూతన రామాలయ నిర్మాణానికి మంత్రి రామనారాయణరెడ్డి సారధ్యంలోని మంత్రుల బృందం శంఖుస్థాపన కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. ఆర్అండ్‌బి అతిథిగృహం, బిసిబాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మంత్రుల చేతులమీదుగా ప్రారంభించారు. ఆత్మకూరులోని పంచాయతీరాజ్ అతిథిగృహానికి జిల్లా పరిషత్‌నుంచి 1.70కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.

మొత్తంగా జిల్లాలో తొలిసారిగా 5గురుమంత్రుల బృందంచే ఆత్మకూరు పట్టణంలో అట్టహాసంగా పూర్తిస్థాయిలో మంత్రుల పర్యటన విజయవంతం కావడంతో ఆత్మకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి శ్రేణుల్లో జోష్ నింపింది. ఆత్మకూరు నియోజకవర్గానికి రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారధ్యంలో పూర్వ వైభవం వస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యులుగా, ఉమ్మడి రాష్ట్ర మంత్రి గా ఉన్న సమయంలో ఆత్మకూరు పట్టణంలోని 100పడకల జిల్లా ఆసుపత్రి, రెవెన్యూ డివిజన్ కార్యాలయం, ఆత్మకూరు మున్సిపాల్టీ ఏర్పాటు తదితర అంశాలు ఎంతో పేరు తెచ్చాయి. మరో దపా ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలోనే మరోసారి ప్రాధాన్యతా స్థానం దక్కే అవకాశం ఉందని అభివృద్ధి కార్యక్రమాల పరంగా ప్రాధాన్యతను సంతరించుకోనుందని ఈప్రాంత వాసులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

## తండ్రిని హతమార్చిన తనయుడు

**దొనకొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా దొనకొండ మండలం ఇళ్లచెరువు గ్రామంలో ఎస్సీ పాలెంకి చెందిన పి ఏసు రైల్వే విశ్రాంత ఉద్యోగస్తుడిగా ఇంటి దగ్గర జీవనం గడుపుతూ ఉండేవాడు. కుమారుడు ఈ మరియదాసు మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదని తండ్రిని చంపిన తనయుడు మద్యం మత్తులో తండ్రిని హతమార్చారు .తనయుడు తండ్రి పైడిపోగు యేసును తనయుడు పైడిపోగు మరి దాసు రంపంతో శరీరం మొత్తాన్ని గాయాలు చేసి చంపటం జరిగింది . ఈ సంఘటన ఇండ్లచెరువు ఎస్సీ పాలెంలో తెల్లవారుజామున జరిగింది.మద్యం మత్తులో తండ్రిని హతమార్చిన తనయుడు తండ్రి పైడిపోగు యేసయ్యను తనయుడు పైడిపోగు మరి దాసు రంపంతో ముఖాన్ని చెక్కేసి గొంతు కోయడం జరిగింది. గ్రామస్తుల వివరాలు మేరకు గత రెండు రోజుల నుంచి మద్యం సేవించి మత్తుగా ఉన్నాడంటూ తదుపరి మద్యం సేవించేందుకు డబ్బులు తండ్రిని అడిగితే ఇవ్వలేదని కోపంతో చెట్లను కత్తిరించు రంపం పలు రకాలుగా గాయంవరచడవైనది .తక్షణమే ఆయన మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఈ కొండయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన ఇళ్లచెరువు ఎస్సీ పాలెంలో రాత్రి ఒంటిగంట సమయంలో జరిగిందని పోలీసుల ప్రాథమిక సర్వేలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రిపురాంతపురం సిఐ జి.అస్సాన్, దొనకొండ ఇన్చార్జ్ ఎం శివ, డీఎస్పీ లక్ష్మీ నారాయణ, పోలీస్ శాఖ సిబ్బంది ముద్దాయిని కస్టడీలోకి తీసుకొని ఆ యొక్క ఆయుధాన్ని పోలీసులు హ్యాండ్ అవర్ చేసుకోవటం అయినది.





## కడలి తరంగాల్లా కదలి వచ్చిన భక్తులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు ఆదివారం భక్త జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఎటు చూసినా భక్త జనులే కనబడ్డారు.ఆదివారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు పాతిక వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు తెలిపారు.ఇక ప్రతి ఒక్కరు టిక్కెట్లు తప్పని సరిగా కొనాలనే నిబంధనలతో కొంత రాబడి పెరుగుతుంది.ఈ నేపథ్యంలో ఆదివారం సుమారు 7వేల మంది దర్శనం ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

**పెరుగుతున్న భక్తుల సంఖ్య:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రానికి రోజు రోజుకు వస్తున్న భక్తుల సంఖ్యగణనీయంగా పెరుగుతుంది. వేదికల మీద రాబోవు రోజుల్లో తిరుమల కన్నా శ్రీకాళహస్తి ప్రాశస్త్యం పెరుగుతుందని ఉపన్యాసాలిచ్చే నాయకులు ఆ దిశగావచ్చే భక్తులకు సదుపాయాల కల్పనలో దృష్టి పెట్టడం లేదు. పటిష్టమైన సెక్యూరిటి వ్యవస్థ లేదు. అలా కాకుండా తిరుమల తరహాలో భక్తులు వస్తారని గొప్పలు చెప్పుకోవటం కాదు.దానికి తగిన వ్యవస్థను పాలకులు రూపొం దించాలి. అతిథులకు ఇక్కడ ఆచార వ్యవ హారాల గురించి తెలపాలి. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి భక్తులు తండోప తండాలుగా వస్తున్నారు.అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు.కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు,పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు..

దేవాదాయశాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించారు. గతంలో ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది.ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2678 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1165, రూ.1500ల టిక్కెట్లుతో 354మంది., రూ.2500ల టిక్కెట్లు 216, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 100 మంది పూజలు జరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది.

ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 140 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 50. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిట కిట లాడింది.

## తిరుమల సమాచారం

### దేవుని ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ అన్ని శుభాలు కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. ఆదివారం వేకువజామున సుప్రభాతసేవలో డాకుమహారాజ్ సినీనటి శ్రద్ధాశ్రీనాథ్, రాష్ట్రమంత్రి సవిత ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌బిష్ణోయ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయసూర్య, ప్రభుత్వ విప్ సుబ్బరాజు కుటుంబంతో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని వీరంతా ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీసర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లలో భాగంగా దాతలు కొన్ని పథకాలకు విరివిగా విరాళాలందజేస్తున్నారు. ఆదివారం విశాఖపట్నంకు చెందిన హెచ్‌పిసిఎల్ ఉద్యోగి పిఎస్ రవికుమార్ 10,00,116 రూపాయలు డిడిని ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

ఈ విరాళాలతో మరింతమంది పేదలకు సేవచేసే భాగ్యం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

## రైల్వే టిసి పోస్టు కావాలంటే అయిదు లక్షలు ఇచ్చుకోవాల్సిందే!

### - పదోన్నతులలో పైరవీలు - ఆందోళనలో అభ్యర్థులు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఖాళీగా ఉన్న సిసి టిసి పదోన్నతులకు సంబంధించిన వ్రాతపరీక్ష శుక్రవారం జరిగింది. ఈ పరీక్షకు భారీగానే పైరవీలు,బేరసారాలు సాగుతుండటంతో కష్టపడి చదివి ప్రిపేర్ అయి పరక్ష వ్రాసిన అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. డివిజన్‌లోని కమర్షియల్ విభాగంలో ఖాళీగా ఉన్న కమర్షియల్ క్లర్క్ కమ్ టికెట్ కలెక్టర్ (సిసిటిసి) పోస్టులను 331/3 డిపార్ట్‌మెంటల్ కోటాలో భర్తీ చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ పక్రటన మేరకు జనరల్ కేటగిరీకి 33,ఎస్‌సి-6,ఎస్‌టి-3 చొప్పున మొత్తం 42ఖాళీలు ఉండగా ట్రాఫిక్ విభాగాలకు చెందిన 346మంది అభ్యర్థులు వ్రాత పరీక్షకు అర్హత సాధించారు. వీరికి ఈ నెల 7న శుక్రవారం స్థానిక ఎండిడిటిఐ, రైల్వే ఉన్నత పాఠశాలల్లో వ్రాత పరీక్ష నిర్వహించారు. పరీక్ష జరిగిందే తరువాయి కమర్షియల్ క్లర్ క్(సిసి) పోస్టుకు రూ.3లక్షలు,టిక్కెట్ కలెక్టర్(టిసి)పోస్టుకు రూ.5లక్షలకు పైరవీదారులు ధర కట్టారు. పోటీ దాదాపుగా 8.23నిష్పత్తి పైచిలుకు ఉండటంతో పైరవీదారులకు పండగే పండగలాగా పరిస్థితి తయారయ్యింది. ఇందుకు సంబంధించి డీల్ కుదుర్చేందుకు పర్సనల్ బ్రాంచిలో పనిచేసే ముగ్గురు వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు కమర్షియల్,ఆపరేటింగ్ విభాగాలలో పనిచేస్తున్న మరో నలుగురు సిబ్బంది,రైల్వేయేతరులైన మరో ఇద్దరు వ్యక్తుల పేర్లు ఎక్కువగా వైరల్ అవుతున్నాయి. ఈ విషయమై డిఆర్ఎం,అదనపు డిఆర్ఎం,సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.


## సమన్వయంతో కార్యక్రమాలు

### - సంస్కరణల దిశగా ఇఒ, అదనపు ఇఒ అడుగులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రతను కాపాడేందుకు... భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పనకు నిరంతరం అధ్యయనం చేస్తూ ఆదిశగా ప్రణాళికలు రూపొందించడంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కృషి చేస్తున్నారు. ఇద్దరూ వారివారి హోదాల్లో తిరుమలతిరుపతిదేవస్థానం పరిపాలనపై పూర్తిస్థాయిలో అవగాహన,సమన్వయంతో వ్యవహరిస్తుండటంతో భక్తులకు గంటల తరబడి నిరీక్షణ లేకుండా త్వరితగతిన దేవుని దర్శనం చేయించడంలో కొంతవరకు సఫలీకృతులయ్యారనే భక్తుల అభిప్రాయం. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టిలో ఉన్న ప్రధాన సమస్య. దీన్ని పూర్తిస్థాయిలో మార్పుచేసి తిరుమలకొండపై ఒక్క గోవిందనామం తప్ప మరెలాంటి పదం వినిపించడానికి వీల్లేకుండా చర్యలు తీసుకోవడంలో ఈ ఇద్దరు అధికారులు తొలి అడుగు విజయవంతమైంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సీనియర్ ఐఎఎస్ అధికారి జె.శ్యామలరావును గత ఏడాది జూన్ 16న టిటిడి ఇఒగా నియమించింది. ఈయన బాధ్యతలు చేపట్టిన అతి తక్కువరోజుల్లోనే లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగించారనే ఘటనపై కీలకంగా అడుగులేశారు. టిటిడి ఉద్యోగులు అంకితభావంతో సేవలందిస్తున్నా చిన్నపాటి తప్పిదాలతో వ్యవస్థ ఇబ్బందులుపడుతున్నట్లు గుర్తించారు. దీంతో ఉద్యోగులు, అధికారుల్లోనూ మార్పుతీసుకు వచ్చేదిశగా చర్యలు చేపట్టారు. ఇక టిటిడిలో ఎంతో కీలకమైన తిరుమల జెఇఒ/అదనపు ఇఒ పోస్టును విధి నిర్వహణలో అంకితభావం, అవగాహన కలిగిఉన్న దేవునిపట్ల విశ్వాసం ఉన్న తొలిసారిగా ఐఆర్ఎస్ హోదా అధికారి చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అవకాశం కలిగింది. ఆయన కేంద్రసర్వీసుల నుండి తిరుమలతిరుపతిదేవస్థానంలో గత ఏడాది జులై 27న బాధ్యతలు చేపట్టారు. తొలిసారిగా దేవునిసేవకు వచ్చిన ఆయన భక్తులకు సంతృప్తికర సేవలందించడమే ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. ఇద్దరూ ఆ దిశగా పనిచేసుకుంటూ ఇఒగా శ్యామలరావు ఎనిమిదినెలల కాలం పాలనను, అదనపు ఇఒగా వెంకయ్యచౌదరి ఏడునెలలకాలం పాలనను చక్కగా భక్తుల సేవకే కేటాయించారు. టిటిడిలో ఈ ఇద్దరు ఇప్పుడు భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించడంపై దృష్టి సారించారు.

**- ప్రతి భక్తుడిలో సంతోషం చూడాలనే..**

ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనమ్ కోసం భారీగా తరలివస్తున్న భక్తుల్లో సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా వీలైనంత త్వరగా దర్శనం చేయించాలనే తపన ఆ ఇద్దరి అధికారుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. దేవుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో ప్రతి భక్తుడిలో సంతోషం చూడాలనే ఆశయం దిశగా అడుగులు వేసున్నారు. వీలైనంత త్వరగా సాధారణ సర్వదర్శనమ్ భక్తులకేగాక టైమ్‌స్లాట్ సర్వదర్శనం భక్తులకు కొన్నిగంటల్లోపే



దర్శనం చేయించేలా చూస్తుండటంతో భక్తుల్లో ఒకింత సంతోషం వ్యక్తమవుతోంది. పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు చక్కటి అనుభవంతో అధికారులతో కలిసి సమన్వయంగా వ్యవహరించడం, ప్రణాళికలతో ముందుకు నడుస్తుండటం భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా చూస్తున్నారు. లడ్డూల నాణ్యత పై భక్తులు ఆనందం చెందుతున్నారు. అన్నప్రసాదాలు రుచి,నాణ్యత పెరగడంతో 1.20లక్షల మంది భక్తులు స్వీకరిస్తున్నారు.ఎప్పుడో ఏళ్ళతరబడి అన్నదానం భవనంలో ఉన్న పాతబడిన యంత్రాలు, పరికరాలను మార్పుచేశారు.

**- తిరుమల విజన్ 2047కు అడుగులు:** కలియుగవైకుంఠం తిరుమల ఆధ్యాత్మికకేంద్రంగా పూర్తిస్థాయిలో తీర్చిదిద్దడంతోబాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలు మెరుగుపరచడంలో తిరుమల విజన్ 2047ను అమలుచేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రపంచంలోనే మోడల్‌టౌన్‌గా తీర్చిదిద్దేపనులపై ఈనెల 11వతేదీ మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కీలకంగా సమావేశమవుతున్నారు. తిరుమలలో ఇప్పటికీ తీవ్రస్థాయిలో సమస్య ఎదురవుతున్న భక్తుల వాహనాల పార్కింగ్‌కు మల్టీలెవల్ కారుపార్కింగ్‌పై, టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం అతిధి,విశ్రాంతి గృహాలు పున:నిర్మాణం, పాతకాటేజీలు పడగొట్టి కొత్తవి నిర్మించడం, ఆర్టీసి బస్టాండులు పూర్తిగా నిర్మాణం వంటి విషయాలు చర్చించనున్నారు. ఇంకా ప్రధానంగా మార్చి మొదటివారంలో 2025-26 వార్షిక బడ్జెట్ రూపకల్పనపై టిటిడి దృష్టి సారించనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గత ఏడాది ఫిబ్రవరి ఆఖరులోనే వార్షిక బడ్జెట్‌ను 5,141.74కోట్ల రూపాయల అంచనాతో టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించిన విషయం విదితమే. ఈ ఏడాది అంతేస్థాయిలో కొంచెం ఇంచుమించుగా 5,200కోట్ల రూపాయల వరకు అంచనా ఉండవచ్చనేది టిటిడి వర్గాల్లో చర్చనీయాంశం.ఈ విషయంపై కూడా చర్చించే అవకాశంఉంది. దుకాణాలకు సంబంధించి పలు రకాల దుకాణాల లైసెన్స్‌లను డిజిటలైజేషన్ చేయనున్నారు.

## జనసంద్రమైన అశ్వత్థక్షేత్రం



శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థక్షేత్రం జనసంద్రమైంది. మాఘమాసం రెండవ ఆదివారం సందర్భంగా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో స్వామివారి నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, కాశీ, నిర్వాహకులు చంద్రమోహన్‌రెడ్డి, వెన్నపూస మల్లికార్జునరెడ్డి, వాసు, శ్రీనివాస్‌రెడ్డి, రామాంజులరెడ్డి, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తాడిపత్రి ఆర్టీసి అధికారులు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్ళు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్ళు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్ళు, జెయింట్‌వీల్, తదితరవి భక్తులతో కిక్కిరిసిపోయాయి.

## వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### విప్ కాలవ శ్రీనివాసును కలిసిన వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

**అనంతపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితా లో చేర్చాలనే అంశంపై వాల్మీకి, బోయ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జక్కుల శ్రీనివాసులు, వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.సి. అక్కులప్పలు అనంతపురం లోని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్వగృహంలో ఆదివారం కలిశారు. ఎస్టీల్లో చేర్చాల్సిన ఆవశ్యకత పై సుదీర్ఘంగా చర్చించారు. 2017 డిసెంబర్ రెండవ తారీఖున అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర క్యాబినెట్ ఎస్టీ ల్లో చేర్చాలనే అంశంపై చర్చించిన విషయాన్ని గుర్తు చేశారు. శాసనసభ ఆమోదంతో కేంద్రానికి, రిజిస్ట్రర్ జనరల్ ఆఫ్ ఇండియా వారికి ప్రత్యేక నివేదిక పంపడం జరిగిందని తెలియచేశారు. అనంతరం కేంద్రం నుండి వాల్మీకి బోయ ఎస్టీ పునరుద్ధరణ అంశం పై కొన్ని ప్రశ్నలు వేసి నివేదిక పంపాలని రాష్ట్రాన్ని కోరడం జరిగిందని వివరించారు. ఆ ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు త్వరితగతిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి రిజిస్ట్రర్ ఆఫ్ జనరల్ ఇండియా వారికి పంపాలని, అలాగే ఆ ప్రశ్నలకు సంబంధించిన ఏ విధంగా సమాధానం ఇవ్వాలి అనే అంశం మీద జీవోలతో కూడినటువంటి సమాచారాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు అందజేయడం జరిగింది. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ అంశంపై తనవంతు బాధ్యత తప్పక నిర్వర్తిస్తానని సంఘం సభ్యులకు కాలవ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుతం చంద్రబాబు ఉన్నందున సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఏపీ విబిఎస్ అధ్యక్షులు మాధవయ్య ఏపీ వి బి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేశవులు భాగ్యరాజు శ్రీనివాసులు, కర్నూలు జిల్లా ఏపీ వి బి ఎస్ అధ్యక్షులు గౌరీశ్వర్ నాయుడు చిత్తూరు జిల్లా నాయకులు మహేష్ , ఈశ్వరుడు, లోకేష్, వాల్మీకి యువత పాల్గొన్నారు.



## పట్టుబడిన మధ్యప్రదేశ్ దారా ముఠా

### రూ.90 లక్షల బంగారు, వజ్రాలు, నగదు స్వాధీనం

### - ఎస్‌పి జగదీష్‌ను అభినందించిన బాధితులు



స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం చూపుతున్న ఎస్‌పి

**అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం శ్రీనగర్‌కాలనీ శివారు ప్రాంతమైన రాజహంస స్వీట్ హోమ్స్‌లోని 3 విల్లాస్‌లో జరిగిన చోరీ కేసులను అనంతపురం పోలీసులు ఛేదించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి జగదీష్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా వున్న మధ్యప్రదేశ్ ధార్ గ్యాంగ్ ఈ చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. ధార్ గ్యాంగ్‌కు చెందిన నారు పచావర్ (చడ్‌వాడ్ గ్రామం, ధార్ జిల్లా, మధ్యప్రదేశ్), సావన్ (శాంతియ దుద్వే, ధార్ జిల్లా, మధ్యప్రదేశ్), సునీల్ (పిపాల్డిల్యా గ్రామం, ధార్ జిల్లా, మధ్యప్రదేశ్) ముగ్గురిని అరెస్ట్ చేయగా మధ్యప్రదేశ్‌కే చెందిన మహబత్, మోట్లలు పరారీలో వున్నారన్నారు. ఈ గ్యాంగ్‌లో మోస్టువాంటెడ్‌గా వున్న ప్రస్తుతం అరెస్ట్ అయిన వారిలో గ్యాంగ్‌లీడర్‌పై ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో 32 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల నుండి 90 లక్షల రూపాయల విలువ చేసే 59 తులాల బంగారు వస్తువులు, వజ్రాలు పొదిగిన ఆభరణాలు, 19.35 లక్షల రూపాయల నగదు, 3 ద్విచక్రవాహనాలు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గత 22వతేదీన స్థానిక శ్రీనగర్‌కాలనీ శివారు ప్రాంతమైన రాజహంస స్వీట్ హోమ్స్‌లోని శివారెడ్డి, రంజిత్‌రెడ్డి, శివశంకర్‌నాయుడు ఇళ్లల్లో చోరీలు జరిగాయని ఇళ్లకు తాళం వేయడంతో ఎవరూ లేని సమయంలో చొరబడి దాదాపు 2.13 కోట్ల విలువ చేసే బంగారు వస్తువులు, వజ్రాభరణాలు, నగదు ఎత్తుకెళ్లారన్న ఫిర్యాదు మేరకు స్థానిక 4వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ చోరీలను జిల్లా ఎస్‌పి జగదీష్ సీరియస్‌గా తీసుకుని చోరీలు జరిగిన ఇళ్లల్లో క్లూస్‌టీం, డాగ్‌స్కాడ్‌లను పంపి ఆధారాలు సేకరించామన్నారు. జిల్లా ఎస్‌పి, అనంతపురం అర్బన్ డిఎస్‌పిలతో పాటు సిసిఎస్ పోలీసులు చోరీ జరిగిన ఇళ్లను సందర్శించి జరిగిన తీరుపై ఆరా తీశారన్నారు. అంతేకాకుండా ఈ చోరీ కేసులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఛేదించేందుకు పోలీసు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. తాళం వేసిన అనంతపురం నగరంలోని శ్రీనగర్‌కాలనీ శివారు ప్రాంతమైన రాజహంస స్వీట్‌హోంలో తాళం వేసిన ఇళ్లపై రెక్కీ చేశారని ఆ విల్లాస్‌లో వున్న శివారెడ్డి, రంజిత్‌రెడ్డి, శివశంకర్‌నాయుడు ఇళ్లను టార్గెట్ చేసుకున్నారని నిందితులైన నారు పచావర్, సావన్, మహబత్, మోట్లలు గత నెల 22వతేదీ తెల్లవారుజామున ఆ మూడిళ్లకు తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారని ఆ ఇళ్లల్లో వున్న విలువైన బంగారు, వజ్రాభరణాలు, నగదు దోచుకెళ్లారన్నారు. వాటిని అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం వచ్చిందని జిల్లా ఎస్‌పి తెలిపారు. వెంటనే అనంతపురం అర్బన్ డిఎస్‌పి వి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిఐలు కనుమూరి సాయినాథ్, హేమంత్‌కుమార్, జయపాల్‌రెడ్డి, ఎస్ఐలు రాంప్రసాద్, రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సిబ్బంది బృందంగా ఏర్పడి ఆదివారం స్థానిక రాయల్‌నగర్ సమీపంలో అరెస్ట్ చేశారన్నారు. అందరూ పాతనేరస్తులేనని పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయన్నారు.

వార్త

తక్షణ కర్తవ్యం నెరవేర్చితే,
తదుపరి కర్తవ్యం ఏమిటో సులువుగా తెలుస్తుంది.

న-బైరన్

# ఊహించిన విజయమే..

అన్నివర్గాలు ఊహించినట్లుగానే దేశరాజధానిలో కమలం వికసించింది. సుమారు రెండు దశాబ్దాల తర్వాత భారీ ఆధిక్యంతో భారతీయ జనతాపార్టీ మళ్లీ ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. మొత్తం 70 స్థానాల్లో 48 స్థానాలను కైవసం చేసుకుని జయకేతనం ఎగురవేసింది. డబుల్ ఇంజన్ సర్కారు హామీలను ప్రజలు విశ్వసించారనే చెప్పాలి. నిత్యం కేంద్రంతో వాగ్వాదం లెఫ్టినెంట్ గవర్నర్‌తో వివాదాలతోపాటు మద్యం కుంభకోణం, జల్‌బోర్డు అవకతవకలు, యమునా వివాదం, శీష్‌మహల్ ఆరోపణలతో ఆమ్‌ఆద్మీ ప్రతిష్ట పూర్తిగా దెబ్బతిన్నదనే చెప్పాలి. ఎన్నికల్లో కేజ్రీవాల్ ఇచ్చిన హామీలపై నగర ప్రజలు అంతగా ఆకర్షితులు కాలేదనే చెప్పాలి. ఆప్‌కు చెందిన మహామహులు సైతం ఓటమి పాలయ్యారు. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సిఎం మనిశ్ సిసోడియాతోపాటు మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉందని చెప్పిన అందరూ కూడా పరాజయం పాలయ్యారు. అలాగే సుదీర్ఘకాలంపాటు జైలులో ఉన్న నేతలందరినీ ప్రజలు ఈ ఎన్నికల్లో విశ్వసించలేదనే చెప్పాలి. మరో విషయం ఏమిటంటే హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆమ్ ఆద్మీపార్టీ బోర్లాపడితే హ్యాట్రిక్ ఓటమిని సాధించి కాంగ్రెస్ పార్టీ యధాతథస్థితిని కొనసాగించింది. ఒక్క స్థానాన్ని కూడా గెలవలేక పోయింది. ఢిల్లీలో అప్పటి సీఎం షీలాదీక్షిత్ తర్వాత మరోసారి కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంలేదు. అలాగే భారతీయ జనతాపార్టీ కూడా సుష్మస్వరాజ్ ముఖ్య మంత్రిగా ఉన్న కాలం తప్ప మరోసారి ఢిల్లీ పీఠం సాధించలేకపోయింది. 27 ఏళ్లుగా పార్టీ గెలుపు అవకాశాల కోసం ఎదురుచూస్తేనే ఉంది. ఈసారి కట్టుదిట్టమైన వ్యూహాలతో ప్రజల్లోకి వచ్చిన కమలనాథులు కేజ్రీవాల్ పాలనా వైఫల్యాలను ఎత్తి చూపించి స్థానిక సమస్యల పరిష్కారం, ఉచితాల వ్యూహాలతోపాటు ఒక్కఛాన్స్ ఇవ్వండి అంటూ సాగించిన ప్రచారం ఢిల్లీ ఓటర్ల గుండెల్లో నిలిచిపోయింది. దీనికి తోడు సీఎం అభ్యర్థి ఎవరు అన్న స్పష్టత లేకుండానే ఎన్నికలకు వెళ్లింది. బిజెపికి స్థానికంగా బలమైన నాయకుడు లేకపోవడాన్ని ప్రధాన అస్త్రంగా తీసుకున్న ఆప్ సీఎం అభ్యర్థిని ప్రకటించడంలో బిజెపి విఫలం అయిందని ప్రచారం చేసింది. అలాగే బిజెపి వస్తే మురికి వాడలన్నింటినీ నిర్మూలిస్తుందన్న ప్రచారంతో కూడా ముందుకు వెళ్లింది. కానీ అవేమీ కూడా ఫలించలేదని ఎన్నికల ఫలితాలు రుజువు చేసాయి. ఎన్నికల్లో కేజ్రీవాల్‌ను లక్ష్యంగా పెట్టుకుని బిజెపి ప్రచారంలో దూసుకు పోయింది. అద్దాలమేడ వివాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగారు. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసారని, ఆప్‌నేతలందరూ అవినీతిలో కూరుకుపోయారన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగలగడంలో విజయం సాధించిందనే చెప్పాలి. అలాగే తరచూ కేంద్రంతో కొనసాగుతున్న వివాదాలకు తోడు లెఫ్టి నెంట్ గవర్నర్‌తో వివాదాలను తారస్థాయికి తీసుకెళ్లడం కూడా ప్రజలకు ఎంతమాత్రం రుచించలేదు. కేంద్రంతో సఖ్యతగా ఉంటూ దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతాన్ని అభివృద్ధిచేయాల్సిందిపోయి తరచూ వివాదాలకు దిగడం కూడా ఓటర్లు ఎంతమాత్రం ఇష్టపడలేదని ఫలితాలు రుజువు చేసాయి. వీటికితోడు స్థానిక సమస్యలపైనే ఎక్కువ దృష్టిపెట్టి కమలం ముందుకు సాగింది. రోడ్ల నిర్వహణ,మంచినీటి కొరత, నగర కాలుష్యం మౌలిక సదుపాయాల కల్పనలో ఆప్ ప్రభుత్వం విఫలం అయిందన్న వాదనను బలంగా ప్రచారం చేసింది. సమస్యలన్నింటికీ మోడీ ప్రభుత్వమే కారణమని ఆప్ ప్రచారం చేసినా ప్రజల్లోకి మాత్రం ఆ వాదన వెళ్లలేదు. అవినీతి ఆరోపణలు, అగ్రనేతల అరెస్టులు వంటివి ఆప్‌పై బలంగా ప్రభావం చూపించాయి. ఢిల్లీ జనాభాలో 40శాతంవరకూ ఉన్న మధ్యతరగతి ప్రజానీకాన్ని తీవ్ర అసంతృప్తికి గురిచేసాయి. ఇతర రాష్ట్రాల తరహాలోనే మహిళలకు నెలనెలా ఆర్థికసాయం బలంగా పని చేసింది. గర్భిణీలకు రూ.21వేల సాయం కూడా బిజెపికి ఓట్లను కురిపించిందనే చెప్పాలి. పూర్వాంచల్ ప్రభావం కూడా బిజెపి విజయానికి దోహదం చేసింది. దేశ రాజధానిలో సుమారు 20 నియోజకవర్గాల్లో వీరి ప్రభావం ఉంది. సుమారు 40లక్షలమంది ఈ ఓటర్లు ఉన్నారు. వీరికోసమే యుపి, బీహార్‌లనుంచి అగ్రనేతలందరినీ రంగంలోకి దించి ఆవర్గం ఓట్లు చీలకుండా జాగ్రత్తలు తీసుకుంది. దీనికితోడు ఆప్, కాంగ్రెస్ వేరువేరుగా పోటీచేయడం కూడా బిజెపికి కలిసొచ్చింది. అలాగే బీఎస్పీ, వామపక్షాలు, మజ్లిస్, ఆజాద్ సమాజ్ పార్టీ, ఎన్సీపీలు కూడా ఎన్నికల్లో వేరువేరుగా తలపడటం ఆమ్‌ఆద్మీకి తీవ్రనష్టం కలిగించింది. ప్రత్యేకించి 60 లక్షలకు పైగా ఉన్న మహిళా ఓటర్లు ఈసారి బిజెపికి తమ మద్దతును తెలియజేసారన్నది ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేసాయి. దీనికితోడు మధ్యతరగతి వర్గానికి ఊరట నిచ్చేవిధంగా ఆదాయపు పన్ను పరిమితిని రూ.12లక్షలకు పెంచడం ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించింది. దేశ రాజధానిలో మధ్యతరగతి జనాభాయే ఎక్కువ. ఈ ప్రభావం కూడా బిజెపికి కలిసొచ్చిందనే చెప్పాలి. అంతేకాకుండా వేతన జీవులకోసం ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం ఉద్యోగుల, పింఛన్‌దారుల జీతాలు, పింఛన్లు పెరుగుతుందన్న ఆశలు వేతన జీవుల్లో పెరిగాయి. అలాగే తాము అధికారంలోకి వస్తే పాతపథకాలేమీ రద్దు చేయబోమని వాటిని కొనసాగిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. సీనియర్ సిటిజన్లకు ఇచ్చిన రాయితీలు, ఆరోగ్యరంగంలో వారికిచ్చిన హామీలు కూడా పనిచేసాయి. మొత్తంగా చూస్తే హ్యాట్రిక్ కొట్టాలని భావించిన ఆమ్ ఆద్మీకి ఈ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు గుణపాఠమే చెప్పారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

చదరంగంలో మాదిరిగానే
జీవితంలో కూడా ముందుచూపు
ఎంతో అవసరం.



ఐ. జాన్సన్

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే,
చేయాలనే కోరిక ఉన్నవాడు
ఎక్కువ చేయగలుగుతాడు.



జి.ముర్రే

# ఆకలి మరణాలకు ఏదీ పరిష్కారం!

**దేశంలో ఆకలి,పోషక ఆహార లోపంవల్ల ప్రతిరోజు 4,500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఆకలితో ప్రతిసంవత్సరం 3లక్షలకుపైగా ప్రజలు మరణిస్తున్నారు. ప్రపంచ దేశాల్లోని పేద, సామాన్య ప్రజలు దేశసంపదలకు దక్కకపోవటం, భూములు, ఫ్యాక్టరీలపై హక్కులు లేకపోవటం, పాలక ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, సంపదకేంద్రీకరణ, వెనుకబడ్డ దేశాల్లో సామ్రాజ్యవాదుల దోపిడీ, ఆధిపత్య విధానాలు, యుద్ధఘర్షణలు, పర్యావరణ కాలుష్యం, ప్రకృతి వైపరీత్యాల వల్ల పేదరికం, ఆకలి మరణాలకు కారణం. పాలకుల విధానాలకు, యుద్ధ ఘర్షణలకు వ్యతిరేకంగా ఆయాదేశాల ప్రజలు ఉద్యమించాలి.**

బొల్లిముంతసాంబ శివరావు

ఆక్స్‌ఫామ్ విడుదల చేసిన కొత్త నివేదిక ప్రకారం ప్రపంచదేశాల్లో కరవు, ఆహార కొరత, యుద్ధఘరణల వల్ల సంభవించిన ఆకలిమరణాల గురించిన వివరాలు తెలియచేసింది. దాని నివేదిక ప్రకారం వెనకబడిన దేశాల్లో ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాల్లో ఆకలి మరణాలు ఎక్కువగా ఉన్నాయి. ఈదేశాల సహజ సంపదలను సామ్రాజ్యవాదులు, బహుళజాతి సంస్థలు దోచుకుపోవటమే అందుకు కారణంగా ఉంది. 2024-25లో ప్రపంచంలో ఆకలి వివరాలు ప్రకారం ప్రతిరోజు 73కోట్ల, 30లక్షల మంది ఆకలితో అలమటిస్తున్నారు. 280 కోట్లమంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం పొందలేకపోతున్నారు. వీరు ప్రపంచ జనాభాలో 35శాతంగా ఉన్నారు. తక్కువ ఆదాయ దేశాల్లో 71.5శాతం మంది ప్రజలకు పుష్టికరమైన ఆహారంఅందటం లేదు.అధిక ఆదాయదేశాల్లో వీరి సంఖ్య 6.3శాతం మాత్రమే. 2024లో గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం 36 దేశాల్లో ఆకలిరేటు తీవ్రస్థాయిలోఉంది. పిల్లల మరణాలలో సగం పోషకాహార లోపంకారణంగా ఉంది. ప్రతిసంవత్సరం 90 లక్షలమంది పిల్లలు ఆకలి సంబంధిత కారణాలతో మరణిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది 5 సంవత్సరాల లోపు పిల్లలే. అనేక దేశాల్లో ఆకలి మరణాలు పెరుగుతూ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నాలుగు సెకన్లకు ఒకరు ఆకలితో మరణిస్తున్నారు. 2021లో ఆహార సంక్షోభంలో 15.5 కోట్ల మంది చిక్కుకున్నారు. తినటానికి తిండిలేక, ఆకలికి తట్టుకోలేక ప్రతినిమిషం 11మంది చనిపోయారు. కరోనా వైరస్ కంటే అత్యంత ప్రమాదకరంగా ఆకలి బాధ ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నది. 2020లో కరవు పరిస్థితులు ఎదుర్కొన్న వారి సంఖ్య కంటే నేడు ఆరురెట్లు పెరిగిందని ఆక్సాఫామ్ నివేదిక వెల్లడించింది. కరోనా సంక్షోభం, ఆర్థిక పతనం, ప్రకృతివైపరీత్యాలు కలిపి 5లక్షల 20 వేలమందికి పైగాప్రజల ఆకలి చావులకు కారణమైందని ఆక్స్‌ఫామ్ నివేదిక తెలిపింది. ప్రజలు ఆకలి చావుల బారినపడుతున్నా, ఇదే సమయంలో ప్రపంచ సైనిక వ్యయం 51బిలియన్ డ్డాలర్లకు పెరిగిందని పేర్కొంది. కోవిడ్ వల్ల పెరుగుతున్న ప్రపంచ అసమానతల కారణంగా 50 లక్షలమందికిపైగా ప్రజలు తీవ్ర పేదరికంలో కూరుకుపోయారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఆహార ధరలు పెరిగాయి. ఇదిప్రజలపై తీవ్రప్రభావం చూపింది. ఇదే సమయంలో 2019 నుండి ప్రపంచంలోని 12వందల అతి పెద్దకంపెనీల ఆస్తులు 56 శాతం పెరిగాయి. ఆఫ్రికాలో కరువు ఆకలిఆఫ్రికాలోని కొన్ని దేశాలు, ప్రాంతాలు తీవ్రమైన కరవు, ఆకలి సమస్యను ఎదుర్కొంటున్నాయి. కెన్యా, నైజీరియా, ఇథియోపియా, సోమాలియా తదితర ఆఫ్రికా దేశాల అంతటా 40 ఏళ్లలో చూడని అత్యంత ఘోరమైన ఆహారసంక్షోభంలో ఉన్నాయి. కుటుంబాలు ఆహారం కోసం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రు వదలలేక వదలివలసపోతున్నారు. పిల్లలను పాఠశాలకు పంపకుండా కుటుంబ అవసరాల రీత్యా పనులకు పంపుతున్నారు, లేదా భిక్షాటన చేయిస్తున్నారు.పాలకుల ప్రజావ్యతిరేక విధానాల వలన సంపద కొద్ది మంది వద్ద పోగుపడటం,పేదరికం పెరగటం, సంవత్సరాల తరబడి వర్షాభావ పరిస్థితులు, పంటలు విఫలం కావటం, పశువులు చనిపోవటం ఆఫ్రికాలో కరవు ఆహార సమస్యకు, ఆకలి మరణాలకు కారణం అయ్యాయి. ఆఫ్రికాలో1.4 (100కోట్ల,40 లక్షలు)బిలియన్లకుపైగా ప్రజలు ఉన్నారు. వీరిలో22కోట్ల,60 లక్షలమంది ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచంలోని 30 పేదదేశాల్లో 27దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి. ఆఫ్రికాలో అత్యంత పేదరికం, ఆకలితో ప్రభా



వితమైన దేశాలు సహారాకు దక్షిణాన ఉన్నాయి. ఇక్కడ ప్రతినలుగురిలో ఒకరు ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచ ఆహార కార్యక్రమం గుర్తించిన 10దేశాల్లో అత్యధికసంఖ్యలో ప్రజలు ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు. ఇందులో 5 దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి. 2022 గ్లోబల్హాంగర్ ఇండెక్స్ ప్రకారం తీవ్రమైన కరవు ఉన్న 54 దేశాల్లో 37 దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి. మధ్య దక్షిణాఫ్రికాలోని 12 దేశాల్లో 45.5 మిలియన్ల ప్రజలు, తూర్పుఆఫ్రికాలోని 9 దేశాల్లో 43.6 మిలియన్ల ప్రజలు, పశ్చిమ ఆఫ్రికా సాహెల్లోని 16 దేశాల్లో 30.4 మిలియన్ల ప్రజలు కరవు పరిస్థితుల్లో ఉన్నారు. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, చాడ్, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్కాంగో,మడగాస్కర్ దేశాలు ప్రపంచ ఆరోగ్య సర్వేప్రకారం ఆందోళనకరమైన ఆకలిస్థాయిలో ఉన్నాయి. నైజీరియాలో 24.5 మిలియన్ల మందికి తినటానికి సరిపడా ఆహారంలేదు. కెన్యాలో 5లక్షల, 20 వేల మంది కరవు వాతపడ్డారు. డిసెంబర్ 2023 నాటికి సోమాలియా కరవు అంచున ఉంది. 80లక్షల, 30వేల మంది ఆహార అభద్రత అధ్వాన స్థాయికిచేరింది.పేదరికం, కరువు, ఆహార కొరత వల్ల పోషకాహారం లభించక పిల్లలకు అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన కనీస అవసరమైన ఆహారం కూడా ఆఫ్రికాలోని 10మంది పిల్లల్లో 9 మందికి అందటంలేదు. రోజుఐదుగురిలో ఇద్దరు భోజనానికి దూరంగా ఉన్నారు. వయస్సుకు అనుగుణంగా ఎదుగుదల లేకపోవటంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులవల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ఆహారలేమి కారణంగా ప్రతి 3 సెకన్లకు ఒక పిల్లవాడు, రోజుకి10 వేల మంది చనిపోతున్నారు. ఆఫ్రికా దేశాలు కరవుకి, ఆకలికి నిలయంగా ఉన్నా, ఆసియాలోనే ఎక్కువమంది ఆకలితో, పోషకాహార లోపంతోఉన్నారు. ప్రపంచంలో పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో 64శాతం మంది ఆసియాలోనే ఉన్నారు. ఆసియాలోని 519.6మిలియన్ల పెద్దలు, పిల్లలు చాలా తక్కువ ఖర్చుతో జీవిస్తున్నారు. వీరు ఆసియా మొత్తం జనాభాలో 12 శాతం. దక్షిణాసియాలో పోషక ఆహార లోపంలో గ్లోబల్ హంగర్ ఇండెక్స్ స్కోరు ప్రకారం 30.9 శాతం ఉంది. ఇది తీవ్రమైన ఆకలిని సూచిస్తుంది. అత్యధిక మంది పోషకాహార లోపం, ఆకలితో ఉన్నారు. ప్రపంచంలో 15కోట్ల, 80లక్షల మంది కుంగిపోయిన పిల్లలు ఉంటే, వీరిలో 8,30,60,000 (55శాతం) మంది ఆసియాలోనే ఉన్నారు. (యూనిసెఫ్,వరల్డ్ బ్యాంకుగ్రూపు 2018). దక్షిణ ఆసియా అంతట తీవ్రమైన రక్తహీనత కారణంగా ప్రసవ సమయంలో ప్రతిరోజు 25 వేలమంది మహిళలు చనిపోతున్నారు. ఆఫ్ఘనిస్తాన్, గాజాలో(పాలిస్తీనియా) దురాక్రమణ యుద్ధాలకు,ఘర్షణలకు ఆహార కొరతకు లక్షలాది మంది ప్రజలు చనిపోయారు. ఆకలిసూచిలో భారతదేశం పరిస్థితి దారుణంగా ఉంది. 2022లో 121 దేశాల్లో భారత్ 107 స్థానంలో ఉంది. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్లు భారతదేశం కన్నా ముందు ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో కుంగిపోయిన పిల్లలున్న దేశం భారత్. దేశంలోని మొత్తంపిల్లల్లో 46.8 మిలియన్లు కుంగుబాటుతో బాధపడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కుంగిపోయిన పిల్లల్లో వీరుమూడవ వంతుగా ఉన్నారు. దేశంలో కౌమార దశలో( 15-19 సంవత్సరాల వయస్సు) బాలికలలో రక్తహీనత 56శాతం ఉంది. భారత్లో చైల్డ్ విస్టింగ్రేటు 19.3 శాతంతో ప్రపంచంలోనే అత్యంత తీవ్ర సమస్యగా ఉంది. దేశంలో ఆకలి,పోషక ఆహార లోపంవల్ల ప్రతిరోజు 4,500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఆకలితో ప్రతిసంవత్సరం 3లక్షలకుపైగా ప్రజలు మరణిస్తున్నారు. ప్రపంచ దేశాల్లోని పేద, సామాన్య ప్రజలు దేశసంపదలకు దక్కకపోవటం, భూములు, ఫ్యాక్టరీలపై హక్కులు లేకపోవటం, పాలక ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు,సంపదకేంద్రీకరణ, వెనుకబడ్డ దేశాల్లో సామ్రాజ్యవాదుల దోపిడీ, ఆధిపత్య విధానాలు, యుద్ధఘర్షణలు, పర్యావరణ కాలుష్యం, ప్రకృతి వైపరీత్యాల వల్ల పేదరికం, ఆకలి మరణాలకు కారణం. పాలకుల విధానాలకు, యుద్ధఘర్షణలకు వ్యతిరేకంగా ఆయాదేశాల ప్రజలు ఉద్యమించాలి. ●

# వన్యప్రాణుల రక్షణ ఎవరి బాధ్యత?

డాక్టర్ మోటె చిరంజీవి

వన్యప్రాణుల సంరక్షణ అనేది వృక్ష జంతు జాతులను వాటి ఆవాసాలను రక్షి ంచే పద్ధతి. వన్యప్రాణులు ప్రపంచ పర్యావరణ వ్యవస్థలకు అంతర్భాగం. ప్రకృతి ప్రక్రియలకు సమతుల్యత స్థిరత్వాన్ని అందిస్తాయి. వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యం ఈ జాతుల మనుగడను నిర్ధారించడం, ఇతర జాతులతో స్థిరంగా జీవించడంపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సాధ్యమవుతుంది. వన్యప్రాణులకు రక్షణ కరవైంది. ఫలితంగా రోజురోజుకూ అవి కనుమరుగవుతున్నాయి.ధనార్జనే ధ్యేయంగా ఏజెన్సీ గ్రామాల్లో వేటగాళ్లు ఉచ్చులు, విద్యుత్‌తీగలు అమర్చి అడవిజంతువులను వధిస్తున్నారు. అనంతరం గుట్టుచప్పుడు కాకుండా వాటి చర్మం, మాంసాన్ని పట్టణ ప్రాంతాలు, శివారుల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎవరైనా సమాచారం ఇస్తేనే పట్టుకుంటున్నారని, మరి కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. వన్యప్రాణుల సంరక్షణకు కఠిన చట్టాలున్నా అవి అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలున్నాయి. వేటగాళ్లఉచ్చులో పడి వన్యప్రాణులు విలవిల్లాడుతున్నాయి. పంటల కోసం అవి వస్తుండడంతో వేటగాళ్లు ఉచ్చులు, విద్యుత్ తీగలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కొండగొర్రె, అడవి పందులు, దుప్పులు, కుందేళ్లు, కొండముచ్చులు వంటి అడవి జంతువులు మృత్యువాత పడడంతో గుట్టు చప్పుడు కాకుండా మాంసాన్ని మైదానప్రాంతాల్లోని రహస్య ప్రదేశాలకు తీసుకొచ్చి కిలో రూ. 500 నుంచి రూ. వేయివరకు విక్రయిస్తున్నారు. వన్యప్రాణుల వేట యధేచ్ఛగా కొనసాగుతోంది. బయటి ప్రాంతాల నుంచి కొందరు వేటగాళ్లు తుపాకులు వేసుకుని అడవిలో సంచరిస్తూ, వన్యప్రాణుల పాలిట



యమకింకరులు అవుతున్నారు. వన్యప్రాణులను సంరక్షి ంచడానికి అనేక చట్టాలున్నాయి. వన్యప్రాణులను రక్షించడానికి భారత పార్లమెంటు 1972లో వన్యప్రాణుల (రక్షణ)చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం వన్యప్రాణుల రక్షణ, సంరక్షణ, నిర్వహణకు సంబంధించిన నిబంధనలను కలిగిఉంది.అందులో ము ఖ్యంగా అడవి జంతువులు, పక్షులు మొక్కలకు రక్షణ కల్పించడం ఈ చట్టం ప్రధానలక్ష్యం. కొన్ని ప్రాంతాలను అభయారణ్యాలు లేదా జాతీయ ఉద్యానవనాలుగా ప్రకటించాలి. అడవి జంతువుల వేటను చట్టం నిషేధిస్తుంది. కొన్ని చట్టాలను చూసినట్లయితే భారతదేశ వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972, అటవీ, పక్షుల, జంతువుల భద్రతా చట్టం- 1912, భారతీయ ఏనుగుల భద్రతచట్టం-1879, బెంగాల్ ఖడ్గమృగ చట్టం 1932,మద్రాసు అటవీ ఏనుగుల చట్టం 1873, అసోం ఖడ్గమృగ భద్రత చట్టం 1954, ఇవేకాక ఆదేశిక సూత్రాల్లోని 48వ ప్రకరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వన్య ప్రాణులను సంరక్షించాలని పేర్కొంది. అదే విధంగా 51బి ప్రకారం వన్యప్రాణుల సంరక్షణపౌరుల ప్రాథమిక విధిగా పేర్కొంది. 42వ సవరణ ద్వారా వన్య ప్రాణుల సంరక్షణ రాష్ట్రజాబితా నుంచి ఉమ్మడి జాబితా లోకి మార్చారు. జంతువుల,పశువుల ఆవాసాలను సంరక్షించడం, అంతరించిపోతున్న జాతులను సంరక్షించడం, అక్రమ వేటను నివారించడం, జంతువులే మన దేశ భవిష్యత్తు అని భావించడం. జంతువులు మన జీవితంలో ఒక భాగం. ప్రజలు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాటికి హాని కల్పిస్తున్నారు. దీని నివారించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కానీ ప్రతి పౌరుడిగా మనం ముందడుగు వేసి మన కర్తవ్యాన్ని నెరవేర్చినప్పుడే వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమవుతుంది. అందుకే వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతగా భావించినప్పుడే వాటిని సంరక్షించగలం. ●

# సంపద అశాశ్వతం.. జ్ఞానం శాశ్వతం



మేకిరి దామోదర్

ప్రతి బిడ్డ పుట్టినప్పుడు విశ్వ మానవుడే. మనమే జాతి, మతం, ప్రాంతం, కులం, తక్కువ, ఎక్కువ లాంటి సంకుచిత పరిధుల్లోకి కుదించి చిన్నవాడిని చేస్తాం. మంచి విద్య వారిని మళ్లీ విశ్వమానవుల్ని చేస్తుంది. భారతదేశ వ్యాప్తంగా సుమారు 26కోట్లకు పైగా పాఠశాల విద్యార్థులున్నారు. వారిలో60 శాతం సర్కారీబడుల్లోనే చదువుకుంటున్నారు. వారికి నాణ్యమైన విద్య అందకపోతే మన దేశ భవిష్యత్తు ఏంకావాలి?. ఈ ఆలోచన పాలకుల్లో ఉన్నట్లైతే సర్కారీ విద్యను గాడిన పెట్టవచ్చు. దానికి కావల్సిందల్లా ప్రభుత్వాలు ప్రతి ఆర్థికసంవత్సరంలో విద్యారంగం మీద సరైన శ్రద్ధవహించడం, నిధులు వెచ్చించడంతో నిపుణత, సృజనాత్మకత, ఉత్పాదకతల్లో సాటిలేని మేటి మానవ వనరులు సిద్ధమవుతాయి. వాటి ద్వారా దేశ ఆర్థిక పురోగమనం వేగవంతమవుతుంది. ప్రగతిశీల ఫలాలపంపిణీ సమంగా జరిగి జనజీవన ప్రమాణాల మెరుగుదల సాధ్యపడుతుంది. కానీ ఇందుకు భిన్నంగా మన దేశంలో చదువులు భావితరాల సహజనైపుణ్యాన్ని హరిస్తున్నాయి. సంవత్సరం తిరిగే సరికే విద్యార్థుల పై తరగతులకు వెళ్తున్నప్పటికీ, అత్యధిక అభ్యసన సామర్థ్యాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడిఅక్కడే అన్నట్లుగా అఘోరిస్తున్నాయి. పునాది దొల్లైతే ఎంతపెద్ద భవనమైనా పేక మేడలా కూలిపోతుంది. ప్రాథమిక విద్యలో పిల్లలు వెనుకబడితే వారి ఎదుగుదలకు అదే ప్రధాన అవరోధమవుతుంది. మరోవైపు తల్లిదండ్రులు, సమాజం పిల్లల చదువుల పేరిట వారిని ప్రైవేట్, కార్పొరేట్ పంజరాల్లోకి నెట్టేస్తున్నారు. పిల్లలు ప్రయోజకులుకావాలని, జీవితాలు వెలిగిపోవాలని తల్లిదండ్రులు కోరుకోవడం సహజమే. కానీ ఆ యావలో ప్రాధాన్యాలు మర్చిపోతున్నారు. మార్కులు, ర్యాంకులు, కెరీర్ అంటూ పిల్లలను ఒత్తిడికి గురి చేస్తున్నారు. తాము సాధించలేని లక్ష్యాలన్నింటిని వారిపై రుద్దేస్తున్నారు. పిల్లలందరి శక్తి సామర్థ్యాలు ఒకేలా ఉండవు. ముఖ్యమైన ఈ విషయాన్ని మరిచిపోయి ఇతరులతో పోలుస్తూ, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారు. పిల్లలు ఆడుతూ పాడుతూ చదువుకోవాలి. స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎదగాలి. చదువునైనా, కళనైనా, ఆటనైనా వారి ఇష్టాఇష్టాలను బట్టి నేర్పించాలి. తల్లిదండ్రులు ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే పిల్లల్ని పెంచే అవకాశం ఎవరికైనా ఒక్కసారే వస్తుంది. అక్కడ పొరపాటు జరిగితే సరిదిద్దుకునే ఛాన్స్ ఉండదు. అందుకని ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత నేటి సమాజం, తల్లిదండ్రుల పై ఎంతో ఉంది. ఇక్కడ అజ్ఞానాన్ని పారద్రోలి ప్రగతిశీల ఆలోచనలకు పాదుగొల్పడం, నవతరానికి నవీన నైపుణ్యా



లను అలవర్చడం చదువు లక్ష్యం. అంతేకాదు జీవితం పట్ల ఆశావహ దృక్పథాన్ని, జీవన గమనాన్ని నిర్దేశించుకునే తెలివిని, దానిని చేరుకునే దృఢచిత్తాన్ని భావితరానికి అందించడం విద్య పరమార్థం. కానీ దేశీయంగా జరుగుతున్నది ఏమిటి? మూస పాఠాలు, బండ బోధనా పద్ధతులకు తోడు ర్యాంకుల ఉన్మాద రేసులో విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారు. పిల్లల సహజ ప్రతిభను గాలికొదిలి, మార్కులు, గ్రేడుల రేసులో ఒత్తిడికి గురి చేయడం వల్ల నిస్సహాయ స్థితికిలోనై మరణాలకు పాల్పడుతున్నారు. ఇలా జాతీయ నేర గణాంక సంస్థల లెక్కల ప్రకారం 2013లో దేశవ్యాప్తంగా ఆరున్నర వేల మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పదేళ్ల వ్యవధిలో అటువంటి అభాగ్యుల సంఖ్య అంతకంతకు రెట్టింపు కావడం మన విద్యా వ్యవస్థ వైఫల్యాన్ని కళ్లకు కడుతుంది. వాస్తవంగా మానవ వికాస పరిణామక్రమంలో మనిషి ఆలోచనా విధానం అనేకమార్పులు చెందుతూ వచ్చింది. ఆదిలో ఆకలి తీరితే చాలనుకున్నాడు. తర్వాత ఉండడానికి గూడు, ఒంటిమీద బట్టను కోరుకున్నాడు. ఆ కోరికల చిట్టా నెమ్మదిగా ఆస్తులు కూడపెట్టడం వరకు చేరింది. చివరికి జీవితమంటే ధనం సంపాదించడం కోసం అన్నట్లయింది. ఏ జ్ఞానంతో అయితే మానవ జీవితం వికాస పరిణామం చెందిందో ఆ జ్ఞానం మరుగున పడిపోయింది. జ్ఞానమే అసలు సంపదనే వాస్తవ ఉనికిని కోల్పోయింది. పౌరులందరూ నాణ్యమైన జీవితాలు గడపగలడమే దేశ ప్రగతికి నిజమైన కొలమానం. ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా, గౌరవప్రదంగా జీవించాలంటే తలసరి ఆదాయాల్లో అసమానతలు సమసిపోవాలన్నది నిర్వివాదాంశం. అలాంటి వాస్తవిక సమ్మిళిత, సుస్థిరాభివృద్ధికి భరత జాతి ఎప్పుడు నోచుకుంటుంది?. విద్యారంగం మీద ప్రభుత్వాలు సరైన బడ్జెట్ కేటాయించి, శ్రద్ధవహిస్తూ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నాణ్యమైన ఉచిత విద్యను అందించినప్పుడే అది సాధ్యపడుతుంది. మన దేశంలో 75ఏళ్ల ప్రజాపాలనలో విద్యపై చేసే ఖర్చు నానాటికి తెగ్గోసుకుపోతుంది. అంతేకాదు నాణ్యమైన ఉచిత విద్యను పొందడం రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు. విద్యను అంగడి సరుకుగా చేశాక విలువలు, జ్ఞానసంపద అర్థమే మారిపోతోంది.సర్కారీ విద్యపై పాలకుల మాటలు నీటిపై రాతలుగా మారుతున్నాయి. ఈ తీరు మారాలి. ఈ దేశం బాగుపడాలంటే విద్యాలయాలు వ్యాపార కేంద్రాలుగా మారకుండా విజ్ఞాన కేంద్రాలుగా బాసిల్లాలి. అప్పుడే విలువ ఆధారిత బోధన సాధ్యమవుతుంది. ఇలా విలువ ఆధారిత విద్యతోనే మంచి సమాజం నిర్మాణం అవుతుంది. ఈ రోజుల్లో మంచి వ్యక్తుల అవసరం ఎంతో ఉంది. మంచి వ్యక్తులను నిర్మించే కర్మాగారాలైన విద్యాలయాల వల్లనే సాధ్యం. "ప్రపంచాన్ని మార్చగల గొప్ప ఆయుధం విద్య ఒక్కటే."విద్యను నిర్లక్ష్యం చేస్తే, దేశం నిర్లక్ష్యానికి గురవుతుంది. విద్య జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందిస్తుంది. నాణ్యమైన జీవితాన్ని గడపడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ●

# ప్రజావాక్కు



## గిరిజనుల్లో పోషకాహార లోపం

గత ఏడేళ్లుగా, గిరిజనులు ప్రభుత్వ నిర్లక్ష్య విధానాల కారణంగాతీవ్రమైనపోషకాహారలోపసమస్యను ఎదుర్కొంటున్నారు.భారతదేశంలోని 47లక్షలమందిగిరిజన పిల్లలు తీవ్రమైనపోషకాహార లోపంతో బాధపడుతున్నారని ఐక్య రాజ్య సమితి తాజా నివేదిక తెలియజేస్తోంది. ఇది వారి మనుగడ, అభివృద్ధి, అభ్యాసం, ఉత్పాదకతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. జనజీవన స్రవంతికి దూరంగా నివసించే గిరిజనులలోవివక్ష,భౌగోళిక వేర్పాటువాదం, ప్రజా సేవలకు పరిమిత ప్రాప్యత, సాంస్కృతిక వ్యత్యాసాలు వంటిఇతరకారణాల వలనవారుఅవసరమైన సేవల కోసం ప్రభుత్వంపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. కాబట్టి, పోషకాహారం ఆరోగ్య సంబంధిత సేవలకోసం వారి పట్ల ప్రభుత్వబాధ్యత రెట్టింపుగావుంది.

-సి.సాయిరుత్విక్, నల్గొండ

## అమలు కాని విద్యా హక్కు చట్టం

**సమాజంలో** కొంతమంది పిల్లలు బడి బయట ఉండిపోవడం, బాలకార్మికులుగా పనుల్లో కార్ఖానాల్లో, గనుల్లో పని చేయడం, వారిప్రవేశానికి పాఠశాల నియమ నిబంధనలు అడ్డంకి రావడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రాథమికహక్కుగా మారిన విద్యను పిల్లలందరూ పొందడానికిగాను ఉచిత నిర్బంధవిద్యకు 'బాలల విద్యా హక్కు చట్టం2009'దేశవ్యాప్తంగా2010ఏప్రిల్ 1నుండి అమలులోకి వచ్చింది.విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి 16 సంవత్సరాలు అయినా ఇప్పటికీ 10 శాతం కూడా అమలుకావడంలేదన్న నేషనల్ సెంటర్ ఫర్ ప్రైమరీ స్టడీస్ వారి అధ్యయన నివేదిక ఆందోళన కలిగిస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్. శ్రీకాకుళంజిల్లా

## వేతన జీవులకు ఊరట

**వేతన జీవులకు** ఉరటనిస్తూ పన్నెండు లక్షలవరకు టాక్స్ తీసివేస్తూ కేంద్రంమధ్యతరగతి జీవులకు ఊరటనిచ్చింది. ఇది శుభ పరిణామం. అంటే దేశంలో సగటు సంపద పెరిగిందన్నమాట.ఇక రెండోవిషయంఏమిటంటే జాతీయ పత్తి మిషన్‌ను ప్రారంభించడం నది తీరా రాష్ట్రాలకు ఉరటనిచ్చేదే. ముఖ్యంగా ఛాంబల్, గోదావరి కృష్ణ తీరా ప్రాంత రాష్ట్రాలు మరింత సంపద సృష్టించబోతున్నాయి. కొన్నిరాష్ట్రాలు పత్తిని పండించడంలో పేరెన్నిక కలిగినవి.

- భారత అవినాష్, జనగామ

## వాట్సప్ ద్వారా సమస్యల పరిష్కారం

**ఆంధ్రప్రదేశ్** విద్య,ఐ.టి. శాఖల మంత్రి నారా లోకేష్ ఈ మధ్య వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర అనే నూతన పద్ధతిని ప్రవేశపెట్టారు. దీనిద్వారా ప్రజలు తమకు ప్రభుత్వ కార్యాలయాలలో పరిష్కారం కాని అనేక సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ఈవాట్సప్ పద్ధతిని అమలు పరచడం జరిగిందని ప్రకటించారు.ఇచ్చిన నంబరుకు వాట్సప్ చేయాలని పేపరులో ప్రకటన విడుదల చేసారు.సమస్య పరిష్కారం అయినదీ లేనిది తిరిగి వాట్సాప్ కాల్‌లో తెలియ జేస్తారట. ఈ పద్ధతి విజయవంతమైతే ప్రజలకు శ్రమ, లంచాలు ఇచ్చి పనిచేయించుకునే పనితగ్గుతుంది.ఇతర రాష్ట్రాలవారు కూడా ఈవినూత్న ప్రయోగాన్ని ఉపయోగించుకోవచ్చును.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అమెరికా...అనాగరికా!

**అమెరికా** అధ్యక్షుడి ఆలోచనలు, నిర్ణయాలు,చర్యలు అనాగరికంగా తయారవుతున్నాయి. అవి ఆదేశాన్ని గొప్పగా మారుస్తాయో లేదో గానీ ఇతర దేశాలకు తలనొప్పిని తెస్తున్నాయి. రాజకీయ,ఆర్థిక,భౌగోళిక స్థితుల్ని తలక్రిందులు చేసేవిగా ఉన్నాయి. ఆదేశంఎదుర్కొంటున్న సమస్యపై అధ్యక్షుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపడం అంతవరకూ అభినందనీయమే.ఒకప్పుడు వలసల్ని ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ ఆర్థికశక్తిగా మారిన దేశం వలసల్ని నేడు అరికట్టాలని అనుకోవడం వారి అవసరం.అందునా అక్రమంగా వచ్చిన వాళ్లని ఆపడం, వెనక్కి పంపించడంలో ఎవరికీ ఆక్షేపణ, అభ్యంతరంఉండనక్కరలేదు.కానీవారినిగొలుసులతో బంధించి, అమానవీయంగా సైనిక విమానాల్లో తరలించడం ఒకింత అతి.

-డా.డి.వి.జి. శంకరరావు, హైదరాబాద్

## వ్యక్తిగత క్రమశిక్షణే సరైన చదువు

**కళాశాలల్లో** ర్యాగింగ్ పేరుతో జరుగుతున్న అమానుష ప్రవర్తనను అరికట్టేందుకు యూజీసి డిక్లరేషన్ వసూలు చేయని వైద్య కళాశాలల సంజాయిషీ కోరి తిరిగి కౌన్సెలింగ్ ద్వారా సీటు ఖాయం జరిగేటప్పుడే పేరెంట్ సమక్షంలో విషయం చెప్పి వసూలు చేయడంలో బాధ్యత, భయం ఉంటాయి. కారణం డబ్బుతో పాటు క్రమశిక్షణ చర్యలు ఉంటాయి. దీనితో పాటు కళాశాలలో అడుగుపెట్టిన రోజునుండే వారికి, పేరెంట్‌కి కౌన్సెలింగ్ అవసరం. ఇక సీనియర్స్‌కి కూడా ర్యాగింగ్ విషయం లో స్పష్టంగా ఉన్నతాధికారుల ఉత్తర్వులు చెప్పాలి.

-బొల్లోజు మెఘూనాథం, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మిర్చి కూలీల ట్రాక్టర్ బోల్తా

## నలుగురు మహిళలు దుర్మరణం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ముప్పాళ్ళ మండలం చాగంటివారి పాలెం గ్రామం వద్ద ఆదివారం సాయంత్రం మిర్చి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాకొట్టిన సంఘటనలో నలుగురు మహిళా కూలీలు దర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం ముప్పాళ్ళ మండలం చాగంటివారి పాలెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు సుమారు 30 మంది ట్రాక్టర్‌లో మిరపకాయలు కోసేందుకు వెళ్ళారు. పని ముగించుకొని తిరిగి సాయంకాలం సమయంలో అదే ట్రాక్టర్‌లో ఇంటికి వస్తుండగా కూలీలతో ఉన్న ట్రాక్టర్ అదుపుతప్పి సమీపంలోని మాదల పంట కాలువలో బోల్తా పడింది. ఈ సంఘటనలో చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మధిరా గంగమ్మ (60) తేనేపల్లి పద్మావతి (53), మధిరా సామ్రాజ్యం (60), చక్కిర మాధవి (33) మృతిచెందారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అదే విధంగా మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ






వైద్యశాలకు తరలించారు. పొట్టకూటి కోసం మిరప కాయలు కోసేందుకు వెళ్ళి మృత్యువాత పడిన తమవారి మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు, బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో ఒకేసారి, ఒకే రోజు ట్రాక్టర్ ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో విషాదఛాయలు అలుము కున్నాయి. కాగా ఈ మేరకు ముప్పాళ్ళ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎడ్లపందేలు దేశ సంస్కృతికి నిదర్శనం

## -ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

**పిడుగురాళ్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఎడ్లపందేలు దేశ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం మాచవరం మండలం మోర్జంపాడులో శ్రీలక్ష్మీ నరసింహస్వామి 69వ కళ్యాణోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎడ్ల పందేలు నిర్వహణ పశుసంపద పెంపునకు



దోహదం చేస్తాయన్నారు. రైతులు ఎంతో ఆనందంతో ఈ పందేలను వీక్షిస్తారన్నారు. ఎడ్ల పందేలతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ముందుగా శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామానికి విచ్చేసిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు కూటమి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కేంద్రమంత్రి, గుంటూరు పార్లమెంట్‌సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధిలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను తెలియజేశారు. కేంద్రం నుండి వివిధ పథకాలలో భాగంగా సత్తెనపల్లి నియోజకవర్గానికి చేయూత నివ్వాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.



# సాయి సాధన చిట్‌ఫండ్స్ బాధితులకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని సాయి సాధన చిట్‌ఫండ్స్ బాధితులకు ఖచ్చితంగా న్యాయం చేస్తానని



శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ బాధితులకు అండగా నిలిచి ప్రభుత్వ పరంగా వారికి ఎటువంటి అవసరం ఉన్న చేయూత ఇస్తామన్నారు. వందల సంఖ్యలో ఆర్థికంగా చిట్‌ఫండ్ నిర్వాహకులు పుల్లారావు వలన నష్టం పోయారని వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లోని పెద్దలతో పాటు పోలీస్‌శాఖ నుండి ఎస్‌పి, డిఎస్‌పిలను కలిసి బాధితులకు ఏ విధంగా న్యాయం జరుగుతుందో చర్చించటం జరిగింద న్నారు. భవిష్యత్‌లో చిట్‌ఫండ్ నుండి వారికి రావాల్సిన బకాయిలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, చట్టపరంగా ఎంత వరకు ఆర్థికంగా జరిగిన నష్టానికి పరిహారం అందించే అవకాశాలను ఆలోచన చేయటం జరుగుతుందని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

# గంజాయి కేసులో ఇరువురు నిందితుల అరెస్టు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** సిటీ టాస్క్‌ఫోర్స్,లా అండ్ ఆర్డర్ బృందాలకు రాబడిన సమాచారం మేరకు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి లోని నందమూరి నగర్



ఏరియాలో ఒక మహిళను ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించి వారి నుండి 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. విజయవాడ,నందమూరినగర్ ప్రాంతానికి చెందిన యోగానంద సునీత,సింగ్‌నగర్,పి అండ్ టి కాలనీకి చెందిన చేబ్రోలు నవీన్ బాల ప్రశాంత్‌కుమార్‌లను అరెస్ట్ చేశారు. ప్రశాంత్‌స ఏమార్ ఐటిఐ వరకు చదువుకొని ఒక బట్టల షాపులో పనిచేస్తూ అప్పుడప్పుడు ఈవెంట్లలో ఫొటోలు తీయడానికి వెళుతుంటాడు. ఈ క్రమంలో సంవత్సరం క్రితం ఒక ఈవెంట్‌లో సునీత పరిచయమైంది. ప్రశాంత్‌కు గంజాయి,మద్యం వంటి చెడు అలవాట్లు ఉండటంతో అప్పుడప్పుడు సునీత ఇంటికి వెళ్ళి వాటిని సేవిస్తుండేవాడు. ఈ క్రమంలో గంజాయిని ఆంధ్ర,ఒరిస్సా బోర్డర్ ఏరియాల్లో కొనుగోలు చేసి విజయవాడ తీసుకొచ్చి విజయవాడ లోని పలు ప్రాంతాలలో యువకులకు విక్రయించి వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తుండే వాడు. ఈ నేపథ్యంలో సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి లోని నందమూరి నగర్ ప్రాంతంలో అక్రమంగా గంజాయి కల్గి ఉన్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు వారి సిబ్బందితో కలిసి వీరిద్దరిని అదుపులోకి తీసుకొని 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన టాస్క్‌ఫోర్స్ సిఐలు శ్రీధర్‌కుమార్, నాగశ్రీనివాస్, సింగ్‌నగర్ సిఐ వెంకటేశ్వర్లును వారి సిబ్బందిని అధికారులు అభినందించారు.

# రహదారి మర్మతులకు ఎస్ఐ చొరవ

**వత్సవాయి ఫిబ్రవరిన 9 ప్రభాతవార్త :** జగ్గయ్యపేట వైరా రహదారిలో వత్సవాయి గ్రామ సమీపంలో తెలంగాణ సరిహద్దుకు కొద్ది దూరంలో ఉన్న కల్వర్టు వద్ద రహదారి పూర్తిస్థాయిలో దెబ్బతిన్నది. జాతీయ రహదారి తర్వాత ఈ ప్రాంతంలో అత్యధికంగా రద్దీగా ఉండే ఈ రహదారిలో ఏర్పడిన ఈ గుంత వల్ల అనునిత్యం వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఈ కలవర్టు వద్ద ఏర్పడిన ఈ గుంత వలన అనేక ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో పలువురు మృతి చెందగా అధిక సంఖ్యలో పలువురు గాయాల పాలయ్యారు. దీంతో గత కొంతకాలంగా వాహనదారులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ రహదారి వద్ద ఉన్న గుంతను పూడ్చటానికి ఎస్ఐ ఉమామహేశ్వర రావు చొరవ తీసుకున్నారు. గుంతలో సిమంటు ఇసుక కాంక్రీట్ కలిపి గుంతను పూర్తి స్థాయిలో పూడ్చి వేయించారు దీంతో అనేక రోజులుగా ఈ కల్వర్టు వద్ద వాహనదారులు పడుతున్న ఇబ్బందులకు తాత్కాలికంగా ఉపశమనం లభించింది. దీంతో రహదారి మరమ్మతులకు శ్రద్ధ తీసుకున్న ఎస్ఐ ఉమామహేశ్వరరావు ను పలువురు అభినందిస్తున్నారు.

# అమరావతి వార్త

## నిర్మాణం చేసారు

# నిర్వహణ గాలికి వదిలేసారు

**పర్యాటకులకు అందుబాటులో లేని విశ్రాంతి భవనం**

**అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన పర్యాటకుల భవనం**

**పర్యాటక శాఖ తీరుపై సర్వత్రా విమర్శలు**

**కోట(యడ్లపాడు) ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఘన చరిత్ర కలిగిన ప్రాంతము కొండవీడు. రెడ్డి రాజుల కాలం నాటి కట్టడాలు నేటికి దర్శనమిస్తూనే ఉంటాయి. ఇంతటి చరిత్ర కలిగిన ప్రాంతము దర్శించుకొనుటకు సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు అధిక సంఖ్యలోనే వస్తూ ఉంటారు. అయితే వీరిని దృష్టిలో ఉంచుకొని ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ పర్యాటకుల కనీస మౌళిక సౌకర్యాల భవన నిర్మాణం మరియు ముఖద్వారము మండల పరిధిలోని కొండవీడు కోట గ్రామంలో ఏర్పాటుగావించారు. వీటి అంచనా విలువ 83.20లక్షలు. వీటికి కావల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖకు అందజేసింది. ఈ పనులను 2013వ సంవత్సరం ఏప్రిల్ మాసంలో పనులు ప్రారంభించి చివరికి 2014వ సంవత్సరం మార్చి మాసంలో పూర్తిచేసింది. అయితే ఈభవనంలో



నేడు భవనం ఉన్న దుస్తితి

ఏర్పాటుచేయవల్సిన సదుపాయాలు రిసెప్షన్, సమాచార కేంద్రం, పర్యాటకులకు వాష్‌రూం, విశ్రాంతి గదులు. పనులను పూర్తిచేసినా నేటికి దీనిని ప్రారంభించలేదు. ఈ భవన పరిరక్షణకు ఎవరినీ నియమించక పోవటంతో ఈ ప్రాంతములో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది భవనం. ఇక్కడ మద్యం, జూదం వంటి కార్యకలాపాలు జోరుగా సాగుతున్నట్లు ఇక్కడ పరిశీలిస్తేనే అర్థమవుతుంది. ఇంత భారీ వ్యయంతో నిర్మించి పర్యాటకులకు ఉపయోగ పడకుండా నిరుపయోగంగా ఉంచటంతో ఇటువంటి కార్యక్రమాలకు నిలయంగా మారుతుందని ఇక్కడివారు అంటున్నారు. కనీస రక్షణ ఏర్పాట్లుకూడా చేయలేదని అంటున్నారు. అయితే ఇంత భారీ వ్యయంతో నిర్మించిన భవనం ఎలా ఉంది, పర్యాటకులకు అనువుగా ఉందా లేదా పర్యాటకులు భవనాన్ని వినియోగించు కుంటున్నారా లేదా అన్న విషయాన్ని అధికారులు మర్చిపోయారు. నేటికి భవనం ఏర్పాటుచేసి 10సంవత్సరాలు పూర్తికావస్తున్నా వారు మాత్రం మిన్నకుండి పోయారు. ఇటు పంచాయితీ అధికారులు, సర్పంచ్ మాత్రం భవనం పంచాయితీకి అప్పగించుతామని చెప్పటమే గాని నేటికి అధికారులు మాత్రం అప్పగించిన దాఖలాలు మాత్రం లేవని, నేటి వరకు పంచాయితీకి రావల్సిన అద్దె కూడా చెల్లింపులు లేవని, దీనిపై పర్యాటక శాఖ ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని, వచ్చిన పర్యాటకులకు భవనం నిరపయోగంగానే మారిందని అంటున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా భవనంకు రక్షణ కల్పించి పర్యాటకులకు ఉపయోగ పడేవిధంగా చర్యలు తీసుకోవాలని స్దానికులు కోరుతున్నారు.

# సర్వాంగ సుందరంగా రూపు దిద్దకుంటున్న రథం

**నందిగామ ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** నందిగామ పట్టణంలో వేంచేసియున్న ప్రముఖ పురాతన దేవాలయం అయిన శ్రీ శుక శ్యామలాంభ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాఘశుద్ద పౌర్ణమి రోజున జరిగే స్వామి అమ్మవార్ల కళ్యాణం జరుగనుంది. అనంతరం జరిగే స్వామి అమ్మవార్ల ఊరేగింపు రథోత్సవంకు రథాన్ని దేవాలయ ఇఒ గంగాధర్ సిద్ధం చేస్తున్నారు .దీనిలో భాగంగానే రథాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అత్యంత వైభవంగా జరిగే ఈ రథోత్సవంకు నందిగామ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం భారీ విచ్చేసి స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందుతారు.



# అనధికారికంగా చేపలు, మాంసం విక్రయాలు జరిపితే కఠినచర్యలు : కమిషనరు

**గుంటూరు, కార్పోరేషన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** ప్రజారోగ్యం దృష్ట్యా నగరంలో అనధికార చేపలు, మాంసం విక్రయాల పై కఠినచర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలియజేశారు. ఆదివారం నగర



కమిషనర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు బృందాలుగా ఏర్పడి నగరంలోని మణిపురం బ్రిడ్జి క్రింద, చేపల మార్కెట్, నల్లపాడు రోడ్డు, రెడ్డికాలేజ్ రోడ్డు, మిర్చియార్డు, నవభారత్‌నగర్, గోరంట్ల, ఆర్‌టిఓ ఆఫీస్, గుజ్జనగుండ్ల, అమరాతిరోడ్డు, పొన్నూరురోడ్డు, పట్టాభిపురం ప్రాంతాలలో రోడ్లపై అనధికారికంగా చేపలు, మాంసం విక్రయిస్తున్న వారిని గుర్తించి వారి నుండి అపరాధ రుసుం వసూలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నగర పరిధిలో ఎక్కడైనా అనధికారికంగా నాటుకోళ్ళు, చేపల, మాంసం విక్రయాలు జరిపితే వారిపై కఠినచర్యలు తీసుకోవడంతో పాటు అపరాధ రుసుం విధించడం, కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యం.హెచ్.ఓ. డాక్టర్ రవిబాబు, వెటర్నరి డాక్టర్ వెంకటేశ్వర్లు, యస్.యస్.లు ఆనంద్‌కుమార్, సోమశేఖర్, రాంబాబు, అయూబ్‌ఖాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం

**పెదకూరపాడు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని కంభంపాడు గ్రామంలో శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి 14వ వార్షిక జన్మదిన వేడుకలు ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరునాళ్ళ మహోత్సవాన్ని తిలకించేందుకు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం



ప్రవీణ్ పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తీర్థ ప్రసాదాలు గావించారు. విచ్చేసిన భక్తులను ఎమ్మెల్యే ప్రవీణ్ పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు కంభంపాటి సుబ్బయ్య, యువగళం నేత సురేష్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి విజయవాడ ఎంపి వినూత్న ప్రయత్నం

**వత్సవాయి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** విజయవాడ పార్లమెంట్ పరిధిలోని 294 గ్రామాల అభివృద్ధి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో ఉన్న ఆయా నియోజక వర్గాల్లోని గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ విశేషంగా ప్రయత్నిస్తున్నారు. వికసిత్ పంచాయత్‌లో భాగంగా హైదరాబాద్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్‌డెవలంమెంట్ అండ్ పంచాయతీ రాజ్‌లో 100 మంది యువతకు శిక్షన ఇప్పించే కార్యక్రమం దీనిలో భాగంగా చేపడుతున్నారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా తొలివిడితగా 33 మందిని హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీ కేశినేని కార్యాలయం నుంచి ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ బస్సు బయలుదేరంగా బస్సుకి జెండా ఊపి ప్రారంభించారు.

# కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించిన ఎంపి,ఎమ్మెల్యే

**చిలకలూరిపేట,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను మాజీమంత్రి, నియోజకవర్గ శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని ఏ విధంగా అయితే విధ్వంసం చేసారో పవిత్ర పుణ్యక్షేత్రమైన కోటప్పకొండను కూడా ధ్వంసం చేశారని విమర్శించారు. వైసిపి నేతలకు అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదని, రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని వారు కోటప్పకొండ అభివృద్ధిపై మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. కోటప్పకొండను అభివృద్ధి చేసింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,దివంగత నేత కోడెల శివప్రసాద్‌లు అని అన్నారు. వారు చేసిన పనులను శాసనసభ్యుడు చదలవాడ అరవిందబాబు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల నియమావళి రాకుండా ఉంటే పనులన్నీ ఇప్పటికే పూర్తి అయ్యేవని



ప్రత్తిపాటి అన్నారు. కూటమి ప్రభుత్వం కోటప్పకొండ తిరునాళ్లను అద్భుతంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యూటీ పార్లర్లు,మసాజ్ సెంటర్ల పేరుతో హైటెక్ వ్యభిచారం

**-పోలీసులకు సైతం సవాల్ విసురుతున్న నిర్వాహకులు**

**-విద్యార్థినులను టార్గెట్ చేస్తున్న వైనం**

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** నగరంలో బ్యూటీ పార్లర్లు,మసాజ్ సెంటర్లు పేరుతో హైటెక్ వ్యభిచారం నిర్వహిస్తున్నారు.గతంలో ఇలా పలు బ్యూటీపార ్లర్లలో మసాజ్ సెంటర్లలో వ్యభిచారం నిర్వహిస్తు పోలీసులకు పట్టుబడ్డారు.అయినప్పటికీ ఏమాత్రం బెదురు లేకుండా అదే తరహాలో హైటెక్ వ్యభిచారం నిర్వహిస్తున్నారు.నగరంలోని బ్యూటీ పార్లర్‌లలో నగరంలోనికి వేరే వేరే ప్రాంతాలనుండి అమ్మాయిలను తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా హైటెక్ వ్యభిచారం కొనసాగు తుందని స్థానికులు అంటున్నారు.కొందరు బ్యూటీ పార్లర్ల శిక్షణను పొందకుండానే తాము ఎంతో పేరున్న సంస్థల్లో కోర్సులను నేర్చుకొని వచ్చామని గొప్పలు చెప్పుకుంటూ మహిళలను,కళాశాల్లోని విద్యార్థులను టార్గెట్ పెట్టుకొని వారికి మాయమాటలు చెప్పి నాశిరకమైన ఫేస్ క్రిములు వాడుతూ వారిని అనారోగ్యం పాలుచేస్తున్నారు.ఈ బ్యూటి పార్లర్లు, మసాజ్ సెంటర్ల పేరుతో వాటి నిర్వాహకులు నగరంలోని పలు అతిధి గృహాల్లో ఉండి విద్యను అభ్యసించే విద్యార్థినులకు డబ్బు ఆశ చూపించి వ్యభిచారం అనే ఉచ్చులోనికి దించుతూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. నగరంలోని బ్యూటీపార్లర్లలో, మసాజ్ సెంటర్‌లలో గత కొంతకాలంగా హైటెక్ వ్యభిచారం గుట్టుచప్పుడు కాకుండా జోరున కొనసాగు తుందని స్థానికులు అంటున్నారు.

# ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆర్థిక చేయూత

**నందిగామ ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో గుండె జబ్బుతో అనారోగ్యానికి గురైన పేద ఆర్యవైశ్య మహిళ వందనపు సావిత్రమ్మకు ఆర్థిక సహాయం అందజేశారు. సావిత్రమ్మకు దాతల సౌజన్యంతో సంఘ సభ్యులు 18 వేల రూపాయల నగదు, బియ్యం బస్తా నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన



కార్యదర్శి నార్ల సత్యం, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యేచూరు రాము , మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు చవట నాగేశ్వరావు పబ్బతి సీతారాం గుప్తా , మహంకాళి చంద్రశేఖర్ ఊటుకూరు సత్యనారాయణ కొప్పు మురళీకృష్ణ పబ్బతి కిషోర్ కేతేపల్లి పవన్ కుమార్ కేతేపల్లి సత్యంబాబు, పీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ విద్యార్ధి పై లైంగిక దాడికి పాల్పడిన నిందితుల అరెస్టు

**కంచికచర్ల ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** పరిటాల ఒక ఇంజనీరంగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థిని పై జరిగిన అత్యాచార ఘటన స్థానికంగా సంచలనం కలిగించింది. తిరువూరు కి చెందిన విద్యార్థిని పరిటాలలోని ఒక వసతి గృహంలో ఉంటూ బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. తరచూ పరిటాలనుండికళాశాలకు వెళ్తున్న విద్యార్థులపై కన్నేసినా మగ రాబందులు, ఆదే గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ అనే వ్యక్తి ఆమె ఎక్కడికి వెళితే అక్కడికి వెళ్లడం మాయమాటలు చెప్పడం స్నేహితుడిని అంటూ తనతో చనువుగా ప్రవర్తించడం ఇలా ఆమెను ప్రేమ ముగ్గులోకి దించాడు. ఆమెకు తనపై కలిగిన ప్రేమను ఆసరాగా చేసుకుని విద్యార్థినికి మాయ మాటలుచెప్పడం ప్రారంభించాడు. హుస్సేన్ చెప్పేవి మాయ మాటలని తెలియక ఓ రోజు విద్యార్థిని అతని వెంట వెళ్లింది. హుస్సేన్ ఆమోను అతని స్నేహితుడైన గాలి సైదా అలియాస్ సిద్దూ చెందిన రూమ్‌లో ఉంచి బయటికి వెళ్లాడు. హుస్సేన్ లేకపోవడం ఒంటరిగా ఆమె కనిపించడంతో ఇదే అదునుగా భావించి ఆమెపై సైదా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను ఒంటిపై దుస్తులు లేకుండా ఫోటోలుతీసి ఎవరికైనా చెప్తా అని బెదిరించాడు. కానీ తనకు జగిరిన అన్యాయాన్ని ప్రతిఘటించాలి అనుకున్న ఆమె తన తల్లిదండ్రుల సహాయంతో కంచికచర్ల పోలీస్ స్టేషన్‌నుశనివారం ఆమె ఆశ్రయించింది. తనపై అత్యాచారం చేసిన సైదా తనను ప్రేమ పేరుతో మోసగించిన హుస్సాన్ వారు ఇరువురికి సహాయం చేసిన చింతల ప్రభుదాస్ అనే వ్యక్తిపై నికిత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చినది. కంప్లైంట్ తీసుకున్న పోలీసులు ఆదివారం కంచికచర్ల పి ఎస్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నందిగామ ఏసిపి , ఏబిజి తిలక్ మాట్లాడుతూ పరిటాల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారం నిజమేనని అందుకు పాల్పడిన సైదా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని మిగిలిన ఇరువురు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. కేసు ప్రాథమిక దశలోనే ఉందని ఆమెను వేధింపులకు గురి చేయటం బ్లాక్మెయిలింగ్ వంటి విషయాలు కేసు విచారణలో నిగ్గు తేల్చుతామని ఆయన అన్నారు. కంచికచర్ల పరిసర ప్రాంతంలో సంచలనం కలిగించిన ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న సైదా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుచరుడు కావడం గమనించాల్సిన విషయం. ఇతను పై గతంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నందు ఇదే తరహా ఫిర్యాదు నమోదు అయినట్లు ఏసిపి తెలియజేశారు. ఇతనిని అరెస్టు చేస్తున్నట్లు ఏసిపి పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునారావతం కాకుండా విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ప్రేమ పేరుతో విద్యార్థినీలను నయవంచనతో మోసాలు చేస్తే వారిపై కఠిన శిక్షలు తప్పవని ఏసిపి హెచ్చరించారు. తనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని భావనతో ముందుకొచ్చి పోలీసు వారికి తెలియజేసిన విద్యార్థినీని




ఏసిపి అభినందించారు. ఈ మీడియా సమావేశం నందు ఏసీబీ లత కుమారి నందిగామ రూరల్ సీఐచవాన్ ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంటలలో అడుగంటిన నీరు

# విలవిల లాడుతున్న రైతులు

**యడ్లపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** పంటలు సాగు చేస్తున్న రైతులకు ఏదోవిధంగా ఇబ్బందులు తలెత్తుతూనే ఉన్నాయి. ఇందులో



భాగంగా గతంలో అధిక వర్షాలకు పంటలు దెబ్బతింటే నేడు నీరు లేక పంటలు ఇబ్బందులు పడవల్సి వస్తుందని రైతులు అవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇందులో భాగంగానే యడ్లపాడు మరియు కారుచోల రహదారి ప్రక్కనే ఉన్న నారాయణ కుంట నేడు పూర్తిగా నీరు లేక అడుగు బొడుగు నీటిని నానాకష్టాలు పడి వాటిని వినియోగిస్తున్నారు. ఈ కుంట పరిధిలో సుమారు మూడు వందల ఎకరాలు నీటి అవసరాలు తీర్చుకుంటున్నాయి. దీనికి ప్రధానంగా కొండవీడు మేజర్ కాల్వ నుండే నీరు రావల్సి ఉంది. కొండవీడు మేజర్ కాల్వ అయకట్టు చివరి రైతులు ఎప్పుడూ ఇబ్బందులు పడవల్సి వస్తూనే ఉంది. పేరుకు మాత్రం మేజర్ కానీ చివరి భూములకు నీటిని అందించలేక పోతున్నారు అధికారులు. ఈ కాల్వ క్రింద సుమారు చిన్నా చితక కుంటలు ఇంకా ఉన్నాయి. కాల్వను అధునీకరణ చేయటమే గాని చివరి భూములకు నీటిని ఇవ్వటంలో విఫలమవుతున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టిసారించి రైతుల అవసరాలనిమిత్తం నీటిని అందించాల్సిన బాధ్యత మాత్రం అధికారులపైనే ఉంది. నేడు తీవ్ర వేడి వాతావరణ కారణంగా ప్రధాన పంటలు మిర్చి, పొగాకు దెబ్బతింటున్నాయని, అధికారులు స్పందించి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా ఆర్‌విఎస్‌సివియస్ హైస్కూల్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాల వార్షికోత్సవం

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్యసాధనతో విద్యను అభ్యసించాలని చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు అన్నారు. ఆదివారం ఆర్‌విఎస్ సివిఎస్ హైస్కూల్ ఇంగ్లీష్‌మీడియం విభాగం వార్షికోత్సవసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యాసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థలలో



సుశిక్షితులైనటువంటి అధ్యాపకులు, ఉపాధ్యాయులచే ఉత్తమ విద్యాభోదన అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ప్రముఖ గాయకుడు ఆర్ రాజేష్ ముఖ్య అతిధిగా పాల్గొని తన పాటలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంఘం ప్రధాన కార్యదర్శిమైలవరపు శివానందకుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, సహయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, కోశాధికారి బచ్చు రామలింగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ గౌస్ఆజం, టి మహలక్ష్మీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుంభమేళాలో పాల్గొన్న రాష్ట్ర తెదేపా కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహకుంభమేళా కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు తన బృందంతో పాల్గొన్నారు. పవిత్ర గంగానదిలో స్నానమాచరించి ఆ ప్రాంత దేవాలయాలు సందర్శించినట్లు వారు తెలిపారు. మహ కుంభమేళాకు రాష్ట్ర ప్రభుత్వం చక్కటి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## పసుమర్రు హైస్కూల్ విద్యార్థికి రాష్ట్రస్థాయి మెరిట్ పరీక్షలో ప్రథమస్థానం

**చిలకలూరిపేటరూరల్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** మండలంలోని పసుమర్రు గ్రామం మద్దికామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పఠాన్ మహ్మద్ అల్తాఫ్ ఈఈయంటి 2025రాష్ట్రస్థాయి మెరిట్ టెస్ట్‌లో పల్నాడు జిల్లా స్థాయిలో మొదటిస్థానం



సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై హనుమంతురావు ఆదివారం తెలిపారు. విజయవాడలో శనివారం మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వివిఎన్ మస్తానయ్య చేతులమీదుగా మహ్మద్ అల్తాఫ్‌కు జ్ఞాపిక మరియు సర్టిఫికెట్‌ను అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్ధి మహ్మద్ అల్తాఫ్‌ను కోట సుదర్శన్, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, 16వ వార్డు కౌన్సిలర్ మస్తాన్‌వలి, గద్దె హరిబాబు, షేక్ యాసిన్ తదితరులు అభినందించారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో

# గ్రీవెన్స్ రద్దు

**నరసరావుపేట క్రైం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రీవెన్స్‌ను రద్దు చేయడం జరిగిందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పోలీస్ కార్యాలయానికి వచ్చేవారు ఈ సమాచారాన్ని గమనించి వ్యయ ప్రయాసలతో రావద్దన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత యధావిధిగా గ్రీవెన్స్ కొనసాగుతుందని ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలియజేశారు.

# సంకల్ప బలంతో పాటు నిజాయితీ ఉండాలి

### -సినిమా డైరెక్టర్, స్క్రీన్ రైటర్ కె.ఎస్.రవీంద్ర(బాబీ)

**పొన్నూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఉత్సాహం ఉరిమింది. క్రీడా సంద్రంలో యువత తడిసి ముద్దయింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అదరహో అనిపించారు. కళాకారుల సందడి, క్రీడాకారుల అత్యుత్తమ ప్రదర్శనలతో చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరోసారి ఆటల మైదానంలో తనదైన ముద్రను చాటుకుంది. యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి మహోత్సవం శనివారం రాత్రితో ముగిసింఇ. ఆటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ట్రోఫీలను, రూ.15లక్షల నగదు బహుమతులను అందజేవారు.

మన కలలను సాకారం చేసుకోవడానికి సంకల్ప బలంతోపాటు నిజాయితీ కూడా ఉండాలని డైరెక్టర్, స్క్రీన్ రైటర్ కె.ఎస్.రవీంద్ర(బాబీ) అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సినిమా డైరెక్టర్ కెఎస్ రవీంద్ర(బాబీ)మాట్లాడుతూ మనం జీవితంలో ముందుకు వెళ్ళాలంటే అల్లరితో పాటు క్రమశిక్షణ కూడా ఉండాలన్నారు. మీకు ఏ రంగంలో ఇష్టం ఉంటే ఆ రంగంలోకి వెళ్ళిపోండని విద్యార్థులకు సూచించారు. మీ సంకల్పంలో నిజాయితీ ఉంటే అనుకున్నది తప్పకుండా జరిగి తీరుతుందన్నారు.

**మిమ్మల్ని మీరు నిరూపించుకోండి: అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్**

జీవితంలో మొదటగా మిమ్మల్ని మీరు నిరూపించుకోవాలని 2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ అన్నారు. తాను పారాలింపిక్స్‌లో పతకం



సాధించడానికి తల్లిదండ్రులు, కోచ్‌లు ఎంతగానో ప్రోత్సాహం అందించారని తెలిపారు. జీవితంలో ఎప్పుడూ కూడా మీ ప్రయత్నాన్ని విరమించుకోవద్దని విద్యార్థులకు సూచించారు. తాను 10వ తరగతి నుంచి స్పోర్ట్స్ జర్నీని ప్రారంభించానని చెప్పారు. 2020టోక్యో ఒలింపిక్స్‌లో 7వ స్థానంలో నిలిచినప్పుడు ఆరు నెలల పాటు కుంగుబాటుకు గురయ్యానన్నారు. దానిని నుంచి త్వరగా కోలుకొని 2024పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో దేశానికి బ్రాంజ్ మెండల్ తీసకురాగలిగానన్నారు.

**మహోత్సవ్‌తో విద్యార్థులకు నూతన అనుభవం: డాక్టర్ మేఘన**

విజ్ఞాన్స్ మహోత్సవ్ ద్వారా విద్యార్థులకు నూతన అనుభవం పొందే అవకాశం లభించిందని వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి అన్నారు. అంతేకాకుండా లీడర్‌షిప్, టీమ్ వర్క్ నేర్చుకోవడం, వివిధ కళా, సాంకేతిక



రంగాలలో మెరుగుదల, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర కళాశాల విద్యార్థులతో ఇంటరాక్షన్ పెరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నృత్యం, పాటలు, డ్రామా ఫ్యాసన్ షో లాంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజానత్మకత వెలుగులోకి వస్తాయన్నారు. క్రీడలు, క్రికెట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఇతరక్రీడలు విద్యార్థుల్లో స్పోర్ట్స్ మాన్‌షిప్‌ను పెంపొందిస్తాయన్నారు.

**ఘనంగా వాయిస్ ఆఫ్ విజ్ఞాన్ మ్యాగజైన్ ఆవిష్కరణ:** విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ప్రతి రోజు జరిగే కార్యక్రమాలు, జాతీయ, అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, వర్క్‌షాప్‌లు, అవగాహన ఒప్పందాలు, సెలబ్రిటీ ఇంటర్వ్యూలు, అతిథి ఉపన్యాసాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, ఇండస్ట్రీ ప్రముఖుల ఉపన్యాసాలు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్లు, స్నాతకోత్సవాలు, ఫెస్ట్‌లు, స్పోర్ట్స్, స్టూడెంట్స్ యాక్టివిటీక్లబ్స్ ఇతర సామాజిక కార్యక్రమాలు వంటి వాటిని సమాహారంగా ఒకచోటికి చేర్చి విద్యార్థులకు అందజేయడమే లక్ష్యంగా రూపొందించిన వాయిస్ ఆఫ్ విజ్ఞాన్ మ్యాగజైన్‌ను అతిథులు ఆవిష్కరించారు.

**విజ్ఞాన్ మహోత్సవ్ 2కే25 విజేతలు:** జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 80ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు. మహోత్సవ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రికెట్ చాంపియన్‌షిప్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు విజేతగా నిలిచి రూ.50వేల నగదు బహుమతి సాధించింది. రన్నరప్‌గా నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల జట్లు నిలిచాయి. మహిళల వాలీబాల్‌లో జీఈసీ కళాశాల (ప్రథమస్థానం) ఎస్వీసీఈ(ద్వితీయస్థానం) సాధించాయి. బాస్కెట్‌బాల్‌లో కేఎల్‌యూ(ప్రథమస్థానం) మెహన్‌బాబు యూనివర్సిటీ(ద్వితీయస్థానం) సాధించాయి. కబడ్డీలో వీఎస్‌ఆర్ విజేఐటి(ప్రథమస్థానం), ఎస్వీఎస (రెండోస్థానం)లో నిలిచాయి. ఖోఖోలో అనురాగ్ యూనివర్సిటీ(ప్రథమ), జీ.నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాల(ద్వితీయస్థానం)లో నిలిచాయి.

**వందకు పైగా విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు:** మహోత్సవ్‌లో పాల్గొనేందుకు పలు రాష్ట్రాలకు చెందిన వందకుపైగా యూనివర్సిటీలు, కళాశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. 50వేల మందికిపైగా విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొన్నారు. సర్టిఫికెట్లు, మెమొంటోలతో పాటు రూ.15లక్షల విలువైన నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## భాజపా పట్టణ అధ్యక్షులుగా నియమితులైన సుధాకర్‌కు సన్మానం

**వినుకొండ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** బీజేపీ పట్టణ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కోట వెంకట సుధాకర్‌ను ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు అభినందనలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయం నందు కోట వెంకట సుధాకర్ మర్యాదపూర్వకంగా జీ.వీ, మక్కెనలను కలిశారు. ఈ సందర్భంగా సుధాకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకం ఒమ్ముకాలేదన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన చేస్తుందన్నారు.




## పరుగు పోటీల్లో మెడల్స్ సాధిస్తున్న అబ్దుల్లా

వినుకొండ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: పరుగుపందెం పోటీల్లో పట్టణానికి చెందిన క్రీడాకారుడు అబ్దుల్లా సత్తా చాటుతున్నాడు. రాజస్థాన్ రాష్ట్రంలో నిర్వహించిన ఆళ్వార్ టైగర్ టెన్ కిలోమీటర్స్ మారథాన్ పోటీల్లో 7వ స్థానం సాధించి మెడల్ పొందినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. తనకు ఆర్థికంగా సాయం అందించి ప్రోత్సహిస్తున్న వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.



## భాజపా మంగళగిరి పట్టణ అధ్యక్షునిగా మునగాల నాగేశ్వరరావు

**మంగళగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆదేశాల మేరకు మంగళగిరి పట్టణ అధ్యక్షులుగా మునగాల నాగేశ్వరరావును ఎంపిక చేసినట్లు మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ తెలిపారు. మంగళగిరి భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద నుండి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు తులిమిల్లి రామకృష్ణ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు అమ్మయ్య చౌదరి, యోగా గురూజీ పడమటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కంటిచూపు సమస్యలతో ఎవరూ బాధపడకూడదు : డాక్టర్ శ్రీనివాస్

**గురజాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** కంటి చూపు సమస్యలతో ఎవరూ బాధపడకూడదని డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఆదివారం చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పెదకాకాని శంకర



కంటి వైద్యశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యాన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు కంటి చూపు సమస్యతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉంటారని, వారిని ఆదుకునేందుకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శిబిరంలో 314 మందికి కంటి పరీక్షలతోపాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి 126 మందిని కంటి శుక్లముల శస్త్ర చికిత్సకు పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, సిద్ధార్థ్, బండారు చిరంజీవి, చల్లగుండ్ల నాగేశ్వరరావు, అక్కినపల్లి సైదులు, గూడూరి జానకిరామ్, సైదులు, రాంబాబు, పారా మెడికల్ సిబ్బంది, వాగ్దేవి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రైమ్ హాస్పటల్స్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా ముట్లూరు గ్రామంలో ఆంధ్ర ప్రైమ్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఉచిత వైద్య శిబిరం ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజలకు వైద్యసేవలు అందించారు. సుమారు 260మంది ప్రజలు వైద్యసేవలు అందుకున్నారు, ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచిత కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు, బ్లడ్‌గ్రూప్ పరీక్షలు, రక్తపోటు తనిఖీలు, ఈసిజి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో ఎండి జనరల్



, కార్డియాలజీ, పల్మనాలజిస్ట్, ఆప్తమాలజీ, తదితర విభాగాలకు సంబంధించిన వైద్యులు ప్రజలకు వైద్యసేవలు అందించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను డాక్టర్ ప్రజలకు వివరించారు. ఈ శిబిరంలో డాక్టర్లు అచ్చంశెట్టి అన్వేష్‌కుమార్, కాసుల సాయి రాజశేఖర్, సిహెచ్ జగదీష్, మాధవి లత, సాగర్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైభవంగా నందికుంట విఘ్నేశ్వరస్వామి తిరునాళ్ల మహోత్సవం

నాదెండ్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: మండలంలో గణపవరం నాదెండ్ల మార్గంలో ఉన్న నందికుంట విఘ్నేశ్వరస్వామి దేవస్థానతిరునాళ్ల మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కోలాట ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## వైభవంగా శ్రీనివాస కళ్యాణం

**చిలకలూరిపేటటౌన్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో వేంచేసియున్న పద్మావతి గోదాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి శ్రీనివాస కళ్యాణం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోత్సవాల నడుమ శ్రీనివాస కళ్యాణాన్ని అర్చకులు నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో 150మంది దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ దంపతులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం కమిటి అధ్యక్షులు డాక్టర్ అర్వపల్లి సురేష్‌కుమార్, కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, కోశాధికారి రాజీవ్, ఆలపాటి కాలేషా, చిలకల రామలింగేశ్వరరావు, రాచుమల్లు సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.



## జయజయసాయి ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పట్టణంలో జయజయసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని చిన్నారులకు, సేవా కార్యక్రమాలు నిర్వహించినవారికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూసపాటి బాలాజీ, నెల్లూరి సదాశివరావు, రాజారమేష్, యం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తాత పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనందంగా ఉంది

### -తెదేపా యువనేత యరపతినేని నిఖిల్

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: తన తాత యరపతినేని లక్ష్మయ్య పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు, టీడీపీ యువనేత యరపతినేని నిఖిల్ అన్నారు. పట్టణంలోని స్కాలర్ డిగ్రీ కళాశాల ఆవరణలో 20 రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. విజేత టీంలకు నిఖిల్ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ తన తాత లక్ష్మయ్య పేరుపై టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. 2014లో టీడీపీ హయాంలో తన తండ్రి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడంతోపాటు స్థలం కేటాయించారన్నారు. కానీ 2019 వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. త్వరలోనే క్రీడా ప్రాంగణం మంజూరు చేయిస్తామన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. పోటీల్లో మొదటి బహుమతి రూ. లక్షను పల్నాడు ఓవర్సీస్ సత్తెనపల్లి గెలుచుకున్నారు. ఈ బహుమతిని జానపాడుకు చెందిన ఉన్నం శ్రీను స్పాన్సర్ చేశారు. రెండు బహుమతి రూ. 60 వేలను పెరుమాళ్ల రాజేష్ స్పాన్సర్ చేయగా కోటి ఫ్రెండ్స్ వేటపాలెం కైవసం చేసుకున్నారు. మూడో బహుమతి రూ. 30 వేలను



బెల్లం కిషోర్ స్పాన్సర్ చేయగా కేఆర్ లయన్స్ చిలకలూరిపేట దక్కించుకుంది. వీరికి యరపతినేని నిఖిల్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, కూటమి నేతలు తురకా వీరస్వామి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ముప్పన వెంకటేశ్వర్లు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, పాండురంగ శ్రీను, పిల్లి చెన్నారావు, కనిగిరి శ్రీనివాసరావు, జనసేన మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్, జిల్లా కార్యదర్శి దూదేకుల ఖాసీం ఎసైదా, స్కాలర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆవుల జనార్ధన్, తెలుగు యువత శ్రీహరి, యడవల్లి కొండలు, కందిమళ్ల శ్రీను, షేక్ సలీం, జమ్మిశెట్టి రామకృష్ణ, ఉన్నం సురేష్, కూరపాటి కొండలు, నలపోతుల గాలయ్య, నిర్వాహకులు షేక్ ఈసా, ముసా, అంజిబాబు, యరగాని వెంకట్ లడ్డు, సురేష్ గోపి, అంకాల అశోక్, గోపు నరసింహారావు, సాయికృష్ణ, సిద్ధు, హనుమ, నాగేంద్రబాబు, సూర్య, ఇందూరి మహేష్, దూదేకుల సలీం, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇస్తున్న ఘనత తెదేపాదే

### -ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్

**పొన్నూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇస్తూ, మన మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటున్న ఘనత ఒక్క టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఆర్యవైశ్యులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యులకు కార్పొరేషన్



ఏర్పాటు చేసి తద్వారా ఫలాలను అందిస్తున్న ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన స్థితిగతులను తెలుసుకొని, ఆర్యవైశ్యులు అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం నుంచి, కార్పొరేషన్ ద్వారా ఏ మేరకు న్యాయం చేయలగమో తెలుసుకొనేందుకు ఛైర్మన్‌గా నియమింపబడ్డాక రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. కార్పొరేషన్ ద్వారా అందించాల్సిన ఫలాలను ఏ స్థాయిలో ఉన్నటువంటివారికి అందించాలి...? తద్వారా ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చునో ఒక ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు. ఇకపోతే ఆర్యవైశ్యుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకొంటున్న టిడిపి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్ళినప్పుడు వారు స్పందించిన తీరు సంతోషాన్నించ్చిందన్నారు. నవంబరు ఒకటో తేదీని పొట్టిశ్రీరాములు ఆత్మర్పణకు గుర్తుగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించాలని చెప్పినప్పుడు వారు స్పందించిన తీరు హర్షణీయమన్నారు. అదేవిధంగా జనవరి 31వ తేదీని శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మరణ దినోత్సవంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించాలని చెప్పినప్పుడు ప్రత్యేకంగా జీవోను కూడా విడుదల చేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి హోదాలు నారా చంద్రబాబునాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలను ప్రభుత్వం తరపున ఇవ్వడం జరిగిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పెట్టడంతోపాటు ఆంధ్ర రాష్ట్ర అవతరణ రోజున అన్ని పాఠశాలల్లో విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం కూడా అధికారికంగా చేపట్టాలని కోరినప్పుడు వారు స్పందించడం జరిగిందన్నారు. మన ఆర్యవైశ్యులకు ప్రధాన్యత ఇస్తున్న టిడిపి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులంతా మద్దతుగా ఉండాలని డూండి రాకేష్ కోరారు. తొలిసారిగా ఛైర్మన్ హోదాలో వచ్చిన రాకేష్‌కు స్వర్ణపురి పట్టణ ఆర్యవైశ్యులు దుశ్శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ ఛైర్మన్ బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఛైర్మన్ కోట రవిశంకర్, కొత్తూరి శ్రీనివాసరావు, ఎవిఎం రూపేష్, కోట హేమసుందరగుప్త, జిఎంఎస్ గుప్త, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రహీంసాహెబ్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**పొన్నూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పొన్నూరు ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న షేక్ రహీంసాహెబ్‌కు సాయి భగవాన్ ఉత్తమ సేవా పురస్కారం వరించింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనంలో రహీంసాహెబ్ పాల్గొన్నారు. కవి సమ్మేళనంలో రహీంసాహెబ్ తనదైన శైలిలో పలు కవితలను అల్లి సభికులను రంజింపచేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ ఛైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ రహీంసాహెబ్ వివిధ వేదికల్లో, వివిధ



అసోసియేషన్ల కవి సమ్మేళనాలలో పాల్గొని ఇప్పటికే చాలా అవార్డులు, రివార్డులు అందుకున్నారన్నారు. అంతటి ప్రతిభామూర్తికి తమ ట్రస్ట్ తరపున సత్కరించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకొన్నారు. రహీంసాహెబ్‌ను ప్రత్తిపాటి పుల్లారావు అభినందించారు. రహీంసాహెబ్ యొక్క వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ఆర్టీసి ఉద్యోగం చేస్తూ కవితల్లో కూడా పాల్గొని సత్కారాలు, సన్మానాలు, పురస్కారాలు పొందడాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ పురస్కారం పొందిన రహీంసాహెబ్‌ను డిపో మేనేజర్ అజితకుమారి, ఎఐబేగ్, కరీముల్లా, తదితరులు అభినందించారు.

## ఘనంగా ఖాదర్‌బాబా 66వ ఆరాధన మహోత్సవాలు

**వినుకొండ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** స్థానిక పసుపులేరు బ్రిడ్జి కోల్డ్ స్టోరేజీ వద్ద గల ఖాదర్‌బాబా 66వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఖాదర్‌బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వినుకొండ నియోజకవర్గం అభివృద్ధి శరవేగంగా జరగాలని కోరుకున్నారు. అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాబా వరప్రసాదరావు, గురునాథం, బాబు, బండి వెంకటేశ్వర్లు, సుభాని మాస్టారు, మేడం అశోక్, వి. రంగారావు, జగదీష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన మాజీమంత్రి అంబటి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** ఉచిత మెడికల్ క్యాంప్‌ను మాజీమంత్రి అంబటి రాంబాబు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమానికి వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అధ్యక్షత వహించారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంప్‌లను గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత క్యాంప్‌లకు వచ్చినవారికి పరీక్షలు నిర్వహించడం వలన రోగ నిర్ధారణ జరుగుతుందని, వైద్యం అందుకునేందుకు అవకాశం కలుగుతుందని తెలియజేశారు. క్యాంప్ నిర్వహిస్తున్న డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డిని మాజీమంత్రి అంబటి రాంబాబు అభినందించారు. డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో అవసరమైన వైద్యసేవలను ఉచితంగా అందించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వడం క్యాంప్‌లో జరుగుతుందన్నారు. క్యాంప్ విజయవంతానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నిమ్మకాయల రాజనారాయణ, పడాల శివారెడ్డి, కళ్ళం విజయభాస్కర్‌రెడ్డి, రాయపాటి పురుషోత్తం, ఒడ్డుల శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన సంగీత మహోత్సవాలు

**అమరావతి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** అమరావతి యోగాశ్రమంలో ఆదివారం సంగీత మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యోగా ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వావిలాల సుబ్బారావు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే సంగీత మహోత్సవాలు ప్రారంభించబడ్డాయి. ముందుగా అమరేశ్వర కూచిపూడి నాటి అకాడమీ చిన్నారుల నాట్య ప్రదర్శనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజు అమరావతి అనంతవరం విజయవాడ దేవాలయాల ఆస్థాన విద్వాంసులచే కార్యక్రమాన్ని వీనులవిందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా ఆశ్రమ నిర్వాహకులు శంకరావు రామ్మోహన్‌శర్మ, కౌశిక ప్రసాద్, పలువురు గ్రామ పెద్దలు, సంగీత ప్రియులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మద్యం షాపుల లాటరీ ప్రక్రియ వాయిదా

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మద్యం షాపుల లాటరీ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఎక్సైజ్ సి.ఐ. పి.విజయ్‌కుమార్ ఆదివారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో లాటరీ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గీత కులాలకు సంబంధించిన మద్యం షాపులకు లాటరీ నిర్వహించాల్సి ఉన్నదన్నారు. మద్యం షాపులకు దరఖాస్తు చేసినవారు 10వతేది సోమవారం లాటరీ ప్రక్రియకు హాజరు కావాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సి.ఐ. విజయ్‌కుమార్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## ఛత్రపతి కళాపరిషత్ ఆధ్వర్యంలో ఫిరోజిరుషేంద్రుల 136వ ఆరాధన

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** ఛత్రపతి కళాపరిషత్ ఆధ్వర్యంలో ఫిరోజిరుషేంద్రుల 136వ ఆరాధన మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో కూచిపూడి నృత్య పోటీలు ఘనంగా జరిగాయి. నిర్ణేతలుగా భరణి, గుంటూరు పద్మశ్రీ, గుంటూరు ప్రియాంక వ్యవహరించారు. పోటీలో గ్రూప్ విభాగంలో సత్తెనపల్లి నటరాజ గ్రూప్ ప్రథమ బహుమతిని, రెండవ బహుమతిని గుంటూరుకు చెందిన తేజస్విని, మూడవ బహుమతిని అక్షయ్ గ్రూపులు సాధించాయి. కన్సోలేషన్ బహుమతులను భానుగ్రూప్, సత్తెనపల్లి హారిణి, గుంటూరు లిఖిత సాధించారు. సోలో విభాగంలో కిరణ్‌సాయి, తేజస్విని, విన్ఘ్‌కామోహిత సాధించారు. బహుమతులను కళాపరిషత్ నిర్వాహకులు పి.భానుకు, వివి గోవిందు, కటికే నాగేశ్వరరావు అందించారు. పి.వి.భవానిప్రసాద్, శివాజీ, విశ్వనాథ్, రఘు, కౌసిక్ పాల్గొన్నారు.



## అజాతశత్రువు సాంబశివరావు

**అమరావతి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** అమరావతి మండల పరిధిలోని మునుగోడు సొసైటీ సి ఓ బన్నారావు ఊరి సాంబశివరావు అజాతశత్రువు అని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు అన్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మునుగోడు సొసైటీ వ్యాపారపరంగా సొసైటీ అభివృద్ధికి కోట్లాది రూపాయలు అభివృద్ధికి తోడుపడటం అభినందనీయమన్నారు. ముఖ్యంగా గణతంత్ర వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం మునుగోడు సొసైటీ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలచేత అజాతశత్రువుగా నిలిచిన సంవత్సరం సత్కరించుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నరుకులపాడు, మద్దూరు సొసైటీ సిఓ వెంకటేశ్వరరావు, ఐదుపులపాటి నాగేశ్వరరావు, రాజేశ్వరి, వెంకట నర్సిరెడ్డి, నరసింహారెడ్డి, బాజీ, ప్రసన్నకుమార్, నాగలక్ష్మి, ఆనంద్, ఎం.శంకర్, షేక్.సాజిద్, వెంకట్రావు, బాజీ, కళ్యాణి, హర్షిణి, మణి తదితరులు పాల్గొని సిఓ సాంబశివరావును సత్కరించారు.



## రక్తదానం చేసిన స్వామి అయ్యప్ప భక్త బృందం

**తెనాలి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** ఆధ్యాత్మిక సేవలతో పాటు సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను ఓ కార్యాచరణగా నిర్వహిస్తున్నట్లు స్వామి అయ్యప్ప భక్త బృందం సేవా సమితి అధ్యక్షులు వాసంశెట్టి సత్యనారాయణ గురుస్వామి పేర్కొన్నారు. స్థానిక మఠం బజార్‌లోని శ్రీ సువర్ణ సూర్యకాంత స్వామి వార్ల మండపమునందు ఆదివారం సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్వామి అయ్యప్ప భక్త బృందం సేవా సమితి గురుస్వామి వాసంశెట్టి సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవసరమైన గ్రూపు రక్తం సకాలంలో లభించాలన్న సంకల్పంతో తమ వంతుగా రక్తదాన సేవలు చేపట్టినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో లక్కోజు నరేంద్ర, ఆకురాతి సురేష్, కొత్తమాసు రామకృష్ణ, నందిపాటి వెంకటరామయ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.



## మానవతా విలువలకే ప్రాధాన్యం

**తెనాలి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** ఆరోగ్యవంతమైన జీవితానికి స్విమ్మింగ్ అనే విధానాన్ని విధిగా పాటిస్తూ మానవతా విలువలను కొనసాగిస్తున్నామని సంగం జాగర్లమూడి స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని సంగంజాగర్లమూడి గ్రామ శివారులోని సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగ విరమణ చేసిన సంస్థ సభ్యుడు గుడికందుల అర్జునరావు దంపతులను సత్కరించారు. అదే విధంగా ఈనెల 2వ తేదిన ఆక్వావిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృష్ణానదిలో నిర్వహించిన ఈత పోటీలలో తృతీయ బహుమతి సాధించి పిట్టు నాగబ్రహ్మారెడ్డిని సంస్థ సభ్యులు పొదిలివాసు, నారాయణలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమ ప్రాధాన్యతను సంస్థ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు వివరించారు. తెనాలిలో స్విమ్మర్స్ కోసం స్విమ్మింగ్ పూల్ ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, కేబుల్ శ్రీను, రాఘవరెడ్డి, జనార్ధన్, రాఘవ, నిరంజన్, పాలడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## భాజపా ఆధ్వర్యంలో వేడుకలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** బిజెపి ఆధ్వర్యంలో ఢిల్లీ విజయోత్సవ వేడుకలను ఆదివారం పట్టణంలో నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు బత్తుల మురళి, శ్రీనివాసరావు, వల్లెపు కృపారావు, నాగసరపు బాబు, చేగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బిజెపికి, మోడీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మిఠాయిలను పంచిపెట్టారు. బిజెపి ఆధ్వర్యంలో భారతదేశం ప్రగతిని సాధిస్తుందన్నారు. ప్రపంచ దేశాలలో అగ్రగామిగా దేశాన్ని నిలిపేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఢిల్లీ ప్రజలు గుర్తించి అఖండ విజయాన్ని అందించారని ఈ సందర్భంగా తెలియజేశారు.



# కమనీయం శ్రీసీతారాముల కళ్యాణం

**తెనాలి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త :** కళ్యాణం కమనీయం అన్న తీరుగా శ్రీ సీతారాముల కళ్యాణ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. స్థానిక షరాఫ్ బజారులోని వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో స్వామివారి వార్షిక బ్రహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో రెండవ రోజైన ఆదివారం ఉదయం 9గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో, మారుతి మిత్ర బృందం కళ్యాణ ఘట్టాన్ని వైఖానస ఆగమ రీతిలో ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు విశేషంగా కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఉద్దేశించి ఆలయ ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడుతూ వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకర్తీన బృందం ముఖ్యులు ఆర్.వి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాల్లోని భక్తులు వార్షిక బ్రహోత్సవ కార్యక్రమాలలో పాల్గొని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. రాత్రి 7గంటలకు శ్రీ తిరుచ్చివాహనంపై స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆర్.సురేష్, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు నిఖిల్ శాండిల్య, శ్రీ విఖన శ్రీనివాస ట్రస్టు సభ్యులు మూర్తి వెంకటేశ్వరావు, గుడివాడ బాలకృష్ణ, జంధ్యం రామారావు, మడుపల్లి చంద్రశేఖర్ మూర్తి, అనురాధ, తదితర భక్తులు పాల్గొన్నారు.




## శ్రీహనుమాన్ చాలీసా పారాయణ పోటీలకు విశేష స్పందన

**తెనాలి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** బాల్యం నుండి బాల బాలికలకు విద్యతో పాటు ఆధ్యాత్మిక చింతన ఎంతైనా అవసరం అనే భావనతో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణ పోటీలకు విశేష స్పందన లభించింది. స్థానిక నెహ్రూరోడ్డులో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ గోవర్ధన స్వామి ఆలయంలో ఆదివారం శ్రీలక్ష్మీ శారదా సంగీత ఆలయం నిర్వాహకులు గౌరావజుల ఆంజనేయ శాస్త్రి పర్యవేక్షణలో 5నుండి 20సంవత్సరాల లోపు వరాఇకి హనుమాన్ చాలీసా పారాయణం పోటీలు, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో నిర్వహించారు. సంగీత విద్వాంసులు ఉప్పలూరి శారదాచలపతి ఆరాధ్యుల ఆదినారాయణలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. రాగ తాళయుక్తంగా హనుమాన్ చాలీసా పారాయణ చేసి జూనియర్స్ విభాగంలో పార్ధసాయికృష్ణ, ప్రథమ బహుమతి, తన్మయి ద్వితీయ బహుమతి లక్ష్మీ ప్రణతి, తృతీయ బహుమతి సాధించగా సీనియర్స్ విభాగంలో సుచరిత, రత్న ప్రియాంక, గ్రీష్మలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. పది మందికి కన్సోలేషన్ బహుమతులను నిర్వాహక కార్యవర్గం అందజేశారు. కార్యక్రమంలో కొండపి శ్రీనివాస్, అందెబాల చంద్రమౌళి, ఆలయ అర్చక స్వామి టి.రఘు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు

**కారంపూడి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని ఆర్యవైశ్య వీధిలో ఉన్న షిరిడిసాయి, సత్యసాయిబాబా మందిరంలో సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. దేవాలయంలో నగర సంకీర్తన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సత్యసాయిబాబా చిత్రపటాన్ని పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కారంపూడితండాలోని 100 మంది మహిళలకు చీరలు అందజేసి, ప్రసాదం, ఫొటో విభూది అందజేశారు. కార్యక్రమంలో వెచ్చా వరలక్ష్మణరావు, తుమ్మెపల్లి నాగేశ్వరరావు, గణితి అమరయ్య తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మణరావు గెలుపు కోరుతూ కురగల్లు,బేతపూడిలలో ప్రచారం

**మంగళగిరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీగా కెఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ కురగల్లు,బేతపూడి గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజ్ మాట్లాడుతూ శాసనమండలిలో గళం ఎత్తే నిస్వార్ధ ప్రజా సేవకుడు కెఎస్ లక్ష్మణరావు అని,ఆయన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.కావున అందరూ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సుబ్బారావు పాల్గొన్నారు.

## ఘనంగా కెరిడ్జ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కెరిడ్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే, జిల్లా అదనపు ఎస్పీ జె.వి.సంతోష్, ప్రముఖ బహుబాషావేత్త వెంకట్ పూలబాల, నిఘంటువు కర్త జీవన్‌కుమార్, గోల్డ్ మెడలిస్ట్ బ్రహ్మనాయుడు, పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో పాఠశాలలే పిల్లలకు రెండవ ఇల్లు అన్నారు. పిల్లలు ఏమి నేర్చుకోవాలి, వారి అవసరాలు ఏమిటి అనేది కెరిడ్జ్ యాజమాన్యం సమకూరుస్తుందన్నారు. అదనపు ఎస్పీ జె.వి.సంతోష్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ తమకు ఎంతో నచ్చిందన్నారు. పిల్లలతో కొంత సమాయాన్ని తల్లిదండ్రులు ప్రతి రోజు గడపాలన్నారు. ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులకు, చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులోనూ వారి సహకారం అవసరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మూకి డ్రామా, అమ్మవారి వేషధారణ, సంగీతం, మ్యాజిక్ షో, జూడో వంటి ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ, అకడమిక్ కోఆర్డినేటర్ హేమంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణచైతన్య విద్యాసంస్థల వార్షికోత్సవం

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** శ్రీకృష్ణచైతన్య విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలకు ఛైర్మన్ కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు, ఎం.పి.లావు శ్రీకృష్ణ దేవరాయలు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ 20 సంవత్సరాల పాటు విద్యాసంస్థను విజయవంతంగా నిర్వహిస్తున్న ఛైర్మన్ బ్రహ్మయ్యను అభినందించారు. ఎల్‌కెజీ నుండి ఇంటర్, డిగ్రీ, పిజీ వరకు విద్యాసంస్థలు బోధన చేయడం విశేషమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ పెడుతుందన్నారు. విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తుందన్నారు. తమవంతుగా విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా తమను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



## కోటప్పకొండ హిందూ మాదిగ సత్రం నూతన కమిటీఎన్నిక

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండలోని హిందూ మాదిగ అన్నదాన సత్రం నూతనకమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటి ఛైర్మన్‌గా మానుకొండ జాహ్నవి ఎన్నికయ్యారు. కార్యక్రమానికి అట్లూరి విజయకుమార్ అధ్యక్షత వహించారు. కమిటి సభ్యులుగా మంద మార్క్, మొండితోక రామారావు, చింతిరాల మీరయ్య,ఎస్ సతీష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా అన్నీ సామాజిక వర్గాలకు సత్రాలు కోటప్పకొండ దగ్గర ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 26న జరిగే మహాశివరాత్రికి రాష్ట్ర నలుమూలల నుండి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో మాదిగ సామాజిక వర్గనికి చెందిన వారు హాజరు కావటం జరుగుతుందన్నారు. సుమారు 10వేల మందికి అవసరమైన వసతి, అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా తమ హక్కుల కొరకు నిర్వహిస్తున్న ఉద్యమాలకు వేదికగా సత్రం వినియోగపడుతుందన్నారు. సాధ్యమైనంత వేగంగా భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు అందరి సహాయం తీసుకుంటామని ఛైర్మన్ మానుకొండ జాహ్నవి తెలిపారు.




## గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని స్వచ్ఛంద సంస్థ గార్డ్స్ ఆధ్వర్యంలో శానం అనితకు ఫీజుల నిమిత్తం రూ20వేలు ఆర్థిక సహాయాన్ని సంస్థ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మీ ఆదివారం జరిగిన కార్యక్రమంలో అందచేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మీ మాట్లాడుతూ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ(గార్డ్స్) ఆధ్వర్యంలో ఈ విద్యార్థినికి చదువు కొనసాగించటానికి ప్రతి ఏటా ఆర్థిక సహాయం అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది దాసరి చిట్టిబాబు, హెచ్‌యం వనజాక్షి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.




### బొల్లా రాజేశ్వరి - కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**రొంపిచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** బొల్లా రాజేశ్వరి – కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. పిడుగురాళ్ళకు చెందిన షేక్.సుభాని అనే దివ్యాంగునికి రూ.13 వేల విలువ చేసే వినికిడి యంత్రాన్ని బహూకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్ట్ నిర్వాహకులు బొల్లు వెంకట కృష్ణారావు మాట్లాడుతూ వినికిడి యంత్రం ద్వారా శబ్దాలను గ్రహించి జీవితం సాఫీగా సాగించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ప్రయాణించవచ్చన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ బొల్లు వెంకటేశ్వర్లు, సభ్యులు మార్లపాటి రామకృష్ణ, షేక్.అల్లాభక్షు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ భాగంగా సాగరంలోని జలాలు కలుషితం కాకుండా చూడాలి

**బాపట్ల,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ భాగంగా సాగరంలోని జలాలు కలుషితం కాకుండా మత్స్యకార సమాజంతో పాటు, ఎన్జీవోలను కలుపుకొని ఒక స్టడీ గ్రూపును ఏర్పాటు చేసుకొని వాటిపై నివారణ చర్యలపై అధ్యయనం చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత సంఘ మానవీయ రవి అన్నారు.ఆదివారము మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో 20వ రాష్ట్ర సర్వసభ్య సమావేశాలు ముగింపు సమావేశం కాపు కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ భాగంగా సాగరంలోని జలాలు కలుషితం కాకుండా మత్స్యకార సమాజంతో పాటు, ఎన్జీవోలను కలుపుకొని ఒక స్టడీ గ్రూపును ఏర్పాటు చేసుకొని వాటిపై నివారణ చర్యలపై అధ్యయనం చేయాలని సూచించారు. మరో అతిధి సూర్యలంక మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ తీరప్రాంతాలలో 12 నాటికల్ మైళ్ల లోపు జరిగే ఎటువంటి సమస్యనైనా మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే మేము వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. మత్స్యకారులకు సముద్రంలో ఏదైనా సమస్య ఎదురైనప్పుడు మా యొక్క టోల్ ఫ్రీ నెంబర్1093కు ఫోన్ చేయాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాన నీయ మురళి ధరమ్ జీ, రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరి మళ్ళ వాసు, రాష్ట్ర సెక్రటరీ సన్నపు తిరుపతిరావు, గౌరవాధ్యక్షులు మైలా శ్రీనివాస్, అర్జున కుమార్, సీమ జాగరణ మంచు దక్షిణ రాష్ట్రాల సమ్యోజకులు కొలం గారి పోలయ్య, కోర్ కమిటీ సభ్యులు, స్టేట్ కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన మత్స్యకార సంక్షేమ సమితి జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.



## చింతయపాలెం హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కర్లపాలెం, ఫిబ్రవరి09, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం చింతాయపాలెం హైస్కూల్ లో 2019 ్ల 2020 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతయపాలెం హై స్కూల్ హెడ్మాస్టర్ గారు వి వెంకట్ రాజు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరపడినవారు మరల తిరిగి పాఠశాలకు వచ్చి కలుసుకోవడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి శ్రీనివాసరావు, షకీలా , పద్మ కుమారి ఇంద్ర దేవి , జిలాని , కరుణాకర్ , లక్ష్మీ లంకమ్మ తదితరులు పాల్గొన్నారు. ప్రధాన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయి చేరుకొని మరల పాఠశాలకు విచ్చేసి పాఠశాల విచ్చేసిన వంటి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## శివ స్వాములకు అన్నదానం

**కర్లపాలెం,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:** కర్లపాలెం అగ్రహారం లోని శ్రీ గంగా గౌరి సమేత బదరీ కేదారేశ్వర స్వామి శివాలయంలో ఆదివారం ఎంవి రాజుపాలెం గ్రామానికి చెందిన అందరివాడు ఆట్ల హరిబాబు రెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శివమాల ధారణ స్వాములకు సద్ది పంపిణీ చేశారు... ఈ సందర్భంగా హరిబాబు రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివ స్వాములకు అన్నదానం చేస్తామని ఈరోజు జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు స్వాములతో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు తమ కుటుంబం ఎంతో ధన్యమైందన్నారు అనంతరం స్వాములు హరిబాబు రెడ్డికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక స్వామి స్కూల్‌లో నిర్వహించారు. 1993–94లో పదవ తరగతి చదివిన స్వామి స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ఛైర్మన్ ఇ.ఎం.స్వామి, ఉపాధ్యాయులను వారు ఘనంగా సత్కరించారు. మూడు దశాబ్దాల తర్వాత చిన్ననాటి మిత్రులతో తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఇ.ఎం.స్వామి మాట్లాడుతూ ఇష్టంతో పని చేస్తేనే ఏదైనా విజయం సాధ్యమవుతుందన్నారు. ఎవరైనా సరే ఒక రంగాన్ని ఎంచుకొని అదే రంగంలో నిర్విరామంగా పని చేస్తే విజయం దాసోహం అవుతుందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా పాల్గొని సంతోషంగా వేడుకలను నిర్వహించారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం ఖాయం : ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యాచరణపై పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ప్రచార వ్యూహాలు, అనుసరించాల్సిన విధానాలపై నాయకులకు జీ.వీ దిశానిర్దేశం చేశారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి సమన్వయంతో ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో సుమారుగా 7600 ఓట్లు ఉన్నాయని వాటిలో సింహభాగం కూటమి అభ్యర్థి ఆలపాటికి పోలయ్యేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని చెప్పారు. ఓటర్లను కూటమి నాయకులు స్వయంగా కలుసుకొని యువతకు ఇస్తున్న ప్రాధాన్యత వివరించి ఓట్లు అభ్యర్థించాలని తెలిపారు. కూటమి పాలన విధానాలను విస్తృత ప్రచారం చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధిగ్రస్తులకు నియమబద్ధమైన ఆహారపు అలవాట్లు అనివార్యం : డాక్టర్ ఎస్.వి.కృష్ణారావు

**తెనాలి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** నియమబద్ధమైన ఆహారపు అలవాట్లతో షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోగలగుతామని డాక్టర్ ఎస్.వి.కృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం తెనాలి సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు గుమ్మడి నారాయణరావు అధ్యక్షతన ఫిబ్రవరి మాస సమావేశాన్ని సంస్థ నిఉపుణులు డాక్టర్ ఎస్.వి.కృష్ణారావు సీనియర్ సిటిజన్స్ వ్యక్తం చేసిన పలు సమస్యలకు వివరణ ఇచ్చారు. నియమబద్ధమైన ఆహారం, సకాలంలో నిర్ధేశించిన మందులు ఉపయోగించుకుంటూ, షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా ఈ మాసంలో జన్మదినోత్సవం జరుపుకున్న సీనియర్ సిటిజన్స్‌ను అభినందించారు. అదే విధంగా సంస్థ తరపున డాక్టర్ ఎస్.వి.కృష్ణారావు దంపతులను దృశ్యాలువతో పూలదండలతో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రావూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పివి రాంబాబు, ఆర్.భుజంగరావు, పి.మల్లిఖార్జునరావు, కె.చంద్రమౌళి, ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్.మల్లిఖార్జునరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు విలువ తీసుకొస్తున్నారు : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** 1991 బ్యాచ్‌కు చెందిన పోలీసు అధికారులు చాలా మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు విలువ తీసుకొస్తున్నారని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. 1991 బ్యాచ్‌కు చెందిన పోలీసు అధికారులందరూ కలిసి పలు కార్యక్రమమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధి లోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో



ఎన్టీఆర్,కృష్ణా జిల్లాలకు చెందిన క్రీడాకారులతో బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పాల్గొని బాట్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కాసేపు ఆయన కూడ బాట్మెంటన్ క్రీడను ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాల తర్వాత కూడ వీరికి ట్రైనింగ్ ఇచ్చిన అధికారి జయంతిరావు మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి అండగా ఉంటూ వారిని స్మరించుకుంటూ అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారన్నారు. 34 సంవత్సరాల సర్వీసులో ఆరోగ్యపరంగా పోలీసు సిబ్బంది పడుతున్న బాధలను గమనించి పోలీస్ కుటుంబాలకు ఆరోగ్యపరంగా ఏదైనా చేయాలనే ఉద్దేశ్యంతో నగరం లోని వివిధ ఆస్పత్రుల వారితో సంప్రదించి పోలీస్ సిబ్బందికి హెల్త్ కార్డులిచ్చే విధంగా ఏర్పాటు చేసారని, అదే విధంగా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలనే సదుద్దేశ ంతో ఈ రోజు ఈ బ్యాట్మెంటన్ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారన్నారు. దీనివల్ల ప్రజల్లో పోలీసులపై మరింత గౌరవం పెరిగి ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి విలువ తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ విధంగా ముందు కూడ ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌కు కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన 84 జంటలు వివిధ విభాగాల్లో పాల్గొంటున్నారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.11,111లు,రెండవ బహుమతిగా రూ.7,777లు,మూడవ బహుమతిగా రూ.4,444లు, నాలుగో బహుమతిగా 2,222లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎడిసిపి ప్రసన్నకుమార్,1991 బ్యాచ్ పోలీసు అధికారులు పివి మారుతీరావు, దామోదర్‌రావు, రవికాంత్, సుధాకర్, సత్యనందం,వంశీధర్ గౌడ్,ధర్మేంద్ర, రాజీవ్‌కుమార్, పి.భాస్కరరావు, రఘురాం మోహన్, విజయభాస్కర్, వర్మ,కిషోర్, డి.ప్రసాదరావు, ఆర్ఐలు శ్రీనివాసరావు, రాజశేఖర్, రవితేజ,క్రీడాకారులు పాల్గొన్నారు.

# సిసి కెమేరాలు డ్రోన్లతో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశాం : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** మేరీ మాత టెంపుల్,పరిసర ప్రాంతాల్లో సిసి కెమేరాలు డ్రోన్లతో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసామని పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎంతో అప్రమత్తంగా బందోబస్తు




విధులు నిర్వహించాలని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన టెంపుల్ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ మినీ కమాండ్ కంట్రోల్ రూం నుండి సిసి కెమేరాల ద్వారా,డ్రోన్ కెమేరాల ద్వారా పరిసర ప్రాంతాలను పరిశీలించి అక్కడి సిబ్బందికి,అధికారులకు పలు సూచనలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తుల దర్శనం,ప్రయాణం సులభతరం చేసి వారికి దివ్య అనుభూతి కల్గించడమే లక్ష్యంగా అన్ని శాఖలను సమన్వయం చేసుకొని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసామన్నారు. ప్రతి ఒక్కరితో మర్యాదగా నడుచుకుంటూ భక్తులందరికీ ఇబ్బందులు లేని ప్రశాంత వాతావరణంలో మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి గౌతమిపాలి,ట్రైనీ ఐపిఎస్ మనీషా ,ఏడిసిపిలు,ఏసీపీలు,సిఐలు,ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయంలో ప్రైవేటు ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపికి భారీ మెజారిటీ రావడానికి ప్రైవేటు ఉపాధ్యాయులు తీవ్రంగా కృషి చేశారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం ప్రత్తిపాటి గార్డెన్స్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రైవేటు ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై ఆయన ప్రసంగించారు. సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రైవేటు ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన కోరారు.ఆలపాటి రాజేంద్రప్రసాద్ అనుభవం,ఆలోచనా విధానం యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులను ఎవరు ఇబ్బందిపెట్టినా చూస్తూ ఊరుకోమని ప్రత్తిపాటి హెచ్చరించారు. సమర్ధవంతమైన నాయకత్వం ఉంటేనే ప్రజలందరి జీవితాలు బాగుంటాయనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులు తమ పరిధిలో మేదస్సును పెంచుకునే ప్రయత్నాలు చేయాలని కూటమి ప్రభుత్వంనిర్వహించనున్న డీఎస్సీకు అందరూ సిద్ధమవ్వాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి బూత్ ఇన్‌చార్జిలు, సమన్వయకర్తలు అలసత్వం లేకుండా అప్రమత్తంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దినేష్‌రెడ్డి, జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్, నెల్లూరి సదాశివరావు, పట్టణ అద్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థలి ఆహ్వాన నాటక పోటీల బ్రోచర్స్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం పార్టీ కార్యాలయంలో నరసరావుపేట



రంగస్థలి ఆధ్వర్యంలో నిర్వహించే 24వ జాతీయస్థాయి ఆహ్వాన తెలుగు నాటిక పోటీల బ్రోచర్స్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి నిర్వాహకులు, కమిటీ సభ్యులు కొలసాని విజయకుమార్, షేక్.బాజీ, సుభాని, కిలారు వెంకట్రావు, జి.అంకమ్మచౌదరి, వాసిరెడ్డి రవి పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ నరసరావుపేట రంగస్థలికి ఎంతో పేరు ప్రతిష్ఠలు ఉన్నాయన్నారు. 45వ వార్షికోత్సవం ఒక కళా సంస్థ జరుపుకోవడం అద్భుతమన్నారు. కలలను బతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 14,15,16 తేదీలలో జరిగే నాటక పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు.

**త్రికోటేశ్వరస్వామి ఆడియో ఆవిష్కరణ...**

త్రికోటేశ్వరస్వామిపై రూపొందించిన ఆడియోను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం ఆవిష్కరించారు. పాటలకు రచన, సంగీతం అందించిన కుమారస్వామిని అభినందించారు. ఎంతో మహిమ కలిగిన త్రికోటేశ్వరస్వామి వారి మహిమలను వివరిస్తూ ఆడియోను రూపొందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 26న జరిగే మహాశివరాత్రి తిరునాళ్ళలో భక్తులకు ఆడియోలోని పాటలు అలరిస్తాయని, స్వామివారి ఆశీస్సులు పాటలు వినడం ద్వారా అందుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

# ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో భాజపా విజయం పై ఆనందోత్సవాలు

**మంగళగిరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో అపూర్వ విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ ఘన విజయాన్ని పురస్కరించుకొని మంగళగిరి రూరల్ కాజ గ్రామంలో ఆదివారం రూరల్ అధ్యక్షులు మారెళ్ల సాంబశివరావు, బిజెపి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ వంచుమర్తి ప్రసాదు ఓబీసీ



మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తుళ్లిమిల్లి రామకృష్ణ యాదవ్ ,కిసాన్ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తుళ్లిమిల్లి శ్రీనివాసరావు యాదవ్, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవెలకూరు రాకేష్ జి ,ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మసాని రాజేంద్రప్రసాద్,ఓబీసీ మోర్చా జిల్లా గీత సెల్ కన్వీనర్ పడమటి రాధాకృష్ణ, మంగళగిరి పట్టణ బిజెపి అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, బిజెపి కాజా గ్రామ నాయకులు కోలుకూరు బాపయ్య యాదవ్ ,దొడ్డక బ్రహ్మం యాదవ్, టిడిపి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కాజ గ్రామ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్ని రంగాల్లో అభివృద్ధికి ఎంపి కేశినేని చిన్ని కృషి

**ఎ కొండూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు పంచాయతీరాజ్ సంస్థల సాకారంతో "వికసిత్ పంచాయత్" ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త అనే సిద్ధాంతంతో ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం



నుండి 9 మంది యువత మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండలం నుండి 8మంది యువత జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట రూరల్ మండలం నుండి 8మంది యువత నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం నుండి 8మంది యువతకు హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్డి అండ్ పిఆర్ కార్యాలయంలో వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపి కార్యాలయం వర్గాలు తెలిపాయి. ఈ శిక్షణ కార్యక్రమానికి వెళుతున్న యువకులకు ఎంపి కార్యాలయ వర్గాలు పార్టీ శ్రేణుల నాయకులు కార్యకర్తలు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కి కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ సమాచారం రైతులకు ఎంతో ప్రయోజనం

**వత్సవాయి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** వాట్సాప్‌లో వ్యవసాయ సమాచారం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. వ్యవసాయంలో ప్రధాన సమస్య చీడపీడలు తెగుళ్ల వీటిని గుర్తించడంలో ఆలస్యం జరుగుతుంది. ఒకవేళ రైతులు సకాలంలో గుర్తించినా అది ఏ తెగులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయం తెలియకపోవడం వల్ల ఎక్కువ మంది రైతులు నష్టపోతున్నారు. పంటకు తెగులు సోకితే ఆ ఫోటో తీసి రైతు వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయగానే అది ఏ తెగులు ఏ మందులు వాడాలి ఎంత మోతాదులో వాడాలి అనే సమాచారాన్ని అధికారులు అందిస్తున్నారు. దీనివల్ల రైతులకు సకాలంలో సమాచారం అందుతోంది. ప్రస్తుతం రైతులు చాలామంది వాట్సప్ ఉన్న ఫోటో లనే ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వం రైతులకు సత్వరమే వారి సమస్యల పరిష్కారం కొరకు ఈ టెక్నాలజీని అందుబాటులో తీసుకురావడంతో రైతులు తమ సమస్యలను ఫోన్లోనే పరిష్కరించుకుంటున్నారు.

# రైతులు విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోండి : ఏడీఏ

**మాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** సొంత భూమి కలిగిన రైతులు విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోవాలని అగ్రికల్చర్ ఏడీఏ జగదీశ్వరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని పూర్తిగా ఆధునికీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఆధార్ కార్డు తరహాలు రైతులకు అందించనుంది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల



పథకాలు, రాయితీలు పొందాలంటే ఈ విశిష్ట సంఖ్య ఉండాలన్నారు. విశిష్ట సంఖ్యను పొందాలంటే పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు లేదా 1బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ లింకయిన ఫోన్ నంబరు తీసుకుని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# కోల్డ్ స్టోరేజీల ద్వారా రైతుల ఆదాయం మెరుగు : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**శావల్యాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని కనమర్లపూడి గ్రామం వద్ద శ్రీ చైతన్య కోల్డ్ స్టోరేజీని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జి.వి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ఆదివారం ప్రారంభించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కోల్డ్ స్టోరేజీ యజమానులు రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని వారన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజీని



సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డిసి ఛైర్మన్ రాఘవరావు, టిడిపి నాయకులు పొట్ల రాధాకృష్ణమూర్తి, లగడపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖాదర్‌వలీ బాబా ఉరుసు మహోత్సవాల్లో తరిస్తున్న బాబా భక్తులు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** విజయనగరం బాబా మెట్టలో వేంచేసియున్న హజరత్ బాబా ఖాదర్‌వలీ 66వ ఉర్సు సుగంధ మహోత్సవం 3 రోజుల పాటు కనుల పండువగా జరుగనున్నది. ఈ ఉర్సు మహోత్సవాలకు విజయనగరం ఖాదర్‌వలీ బాబా దర్బార్ ముతవల్లి డాక్టర్ ఖలీల్‌బాబు ఆహ్వానం మేరకు ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ పీఠాధిపతి అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీబాబా అతావుల్లా బాబా వారి శిష్యులు భక్తబృందంతో



కులమతాలకతీతంగా వేలాది మంది తరలివెళ్లారు ఈ సందర్భంగా ఈ నెల 8 నుండి 10 వరకు జరిగే మూడు రోజుల ఆధ్యాత్మిక ధార్మిక మహావేదకకు భారతదేశం నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులకు వసతి సౌకర్యం లంగర్ షరీఫ్ కార్యక్రమాల ఏర్పాట్లు సౌకర్యవంతంగా భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ముతవల్లి డాక్టర్ ఖలీల్‌బాబు ఆదివారం తెలిపారు. ఘనంగా 3 రోజుల పాటు జరిగే ఈ ఉర్సు మహోత్సవాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చి బాబా వారి సన్నిధిలో తరిస్తున్నారు. ఈ దర్గా విశ్వమానవ కళ్యాణానికి వేదికగా సర్వమతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు వచ్చి దర్గాను దర్శించుకొని బాబావారి కృపకు పాత్రులవుతున్నారు

# అటవీ అధికారుల సమస్యలను పరిష్కరించాలి

**మాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** జూనియర్ అటవీ అధికారుల సమస్యలను పరిష్కరించాలని జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మాచర్ల అటవీ రేంజి కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ రేంజి సభ్యుల సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేద్దామన్నారు.

# వైభవంగా ముగిసిన నాటకోత్సవాలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీవేంకటేశ్వం స్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై కెఆర్‌కె ఈవెంట్స్ నిర్వహణలో డాక్టర్ కాసరనేని సదాశివరావు కళాసమితి ఆధ్వర్యంలో




13వ నాటకోత్సవాలు ఆదివారం ముగింపు సందర భంగా ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి.తొలుత ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,సహాయ కార్యదర్శి ఊటుకూరు నాగేశ్వరరావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తొలుత ఎల్‌విఆర్ క్రియేషన్స్ గుంటూరు వారు బత్తినేని సుభాష్ రచన,దర్శకత్వం వహించిన హాస్యవల్లరిని, హేలాపురి కల్చరల్ అసోసియేషన్ ఏలూరు వారు చింతల మల్లేశ్వరరావు రచనకు మహ్మద్ ఖాజావలి దర్శకత్వం వహించిన సారి రాంగ్ నంబర్ నాటికను,శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారు బొమ్మిడి రామకృష్ణ రచన, దర్శకత్వం వహించిన తరమెల్లి పోతున్నదే నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్య క్రమాన్ని సంస్థ కన్వీనర్ రామకృష్ణ ప్రసాద్ కాట్రగడ్డ పర్యవేక్షించారు.

# అనుమతి నిరాకరణ అన్యాయం

**- స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు**

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య భారతదేశంలో వాక్ స్వేచ్ఛ స్వాతంత్ర్యం మంట కలిసి పోతున్నాయని,వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం చాలా దారుణమని,ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.పార్టీ సిటి కార్యాలయంలో జరిగిన కార్యకర్తల నాయకుల సమావేశంలో ఏసుబాబు మాదిగ మాట్లాడారు.తెలంగాణా ప్రభుత్వం కుల గణనలో మాదిగల సంఖ్యను తక్కువగా చూపి వర్గీకరణలో మాదిగలకు అందాల్సిన వాటాను ప్రభుత్వం దగా చేసిందని మండిపడ్డారు.ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దండోరా ఉద్యమనేత మందకృష్ణ మాదిగ తెలంగాణలో ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 11శాతం రిజర్వేషన్లు కావాలని అడిగితే ఆ ప్రభుత్వం 9శాతానికి పరిమితం చేయడం చాలా అన్యాయమని దుయ్యబట్టారు.తెలంగాణాలో ఎస్సీ వర్గీకరణ అశాస్త్రీయంగా ఉందని కృష్ణ మాదిగ చేసిన ఆరోపణలను స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ సమర్థిస్తుందని పేర్కొన్నారు.జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ జరగాలని ఏసుబాబు మాదిగ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ మాదిగ,ఒన్ టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ,వన్ టౌన్ అధ్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ,టూ టౌన్ అధ్యక్షులు ఇనుబర్ల సురేష్ మాదిగ,మహిళ అధ్యక్షురాలు శివమ్మ,ఉపాధ్యక్షులు కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బర్ ఉయ్యూరు నాగమణి మృతి వైకాపాకు తీరని లోటు

**-మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ సుధారాణి**

**ఎ కొండూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామ పంచాయతీ 5వవార్డు మెంబర్ ఉయ్యూరు నాగమణి (వైసిపి) నాయకురాలు అకాల మృతి పట్ల తిరువూరు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి గ్రామ సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్ ఎంపిటిసి మెంబర్ కోలా నాగమణి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. స్వామిదాస్, సుధారాణి,



లక్ష్మీ నాగమణి, భూక్యా గనియా వైసిపి నాయకులు ఎం సాంబయ్య, నాయకులు కార్యకర్తలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# కనుల పండువగా స్వామివార్ల కళ్యాణాలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని ఓంకార క్షేత్రంలో కుర్తాళం శ్రీసిద్దేశ్వరీ పీఠ పాలిత ఓంకారక్షేత్రంలో కార్యదర్శి నంబూరి వేంకట శ్రీమన్నారాయణమూర్తి మరియు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 91వ శ్రీరామ నామ సప్తాహ మహోత ్సవం -95వ సంఘం వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం క్షేత్రపాలక ఆంజనేయస్వామి వారికి



మృత్యుంజయ సహిత ఆదిత్యాధి నవగ్రహ దేవతలకు వేదోక్తంగా అభిషేకార్చనలు నిర్వహించారు.స్వామివార్ల కళ్యాణాల్లో గోదాదేవి సమేత రంగనాయకస్వామి వార్లకు మరియు సువర్చలా సమేత ఆంజనేయస్వామి కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు.ముత్యాల తలంబ్రాలు విశేష హారతి,మంత్రపుష్పం అనంతరం అధికసంఖ్యట పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.మంచికంటి వెంకట సత్యవతి ప్రతిరోజు నిర్వహిస్తున్న శ్రీమద్రామాయణ ప్రవచనంలో యుద్ధకాండలోని అనేక విషయాలను వివరించారు.ఈ సందర్భంగా కార్యదర్శి నంబూరు వెంకట శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ సోమవారం శ్రీరామపట్టాభిషేకం,అన్న సమారాధన, శ్రీసీతారాముల పరివార దేవతలతో ఊరేగింపు ఉంటాయన్నారు.

# జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**-జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల్లో ఘనంగా జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకలు**

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల్లో ఆదివారం సిల్వర్‌జూబ్లీ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు స్థానిక తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహ్మద్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.కళాశాల సెక్రటరీ కర్పూరపు రామకృష్ణ ప్రభు అధ్యక్షత వహించారు.ముందుగా సెక్రటరీ కర్పూరపు రామకృష్ణ ప్రభు 25సంవత్సరాల డిగ్రీ కళాశాల



నివేదికను సభ ముందుంచారు.మరియు లాభాపేక్షతో కాక సేవాతత్పరతతో కళాశాలను నడిపిస్తున్నట్లు చెప్పారు.ఈ కళాశాల్లో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉండడం మాకెంతో సంతోషమన్నారు. ముఖ్యఅతిధి తూర్పు ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ బాపూజి కమిటీ ఆధ్వర్యంలో కొన్ని విలువలకు కట్టుబడి సేవాభావంతోనడుస్తున్న జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల నా నియోజకవర్గంలో ఉండడం ఎంతో సంతోషించదగినదని అన్నారు.కళాశాల్లో కార్పొరేట్ స్థాయికి తగినట్లుగా సకల సౌకర్యాలను ఏర్పాటుచేయడం ద్వారా క్వాలిటీ విద్యను పొందడానికి అవకాశం ఉంటుందన్నారు.కష్టాన్ని ఇష్టంగా చేసుకుంటే సక్సెస్ దానంతట అదే వస్తుందని పాజిటివ్ థింకింగ్‌ను డెవలప్ ఈ కార్యక్రమం ముగిసింది.కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.కార్యక్రమంలో కళాశాల కమిటీ మెంబర్ కర్పూరపు సూర్యనారాయణ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఈరంటి వరప్రసాద్,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కొనగళ్ళ సత్యం,కార్పొరేటర్ సంకూరి శ్రీను,బాపూజి కమిటీ అధ్యక్షులు సాధు శివశంకరరావు,కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు,మాజేటి ప్రసాద్,గుంటూరు సత్యనారాయణ పూర్వ విద్యార్థులు,ప్రస్తుత విద్యార్థులు,తల్లిదండ్రులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏవి కృష్ణారెడ్డికి ఎస్సైగా పదోన్నతి

**తిరువూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఏవి కృష్ణారెడ్డికి ఎస్సైగా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా ఎస్సై కెవిజీవి సత్య నారాయణ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



# జగ్గయ్యపేట మండల ఆర్యవైశ్యసంఘ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట మండల ఆర్యవైశ్యసంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి వేడుక మందిరంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఎల్‌ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ పాల్గొని నూతన కమిటీని అభినందించారు. కమిటి మండల అధ్యక్షునిగా బండారు రవికుమార్, కార్యదర్శిగా సగ్గుల పురషోత్తం,



కోశాధికారిగా కంభంపాటి మోహన్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో చిన్న రామసత్యనారాయణ, మాజీమున్సిపల్ వైస్‌చైర్మన్ నూకల కుమారరాజ, ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# మాచర్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**మాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మాచర్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శీలం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా గంద్రకోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా షేక్ గౌస్‌బాషా, సెక్రటరీగా పేరువాల అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా షేక్ నాగూర్‌జానీ, ట్రెజరర్‌గా గంగుల శ్రీనివాసరావు, లైబ్రేరియన్‌గా



విడేల పుల్లారావు, లేడీ రిప్రజెంటేటివ్ పూజల మాధవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలుర హైస్కూలులో 1974-75లో పదవ తరగతి చదివిన విద్యార్థులు 50 సంవత్సరాలు గడిచిన అనంతరం ఉత్సాహంగా, ఉల్లాసంగా స్వర్ణోత్సవ సమ్మేళనం నిర్వహించారు. పట్టణంలోని విశాఖ ఉక్కు కళావేదికలో వీరి ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అనురాగం, అభిమానాల మేలికలయికతో నవ్వుల పువ్వులు పూయిస్తూ సంబరం అంబరాన్ని తాకింది. ఎన్నో వృత్తుల్లో, ఉపాధుల్లో, సేవల్లో తరించి విశ్రాంత



జీవనయానంలో కూడా ఆనందోత్సాహలకు వయోపరిధి లేదంటూ వీరంతా నాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ, ఛలోక్తులు, హాస్య సంభాషణలు, తాము సాధించిన పురోగతి, తమ కుటుంబాల నేపథ్యాలను పంచుకుంటూ ఆత్మీయతానురాగాలను సజల నయనాలతో వెల్లడిస్తూ ఆత్మీయ ఆలింగనాలతో స్నేహమాధుర్యాన్ని తనివితీరా అనుభవిస్తూ, ఆనందిస్తూ గంటల సమయాన్ని క్షణాల్లా గడిపారు. కార్యక్రమానికి హాజరైన అందరికి వారి ఫోటోలు, పేర్లతో ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికలను నిర్వాహకులు బహూకరించారు. ఈసంబరాలకు కన్వీనర్‌గా పసుపుల పుల్లారావు, నిర్వాహకులుగా మొరిశెట్టి రంగారావు, వీరవల్లి శ్రీనివాసరావు తదితరులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించారు. సహపంక్తి భోజనాలతో మధురానుభూతులను మిగుల్చుకుని, విడదీయలేని అనుబంధంతో వీడ్కోలు పలికారు.

# కల్వకుంట్ల సాయిబాబాకు ఘన నివాళి

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీమతి గెంటేల శకుంతలమ్మ కళాశాల పాలకవర్గ ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన కల్వకుంట్ల సాయిబాబా మరణం తీరనిలోటని ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, కళాశాల పాలకవర్గ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. కళాశాలలోని సమావేశ మందిరంలో ఆదివారం



ఏర్పాటుచేసిన సాయిబాబా సంతాప సభలో ఉదయభాను ప్రసంగిస్తూ తీవ్ర సంతాపం, సానుభూతి వ్యక్తపర్చారు. సమావేశంలో సాయిబాబా చిత్రపటానికి పూల మాలలు అలంకరించి నివాళులర్పించారు.

# ఫార్మాసిటికల్స్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : యాగంటి

**మాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** బీఫార్మసీ, ఎంఫార్మసీ చేసిన నిరుద్యోగ యువతీ యువకులకు ఫార్మాసిటికల్స్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మాచర్ల మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్, తెదేపా సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మాచర్ల పట్టణానికి చెందిన వంగెవరపు క్రాంతికుమార్ యుఎస్ఎస్ ఫార్మా ఎనలిస్టిక్స్ కొత్త బ్రాంచిని హైదరాబాదులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యాగంటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రాంతికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా॥ కిరణ్‌కుమార్ అంకల్లా, బీఆర్ఎస్ నాయకులు వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యరబోలు, మందూరి శ్రీకాంత్, నవీన్ పెనుగొండ, షణ్ముఖ తేనేపల్లి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

10-2Pg5.qxd:10-2Pg5.qxd 01/01/01 7:27 AM Page 1



# ఇంకా తేలని ఢిల్లీ సిఎం!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా భేటీ

### రాజస్థాన్, మధ్యప్రదేశ్ వ్యూహామే మళ్లీ?



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బిజెపి ఇపుడు ప్రభుత్వం ఏర్పాటు కసరత్తుల్లో మునిగిపోయింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై ముమ్మరకసరత్తులుప్రారంభించింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా భేటీ అయ్యారు. సాయంత్రం బిజెపి విజయోత్సవ వేడుకల అనంతరంప్రధానిమోడీ సహా పలువురు కీలక నేతలు ఇదే అంశంపై చర్చించగా తాజా భేటీ కీలకప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త సీఎం ఎంపిక విషయంలో అనేక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని కమలనాథులు పలువురు సీనియర్లపేర్లను పరిగణనలోనికి తీసుకుంటున్నారు. సీఎం ఎంపిక విషయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన రాజకీయ వ్యూహం ఢిల్లీకి మినహాయింపేమీ కాదన్న అంచనాలు కూడా పెరిగాయి. ఇప్పటికే ఈ పదవిరేసులో మాజీ సీఎం కేజ్రీవాల్‌ను మట్టికరిపించిన సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ సీఎం కుమారుడు పర్వేష్‌సింగ్ వర్మ సతీశ్ ఉపాధ్యాయ్, విజయేందర్‌గుప్తా, ఆశిష్ సూద్, పవన్‌శర్మ వంటి పలువురు నాయకుల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ప్రజలకు పెద్దగా పరిచయంలేని కొత్తనేతలకు సిఎం పదవిని కగట్టబెట్టిన చరిత్ర బిజెపికి ఉంది. అందువల్ల ఎవరి పేరును ఖరారు చేస్తారన్నది ఉత్కంఠగా ఉంది. పూర్వాంచల్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యే, సిక్కు లేదా మహిళలను కూడా పరిగణనలోనికి తీసుకుంటారు. గతంలో సంఘటనలను పరిశీలిస్తే 2023లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, గత ఏడాది ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాక అభ్యర్థులను ఒక్కసారిగా మార్చేసారు. మధ్యప్రదేశ్‌లో మోహన్ యాదవ్; రాజస్థాన్‌లో భజన్‌లాల్‌శర్మ, ఒడిశాలో మోహన్ చరణ్ మాఝీలను సీఎం పదవులు వరించాయి. ఇదే క్రమంలో ఢిల్లీ కూడా మినహాయింపు కాదని అంటున్నారు. ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ మాట్లాడుతూ సీఎం అభ్యర్థి ఎంపికపై పార్టీ కేంద్ర నాయకత్వమే నిర్ణయిస్తుందని చెపుతున్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేందరూ తమకు కేటాయించిన బాధ్యతలని నిర్వర్తించగలిగిన వారేనన్నారు. కొత్తసీఎంగా ఎవరిని ఎన్నుకున్నా ప్రధాని నరేంద్రమోడీ అమెరికా పర్యటన ముగించుకుని వచ్చాకే ప్రమాణస్వీకారం ఉంటుందని బిజెపి హైకమాండ్ చెపుతోంది. ఈలోపు కొత్తనేతను ఎంపికచేయడం, కేబినెట్ బెర్తలకు సీనియర్లు జూనియర్ల ఎంపిక వంటివి కూడా పూర్తి చేస్తారని సమాచారం.

# హత్యకేసు ఖైదీని విడుదల చేయాలని రాష్ట్రపతి పేరిట బోగస్ లేఖ

## సహారాన్‌పూర్ జైలు అధికారుల దర్యాప్తు

**సహరాన్‌పూర్(యుపి), ఫిబ్రవరి 9:** ఒక హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీని విడుదల చేయాలంటూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పేరిట ఒక లేఖ జిల్లా జైలు అధికారులకు రావడంపై ఇపుడు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటనపై జిల్లా జైలు అధికారులు పోలీసులకు ఫిర్యాదులుచేయడంతో జనక్‌పురి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. సీనియర్‌జైలు సూపరింటెండెంట్ సత్యప్రకాష్ ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. అయితే ఈ ఉత్తర్వులు బోగస్ అని రాష్ట్రపతి



పేరును దుర్వినియోగంచేస్తూ ఈ లేఖలు విడుదలచేసారని తేలింది. బోగస్ ఉత్తర్వులను జారీచేసి ఖైదీ అజయ్‌ను విడుదలచేయాలని రాసారనితేలింది. ఈ లేఖలో రాసిన ఖైదీ అజయ్ హత్యకేసులో నిందితుడని జైలు అధికారులు వివరించారు. ప్రెసిడెంట్స్ కోర్టు పేరిట వచ్చిన ఈలేఖను ముందు అధికారులు అను మానించారు. పరిశీలన తర్వాత రాష్ట్రపతి భవన్‌లో ఇలాంటి కోర్టులనేవి ఉండనే ఉండవని చెప్పారని సత్యప్రకాష్ చెప్పారు. కొందరు బోగస్ వ్యక్తులు అధికారులను తప్పుదారి పట్టించేందుకు ఇలా నకిలీ ఉత్తర్వులు జారీచేసారన్నారు. ఈ లేఖను తీవ్రంగా పరిగణించిన జైలు అధికారులు పోలీసులకు తెలిపారు. ఇందుకు సంబంధించి జనక్‌పురి పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసారు. గుర్తుతెలీని వ్యక్తులు రాసిన లేఖగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ అధికారులు తెలిపారు.

# నమీబియా జాతిపిత సామ్‌నుజోమా కన్నుమూత

**విండ్‌హాక్(నమీబియా), ఫిబ్రవరి 9:** స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత నమీబియాకు మొట్టమొదటి అధ్యక్షుడుగా పనిచేసిన సామ్‌నుజోమా 95యేట కన్నుమూసారు. రాజధాని విండ్‌హాక్‌లోనే ఆయన తుదిశ్వాస విడిచనట్లు ప్రభుత్వం ప్రకటించింది. దక్షిణాఫ్రికానుంచి స్వాతంత్ర్యం సాధించేందుకు నుజోమా సుదీర్ఘకాలం పాటు స్వాతంత్ర్యోద్యమం నడిపారు. 1990లో స్వాతంత్ర్యం కోసం అని నమీబియా విముక్తి పోరాటాన్ని ప్రారంభించారు. ఈ పోరాటాన్నే వాయవ్య ప్రజానీకం సంస్థ(సౌత్‌వెస్ట్‌పీపుల్స్ ఆర్గనైజేషన్ స్వాపో)స్థాపించి పోరాటాన్ని కొనసాగించారు. స్వాతంత్ర్యం తర్వాత నుజోమా 1990నుంచి 2005 వరకూ దేశ అధ్యక్షుడుగా కొనసాగారు. గడచిన మూడు వారాలుగా నుజోమా అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూనే కోలుకోలేకపోవడంతో ఆయన తుదిశ్వాస విడిచారని ప్రస్తుత నమీబియా అధనయక్షుడు నాంగోలో ఎంబుంబా ఒక ప్రకటన విడుదలచేసారు. నమీబియాకు జాతిపిత అని ఆయన అందించిన సేవలు నేటితరం, భావితరానికి స్ఫూర్తిదాయకమని ప్రస్తుత అధ్యక్షుడు ప్రకటించారు. 2005లో పదవినుంచి దిగిపోయినాకూడా పార్టీని నడిపించారు. 2007వరకూ నడిపించిన అధికార స్వాపో పార్టీకి చీఫ్‌గా వ్యవహరించారు. నుజోమా భార్య కోవాంబో తియోపోల్డిన్ కాట్జిమునేకు కూడా 91 ఏళ్లు. ప్రస్తుత అధ్యక్షుడు ఎంబుంబా నుజోమా నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. దక్షిణాఫ్రికానుంచి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశంలో శాంతిసుస్థిరతను నెలకొల్పేందుకు విశేషకృషి చేసారు. 1990వరకూ దక్షిణాఫ్రికాలో మైనార్టీ శ్వేతజాతీయుల పాలనలోనే నమీబియాకూడా మగ్గిపోయింది. మహిళలు, చిన్నారుల హక్కులు విశేషకృషి చేసారు. పెళ్లికిముందు జన్మించిన శిశువులకోసం తల్లితండ్రులకు మెయింటెనెన్స్ అలవెన్సులు ఇచ్చే విధానం తీసుకువచ్చారు. నమీబియా ఉపాధ్యక్షుడు నెటుంబో నందిఎన్‌డైట్‌వాహ్ వచ్చే మార్చిలో అధ్యక్షుడు కాబోతున్నారు. ఈ సందర్భంగా ఆయన కూడా మాట్లాడుతూ దేశవిముక్తిపోరాటంలో నుజోమా సేవలు ఎన్నితరాలయినాసరే విస్మరించలేమని పేర్కొన్నారు. కాగా నుజోమా మృతికి ఆఫ్రికన్‌యూనియన్ కమిషన్ ఛైర్మన్‌మౌస్సా ఫకీ మహ్మద్ నమీబియాకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు సంపాదించిన జాతిపిత మనకు లేకపోవడం దురదృష్టకర



మన్నారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో మడమ తిప్పని వీరుడు నుజోమా అని కొనియాడారు. 1994లో అప్పటివరకూ దక్షిణాఫ్రికాలో ఉన్న శ్వేతజాతి పాలన ముగింపు కోసం అవిరళకృషి చేసిన వారిలో నుజోమా కూడా ఉన్నారని ఆయన అన్నారు. కెన్యా అధ్యక్షుడు విలియమ్ రూటో మాట్లాడుతూ ఒక విశాల దృక్పథం కలిగిన నాయకుడు లేకుండా పోయారని, ఆయన జీవితం మొత్తం నమీబియా అభివృద్ధికే ధారపోసారని అన్నారు.

# అణ్వాయుధ తయారీని మరింత బలోపేతంచేయాలి



## అధికారులకు కిమ్ ఆదేశాలు

**ప్యాంగ్యాంగ్(ఉత్తరకొరియా), ఫిబ్రవరి 9:** అణ్వాయుధాల తయారీని మరింత బలోపేతం చేయాలని ఉత్తరకొరియా నియంత అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ తన అధికారులను ఆదేశించారు. కిమ్ ఇలాంట ఇఉత్తర్వులను గతంలో కూడా అనేకసార్లు జారీచేసారు. అయితే జపాన్‌ప్రధాని ఇషిబా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌లమధ్య తాజాగా ద్వైపాక్షిక బేటీ జరిగిన నేపథ్యంలోనే కిమ్ ఈ ఆదేశాలు జారీచేసినట్లు తెలుస్తోంది. జనవవారం కొరియన్‌పీపుల్స్ ఆర్మీ 77వ వ్యవస్థాపక దినోత్సవంలో కిమ్ పాల్గొని మాట్లాడారు. న్యూక్లియర్‌ఫోర్స్ సహా ప్రత్యర్థులను భయపెట్టే అన్ని రకాల ప్లాన్లను బలోపేతంచేయాలి. అత్యాధునిక అణ్వాయుధాల అభివ1ద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నామని కిమ్ తెలిపారు. ఈ సందర్భంగా రష్యాకు తన మద్దతును పునరుద్ఘాటించారు. మాస్కో ప్రజలు దళాలు వారి దేశ సార్వభౌమాధికారం భద్రత ప్రాదేశికతను కాపాడుకునేందుకు కృషిచేస్తున్నాయని ఆయన అన్నారు. ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్‌పరంగా కొనిన సందర్భాల్లో కలిసి ఉన్నా మరికొన్ని సార్లు చూసీచూడనట్లు వ్యవహరించారు. 2019లో వియత్నాంలోజరిగిన బేటీలో అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉత్తరకొరియా వెనక్కి తగ్గలేదు. దీనితో నాటిచర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాలమధ్య దూరం మరింతపెరిగింది. మరో వైపు దక్షిణకొరియా జపాన్‌లతో ప్యాంగ్యాంగ్ సంబందాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గత ఏడాది వరుసగా క్షిపణి పరీక్షలుచేసిన కిమ్ కవ్వింపు చర్యలకు కూడా దిగారు. దక్షిణకొరియా తమకు శత్రుదేశమని ప్రకటించిన కిమ్ ఆదేశం పైకి చెత్తబెలూన్లను వదిలారు. సరిహద్దు రోడ్లను బాంబులుపెట్టి పేల్చివేసి సంబంధాలను పూర్తిగాతెంచేసారు. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కొనడానికి అణ్వాయుధాలు సిద్ధంగా ఉనాననయని హెచ్చరించిన కిమ్ ఇపుడు అణ్వాయుధ తయారీలో మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించడాన్ని ప్రపంచదేశాలను కలవరపెడుతోంది.

# వలసదారులను అరెస్టుచేస్తే జైళ్లు సరిపోతాయా?

## అమెరికాలో ఫెడరల్ అధికారులను వేధిస్తున్న ప్రశ్నలు



**న్యూయార్క్, ఫిబ్రవరి 9:** అమెరికాలో అరెస్టు చేస్తున్న అక్రమ వలసదారుల్లో కొందరిని ఫెడరల్ ప్రభుత్వం జైళ్లకు పంపిస్తోంది. అక్కడ వారికి సరైన వసతులు ఉండవని, లైంగిక దాడులు జరుగుతాయని,మతాచారాలకు విరుద్ధమైన ఆహారం ఇస్తారన్న భయాలు పెరుగుతున్నాయి. డొనాల్డ్‌ట్రంప్ తొలిసారి అధ్యక్షుడుగా ఉన్నపుడు ఇలాంటివేజరిగాయని ఆందోళనలు పెరిగాయి. అమెరికాలో 1.17 కోట్లమంది అక్రమ వలసదారులున్నట్లు అంచనా. వారిలో కేవలం 41 వేలమందిని మాత్రమే నిర్బంధిచే శక్తి అమెరికా వలసల వ్యవహారాలు కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఉంది. ఫెడరల్ న్యాయ శాఖపరిధిలోకి వచ్చే బ్యూరో ఆఫ్‌ప్రిజన్స్‌కు 122 కారాగారాలు ఉండగా వాటిలో 1.55 లక్షలమంది ఖైదీలను నిర్బంధించారు. 30వేల మంది సిబ్బందికలిగిన ఈ బ్యూరో వార్షిక బడ్జెట్ 800 కోట్ల డాలర్లు, లక్షలమంది అనక్రమ వలసదారులను నిర్బంధించడానికి కావలిసిన జైళ్ల అమెరికాలో లేవనేది తెలిసిందే. ట్రంప్ గతనెల 20న ప్రమాణస్వీకారం చేసినప్పటినుంచి 8వేల మందిని అరెస్టుచేసినా వారిలో 461 మందిని చోటుచాలకపోవడం, వైద్యకారణలవాల్ల విడిచి పెట్టారు. మరోవైపు బాగా తక్కువ రుసుముకు వలసఖైదీలను తమ దేశంలోని సువిశాల సెకాట్‌జైలులో నిర్బంధిస్తానని ఎల్‌సాల్వ్‌డార్ అధ్యక్షుడు నయీబ్ బుకేలే సిద్ధం అయ్యారు. అది చట్టపరంగా సాధ్యమో కాదో పరిశీలిస్తామని ట్రంప్ అన్నారు.



# ప్రజల కోసం పనిచేయండి..

## ఎన్నికైన ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ సమీక్ష

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీనుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలతో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమావేశం అయ్యారు. ఢిల్లీలోని ఫిరోజ్‌షారోడ్‌లోని తన నివాసంలోజరిగిన భేటీలో ప్రజలకోసం పని చేయాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో అతిశీతోపాటు 22 మంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భేటీ అనంతరం అతిశి మీడియాతో మాట్లాడారు. బిజెపి ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఆప్ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషిస్తుందని అన్నారు. ప్రజలకోసం పనిచేస్తూ వారి సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల్లో బిజెపి ఇచ్చిన హామీలను అమలుచేసేలా పని చేస్తామన్నారు. మార్చి 8 నాటికి మహిళలకు నెలకు రూ.2500 చెల్లించేలా చూస్తామని, 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం, ప్రజలకు ఇతర మౌలిక సౌకర్యాలు అందేలా చూస్తామన్నారు. గడచిన పదేళ్లలో ఆప్ సర్కారు అందించిన ఉచిత సేవల్ని నిలిపివేయకుండా ప్రజలకుఅండగా నిలబడతామని అతిశి అన్నారు. అయితే ఆప్ శాసనసభా పక్ష నేత ఎవరనేది తదరుపరి సమావేశంలో ఎన్నుకోవడం జరుగుతుందని మాజీ సీఎం చెప్పారు.

# సర్పంచ్ హక్కులు ఓ వ్యక్తికి అప్పగింత

## స్టాంప్ పేపర్‌పై ఒప్పందం!

**భోపాల్, ఫిబ్రవరి 9:** ఒక మహిళా సర్పంచ్ ఆ హక్కులను ఒక వ్యక్తికి అప్పగించారు. ఇకపై సర్పంచ్ అధికారాన్ని ఆ గ్రామస్తుడు నిర్వహిస్తాడని పేర్కొంది. దీనికి సంబంధించిన ఒప్పందం గురించి స్టాంప్ పేపర్‌పై వారిద్దరూ సంతకాలు చేశారు. ఈ విషయం తెలిసిన అధికారులు ఆ మహిళా సర్పంచ్‌కు నోటీసు జారీ చేశారు. మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మానస జనపద్ పరిధిలోని దాతా గ్రామానికి చెందిన కాలాషిబాయి కచావా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కాగా, అదే గ్రామానికి చెందిన సురేష్ గరాసియాకు తన సర్పంచ్ హక్కులను కైలాషిబాయి అప్పగించారు. గత నెల 24న వీరిద్దరి మధ్య ఈ మేరకు ఒప్పందం కుదిరింది. సాక్షుల సమక్షంలో రూ. 500 స్టాంప్ పేపర్‌పై సంతకాలు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వాటర్‌షెడ్ మిషన్ మొదలైన పథకాల పనులను ఇకపై సర్పంచ్‌గా సురేష్ నిర్వహిస్తాడని అందులో పేర్కొన్నారు. అలాగే సర్పంచ్ విధుల్లో తాను జోక్యం చేసుకోబోనని, అవసరమైన సంతకాలు తాను చేస్తానని కైలాషిబాయి హామీ ఇచ్చారు. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించిన వ్యక్తి నాలుగు రెట్లు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని ఆ బాండ్‌లో పేర్కొన్నారు. అయితే ఎంత మొత్తం చెల్లించాలన్నది అందులో ప్రస్తావించలేదు. మరోవైపు మహిళా సర్పంచ్ కైలాషిబాయి తన అధికారాలు, హక్కులను సురేష్‌కు అప్పగించిన అంశంతోపాటు ఒప్పందం చేసుకున్న స్టాంప్‌పేపర్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) అమర్ వైష్ణవ్ దీనిపై స్పందించారు. పంచాయతీరాజ్



చట్టంలోని సెక్షన్ 40 కింద ఆ మహిళా సర్పంచ్ తొలగింపు కోసం నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శికి కూడా షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు చెప్పారు. వారి వివరణ తెలుసుకున్న తర్వాత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# కేంద్రప్రభుత్వం ఓపెన్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోంది

## తమిళనాడు సిఎం స్టాలిన్ ఆరోపణ



**చెన్నై, ఫిబ్రవరి 9:** బిజెపి నేతృత్వంలోని కేంద్ర సర్కార్‌పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఓపెన్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోందని మండిపడ్డారు. జాతీయ విద్యావిధానాన్ని తిరస్కరించినందుకు ప్రతీకారంగా రాష్ట్రానికి రావాల్సిన రూ.వేల కోట్ల నిధులను వేరేవాటికి మళ్లించారంటూ ఎక్స్ వేదికగా ఆరోపణలు చేశారు. తమిళనాడు విషయంలో కేంద్ర ప్రభుత్వ అన్యాయాలకు హద్దుల్లేకుండా పోతోంది. జాతీయవిద్యావిధానాన్ని, త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకించినందుకు బహిరంగ బెదిరింపులకు పాల్పడుతోంది. తమిళనాడు విద్యార్థులకు ఉద్దేశించిన రూ.2152 కోట్లను ఇతర రాష్ట్రాలకు మళ్లించింది. మాపై జులుం ప్రదర్శిస్తోంది. హక్కుల కోసం నిలబడినందుకు విద్యార్థులను శిక్షిస్తోంది. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఒక రాష్ట్రంపై రాజకీయ ప్రతీకారం కోసం విద్యను అడ్డుకునేంత క్రూరంగా వ్యవహరించిలేదు. తమిళనాడు, ఇక్కడి ప్రజల విషయంలో ద్వేషం, అన్యాయాలకు ప్రతిరూపంగా బిజెపి మరోసారి తనను తాను నిరూపించుకుంది అని స్టాలిన్ విమర్శలు గుప్పించారు. మహాకుంభమేళాలో సరైన ఏర్పాట్లు చేయకపోవడంతోనే తొక్కిసలాట జరిగిందని సిఎం స్టాలిన్ ఆరోపించారు. 30 మందే మృతి చెందినట్లు ప్రభుత్వం వెల్లడించినా ఈ సంఖ్య మరింత ఎక్కువ ఉంటుందని స్థానిక నేతలే చెబుతున్నారన్నారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపుతున్న అమెరికా ఆ క్రమంలో వారికి సంకెళ్లు వేయడాన్ని క్రూరమైన చర్యగా పేర్కొంటూ వారి కష్టాలు కన్నీళ్లు తెప్పించాయన్నారు. దీనిపై అమెరికాతో చర్చించాల్సిన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సైతం ఆ దేశ చర్యలను సమర్థించే విధంగా వివరణ ఇచ్చారని విమర్శించారు.

# బంగ్లాదేశ్‌లో ఆపరేషన్ డెవిల్స్ హంట్..



**ఢాకా, ఫిబ్రవరి 9:** బంగ్లాదేశ్‌లో యూనస్ సర్కారు తాజాగా ప్రత్యర్థులను వేధించేందుకు సరికొత్త చర్యలు మొదలుపెట్టింది. మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారులపై ఆపరేషన్ డెవిల్స్ హంట్ పేరిట దాడులు మొదలు పెట్టింది. కొన్ని ఆందోళనలపై ఇటీవల స్థానిక గ్యాంగులు దాడులు చేశాయి. ఈ నేపథ్యంలో చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. గత నిరంకుశ పాలకులకు చెందిన గ్యాంగ్‌లు కొన్ని విద్యార్థి బృందాలపై దాడులు చేసినట్లు ఆరోపించింది. ఇంటీరియర్ మినిస్ట్రీ అధిపతి జహంగీర్ ఆలమ్ చౌద్రీ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో విద్యార్థి ఉద్యమం తర్వాత చేపట్టిన ఈ దాడులను ఆపరేషన్ డెవిల్స్ హంట్‌గా వ్యవహరిస్తున్నారు. దుష్టశక్తులను అంతం చేసేవరకు ఇది కొనసాగుతుందన్నారు. బుధ వారం షేక్ హసీనా కుటుంబ భవనాలపై కొం దరు దాడులు చేసి ధ్వంసం చేశారు. ఈ క్రమం లో బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడి చేశారు. ఈ దాడిలో భవనం పూర్తిగా దెబ్బతిని, మ్యూజియం కూడా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ మంత్రిపై దాడికి ఈ గ్యాంగ్‌లే కారణమని సమాచారం.
ఆపరేషన్ డెవిల్స్ హంట్‌ను గాజీపూర్‌లో మొదలుపెట్టి దేశం మొత్తం అమలు చేస్తామని హోం మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రజల భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తామని వెల్లడించింది. దీనికి సంబంధించిన అదనపు వివరాలను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఆదివారం వెల్లడిస్తాయని తెలిపింది.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్న బిజెపి

## కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** దేశచరిత్రలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక ఆరోపించారు. వయనాడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ బూత్ స్థాయి నాయకులను ఉద్దేశిస్తూ మాట్లాడిన సమయంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే పనిలో మన కేంద్రం ఉంది. ఇది దేశ చరిత్రలోనే తొలిసారి. ప్రస్తుతం మనం చేస్తున్న పోరాటం మన సొంత రాజకీయాల కోసం కాదు. దేశ రక్షణ కోసమని మీరు గుర్తుంచుకోవాలి అని అమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మానవ, జంతు సంఘర్షణలను గురించి ప్రస్తావించారు. ఈ సమస్య పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకుంటాను. ఈ అంశాన్ని ఇప్పటికే అనేక సార్లు లెవనెత్తా. మెరుగైన భద్రతా చర్యల కోసం నిధులు చాలా కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వాటిని రాబట్టడం చాలా కష్టంగా ఉంది అని ప్రియాంక తెలిపారు. ఇక నిధుల కేటాయింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను లేఖ రాస్తానని వెల్లడించారు.





# హమాస్ చెర నుంచి విడుదలై భార్యాపిల్లలను చూడాలని వస్తే..

**టెల్అవీవ్, ఫిబ్రవరి 9:** హమాస్ తన వద్ద ఉన్న మరో ముగ్గురు ఇజ్రాయెలీ బందీలను శనివారం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఎల్ షరాబి (52), ఒహాద్ బెన్ అమి (56), ఓర్‌లెవీ (34)లను శనివారం రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. ప్రతిగా ఇజ్రాయెల్ 183 మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టింది. కాగా హమాస్ చెరలో 491 రోజులు బందీగా చిత్రహింసలు అనుభవించిన ఎల్ షరాబి ఇన్ని రోజులకు తన కుటుంబాన్ని కలుస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. తన భార్యాపిల్లలు తనకు ఘనంగా స్వాగతం పలుకుతారని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నాడు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో తాను బందీగా మారినా తన కుటుంబం ఎక్కడో ఒకచోట సురక్షితంగా ఉండి ఉంటుందని.. తన కోసం ఎదురుచూస్తున్న వారిని వెంటనే కలిసేలా సహాయం చేయాలని ఇజ్రాయెల్ అధికారులను కోరాడు. అయితే ఆ రోజు హమాస్ దాడిలో అతడి భార్య లియాన్, కుమార్తెలు నోయా (16), యాహెల్ (13) ప్రాణాలు కోల్పోయారని తనను ప్రాణంగా ప్రేమించే వారిని ఇక ఎప్పటికీ కలవలేడనే విషయం అతడికి తెలియదు. తనతోపాటు బందీ అయిన తన సోదరుడి మరణవార్త మాత్రం అధికారులు అతడికి తెలియజేశారు. ఎల్ షరాబిను అతడి తల్లి, సోదరులకు అప్పగించారు. తన భార్యాపిల్లలను ఇంకెప్పుడూ కలవలేడనే విషయాన్ని తన సోదరుడికి ఎలా చెప్పాలని షరాబి సోదరుడు షారోన్ ఆవేదన వ్యక్తం చేశాడు.

గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్‌- హమాస్ మధ్య జరిగిన ఐదో మార్పిడి ఇది. ఒప్పందం తొలిదశలో భాగంగా హమాస్ 33 మంది బందీలను, ఇజ్రాయెల్ దాదాపు 1,800 పైగా పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టనుంది.

# కల్కాజీ నుంచి గెలుపొందిన అతిశీ డ్యాన్స్.. సిగ్గుచేటంటూ ఎద్దేవా చేసిన స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పరాజయం పాలైన విషయం తెలిసిందే. అయితే కల్కాజీ స్థానం నుంచి విజయం సాధించిన అనంతరం ఢిల్లీ సిఎం అతిశీ పార్టీ కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గామారింది. రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ దీనిపై స్పందిస్తూ ఆప్ ఘోర పరాజయం పొంది, సీనియర్ నాయకులంతా ఓడిపోతే అతిశీ తనకేమీ పట్టనట్లు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. పార్టీ అధికారాన్ని కోల్పోయి, అధినేత కేజ్రీవాల్ కుమిలిపోతుంటే భవిష్యత్తు గురించి ఆమెకు ఎలాంటి బాధాలేదని విమర్శించారు. ఇది సిగ్గు పడాల్సిన విషయమని దుయ్యబట్టారు. ఆప్ నేతల పాలనా వైఫల్యాలు, కుంభకోణాల ఆరోపణలు, యమునా నది కాలుష్యం మొదలైన వాటితో అధికార ఆమ్ ఆద్మీ ఢిల్లీ ఎన్నికల్లో పరాజయం పాలైంది. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సీనియర్ నాయకులు ఓడిపోయారు. కాగా, ఢిల్లీ సిఎం అతిశీ మాత్రం విజయం సాధించారు.

10- 02 Pg6exHMNWJQE.qxd:10- 02 Pg6exHMNWJQE.qxd 10/02/25 11:45 PM Page 1



# ఎస్సీ -2003అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం కల్పించాలి

## - పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** డీఎస్సీ -2003అభ్యర్థులకు తప్పనిసరిగా పాత పెన్షన్ విధానాన్ని అవకాశం కల్పించాలని, కృష్ణ గుంటూరు జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం కుంచనపల్లి అరవింద హైస్కూల్లో డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మోపిదేవి శివశంకరరావు అధ్యక్షతన 2003 ఉపాధ్యాయుల సమస్యపై సమావేశం జరిగింది. సుమారు 500 మందికి పైగా డీఎస్సీ 2003 అభ్యర్థులు పాల్గొన్న ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్ష్మణరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాములో పిడిఎఫ్ ఎమ్మెల్సీగా ప్రాతినిధ్య వహించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెంబర్ 57 ప్రకారం, 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ కార్యదర్శి జానకిని కలిసి 2003 అభ్యర్థుల పాత పెన్షన్ అమలు చేయాలని కోరామని అన్నారు. ఓపిఎస్ విధానం వచ్చేవరకు పోరాటంలో భాగస్వామ్యం అవుతామని, ఉద్యమాలలో సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన తెలిపారు. రేపు రాబోయే శాసనమండలి సమావేశాలలో ప్రస్తావన తెస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయం ఇన్చార్జి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, కృష్ణ గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, తదితరులు పాల్గొని ప్రసంగించారు. 11వేల మందికి పైగా పాత పెన్షన్ ఇవ్వాల్సి ఉన్న గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ, ఫోరం కన్వీనర్ ఎం గురుబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

### ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో

## 'చదువంటే మాకు ఇష్టం కార్యక్రమం'

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయం లో "చదువంటే మాకు ఇష్టం కార్యక్రమం"లో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గణితంలో మెలకువలను స్పీడ్ మ్యాథ్స్ విద్యార్థులందరూ బాగా ప్రాక్టీస్ చేసి లెక్కలను సులువుగా ఏ విధంగా చేయాలో నేర్పించుటకు గణితం లో ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు చలసాని సాంబశివరావు వివరంగా బోధించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని కే రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులందరూ నేటి కాలంలో గణితంలో ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శిస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని విద్యార్థులు అందరూ లెక్కలలో మెలుకువలు నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం

**విజయవాడ,, ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయంలో ఈ నెల 11 వ తేదీన జరుగునున్న కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశ నిర్వహణకు రాష్ట్ర సచివాలయంలో చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు అన్ని శాఖలకు చెందిన మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటు వంటి లోపాలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రొటోకాల్ ప్రకారం అందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఆయా శాఖల మంత్రులకు అందుబాటులో సంబందిత కార్యదర్శులు ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన కార్యదర్శులు వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలతో పాటు భవిష్యత్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఈ సమావేశంలో వివరించే అవకాశం ఉన్నందున సమావేశ మందిరంలోని అన్ని టీవిలు, మైక్ లు చక్కగా పనిచేసేలా చూడాలన్నారు. సమావేశ మందిరంలో ఎటు వంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరయ్యే ప్రముఖులు అందరికీ స్వాగతం పలికేలా ఫ్లెక్స్ బ్యానర్లు, సమావేశం వివరాలను తెలిపే బ్యాక్ డ్రాప్ లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా సమావేశం జరిగే మందిరాన్ని రకారకాల పూల కుండీలతో అందంగా అలంకరించాలన్నారు. సమావేశానికి సహాజరయ్యే ప్రముఖులు అందరికీ ఎక్కడ ఏ విధంగా భోజనాల ఏర్పాట్లు చేయాలి, సమావేశం జరిగే సమయంలో కాఫీ, టీ, స్నాక్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశాలపై అధికారులకు ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. సాధారణ పరిపాలనా శాఖ ప్రొటోకాల్ డైరెక్టర్ టి.మోహన్ తో పాటు ఐ.టి., ఐ పిఆర్ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖ సన్నద్ధం

## నేడు 1.12 కోట్ల మంది పిల్లలకు అల్బెండజాల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

### - మాత్రలు అందుకోని వారికి 17న మరోసారి పంపిణీ

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినం సందర్భంగా 10వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 1 నుండి 19 ఏళ్ల మధ్యవయస్సు గల చిన్నారులు, విద్యార్థులకు అల్బెండజాల్ మాత్రల పంపిణీకి సర్వం సిద్ధం చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జి. వీరపాండ్యన్ నేడొక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మాత్రల పంపిణీ కోసం ఏర్పాట్లు చేశామని ,మాత్రల్ని జిల్లా లకు ఇప్పటికే అంజేశామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అవగాహనా ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు , కరపత్రాల్ని కూడా పంపించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నారులు, విద్యార్థుల్లో 34 శాతం మేర నులిపురుగుల వ్యాప్తి ఉందని చెప్పారు. ఈ వ్యాధి నిర్మూల కోసం 400 మిల్లీ గ్రాముల చప్పరించే అల్బెండజాల్ మాత్రల్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల ద్వారా రెండేళ్లకోసారి అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.12 కోట్ల మంది చిన్నారులకు ఈ మాత్రల పంపిణీ లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అంగన్వాడీలలో నమోదు చేసుకున్న వారితో పాటు పాఠశాలలకు వెళ్ళని చిన్నారులకు కూడా ఈ మాత్రల్ని సోమవారం నాడు పంపిణీ చేయాలని నిర్ణయించామని చెప్పారు. సోమవారం నాడు మాత్రల్ని అందుకోని వారికి ఈ నెల 17వ తేదీన మాప్అప్ డే రోజున మాత్రల్ని అందజేస్తామన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అంగన్వాడీ వర్కర్లు, టీచర్లు పిల్లలకు ఈ మాత్రల్ని అందజేస్తామన్నారు. ఇందుకు అవసరమైన రవాణా, ఇతర మౌలిక వసతులఏర్పాటు, మాత్రల లభ్యత, ఐఇసి మెటీరియల్, సురక్షితమైన తాగునీటి ఏర్పాట్ల కోసం ఆరోగ్యశాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు సమన్వయంతో ఏర్పాట్లు చేశారని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు బాధ్యత వహించేలా ఆదేశాలిచ్చామని తెలిపారు. మాత్రల్ని విస్తృత స్థాయిలో పంపిణీ చేసేందుకు వీలుగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వంటి రవాణా వ్యవస్థల వద్ద ప్రత్యేక బూత్ లను ఏర్పాటు చేశామన్నారు. ఈ మాత్రల్ని తీసుకున్నాక బహిరంగ మూత్రవిసర్జన చేయకపోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్ల గురించి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు వైద్యాధికారులు, స్వతంత్ర పరిశీలకులు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారన్నారు. మాత్రల్ని వాడాక ఎవరైనా ప్రతికూల ప్రభావానికి గురైతే ఆరోగ్యకేంద్రాలు అప్రమత్తమై 108,104 వంటి అత్యవసర సేవల విభాగాలతో సిద్ధంగా వుంటాయన్నారు. చిన్నారుల సంక్షేమం, రాష్ట్ర ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యాలతో పాటు ప్రజలందరూ సహకరించాలని వీరపాండియన్ కోరారు.

## జెస్పీ తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్‌పై జనసేన రాష్ట్ర కమిటీ కీలక ఆదేశాలు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** జెస్పీ తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్‌పై జనసేన రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది.ఆయనపై వచ్చిన ఆరోపణలపై విచారణ పూర్తయ్యేంత వరకు పార్టీ కార్యకలపాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది.ఆ మేరకు జనసేన అధినేత ,డి సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ పేరిట ఆదేశాలు జారీ చేసారు. ఓ మహిళ ఆరోపణలు, వీడియోలు సంచలన రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత కొన్నిరోజులుగా కిరణ్ రాయల్ మీద మీడియాలో వస్తున్న ఆరోపణలపై పూర్తిస్థాయి పరిశీలన జరపాల్సిందిగా పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఈ మేరకు జనసేన పార్టీ కాన్ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అలాగే పార్టీ ఆదేశాలు వచ్చే వరకూ జనసేన పార్టీ కార్యక్రమాలకు కిరణ్ రాయల్‌ను దూరంగా ఉంచాలని నిర్ణయించారు. ఈ మేరకు జనసేన పార్టీ నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఈ క్రమంలోనే పార్టీ శ్రేణులకు జనసేన కీలక విజ్ఞప్తి చేసింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి పెట్టాలని.. సమాజానికి ఉపయోగం లేని వ్యక్తిగతమైన విషయాలను పక్కనబెట్టాలని జనసైనికులు, వీరమహిళలు, పార్టీ నేతలకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తనపని తాను చేస్తుందని స్పష్టం చేశారు. జనసేన తిరుపతి ఇంఛార్జిగా ఉన్న కిరణ్ రాయల్ తన వద్ద కోటి రూపాయలకు పైగా అప్పు తీసుకుని మోసం చేశారంటూ ఓ మహిళ ఇటీవల సెల్ఫీ వీడియో విడుదల చేశారు. కోటి రూపాయలకు పైగా నగదు, 25 సవర్ల బంగారం తీసుకున్నారని.. తిరిగి అడిగితే బెదిరిస్తున్నారని.. తనకు చావే దిక్కంటూ వీడియో విడుదల చేశారు. ఈ వీడియో వైరల్ కాగా.. మరుసటి రోజే కిరణ్ రాయల్‌కు సంబంధించిన ఓ ఆడియో, వీడియో కూడా వైరల్ అయ్యాయి. దీంతో కిరణ్ రాయల్ వ్యవహారం ఏపీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదే సమయంలో ఆదివారం కిరణ్ రాయల్ ఇంటిని మహిళా సంఘాలు ముట్టడించాయి. మహిళను మోసం చేసిన కిరణ్ రాయల్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశాయి.

# చిల్కూర్ బాలాజీ అర్చకుడిపై దాడి, నిందితుడి అరెస్టు

రామరాజ్యం సంస్థ పేరిట వ్యక్తులు ఇంట్లోకి వెళ్లి దౌర్జన్యం

ఉగాదిలోగా గుడిని, ఆర్థిక వనరులు, సైనికులను మాకు సమకూర్చాలంటూ బెదరింపులు

న్యాయమూర్తుల తోలు తీయడానికి వచ్చాం

మావోయిస్టులను తలపించేలా వారి డ్రెస్‌కోడ్

నేను రామునికి దాసుడిని, మీకు గుడిని అప్పగించలేను: అర్చకుడు రంగరాజన్ ఫిర్యాదు

**మొయినాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో తిరుపతిగా పేరొందిన చిల్కూర్ బాలాజి టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై గుర్తు తెలియని వ్యక్తులు రామారాజ్యా స్థాపన సంస్థ పేరుతో 20 మంది వచ్చి తాను ఇంట్లోకి వెళ్లి దాడిచేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, ప్రధాన అర్చకుడు రంగరాజన్ శుక్రవారం అతని ఇంటి పైకి వచ్చి రామరాజ్య స్థాపన సంస్థకు విరాళాలు, సైనికులను తయారుచేసి మాకు ఇవ్వాలంటు, చిల్కూర్ గుడిని మాకు అప్పజెప్పాలంటు దాడికి పాల్పడినట్లు తెలిపారు, ఈ సంఘటన పై ఆదిరవారం ప్రధాన అర్చకుడు రంగరాజన్ మొయినాబాద్ పోలీసులను ఆశ్రహించారు, వివరాల్లోకి వెలితే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రామారాజ్య స్థాపన సంస్థ నుండి వచ్చామని చెప్పి వీరరాఘవరెడ్డి తో పాటు 20 మంది ఒక్కే యూనిఫామ్ బ్లాక్ డ్రెస్‌తో మావోయిస్టులను తలపించేలా వారు ఉన్నారని వారంత రాముని భక్తులము మీతో మాట్లాడలని చెప్పడంతో ఏదైనా ప్రత్యేక పూజలు చేయాల్సి ఉందేమని వారితో మాట్లాడుతూండగానే వారు నా పై దాడిచేసి మేము చెప్పింది నీవు వినాలంటు భెదిరించినట్లు తెలిపారు,దుండగుల్లో వీరరాఘవరెడ్డి అనే వ్యక్తి అర్చకుడు రంగరాజన్‌తో మాట్లాడుతూ మేము రామారాజ్యాన్ని స్థాపించడానికి పూనుకున్నామని, దానికి నీవు మాకు సహకరించడం లేదని, నన్ను భెదిరిస్తుంటే నేను రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానాల ద్వార వెళ్తనందుకు వారు తప్పుబట్టి నా ఇంట్లోకి వచ్చి నాకు ఉగాది పండుగలోపు డెడ్‌లైన్ పెట్టారని, అప్పటిలోగా మాకు రామరాజ్య స్థాపన కోసం ఆర్థిక వనరులను, సైని కులను తయారుచేసి, గుడిలో ఉన్న వారి అర్చకుల గోత్రాలు, ఆలయాన్ని అప్పజెప్పాలంటూ బెదరించినట్లు తెలిపారు, నేను చట్టాలను న్యాయాలను అనుసరించి రామారాజ్యం స్థాపనకు కృషిచేస్తున్నానని చెప్పినప్పటికి వారు న్యాయ వ్యవస్థలో ప్రధాన న్యాయముర్తులు దొంగలు వారి తోలు తీయడానికే మేము వచ్చామని, రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థను ఎలా అనుసరిస్తావని వారి దెగ్గర బిక్షమెత్తుతావా అంటు ప్రశ్నలతో వేధించారు, మావోయిస్టులను తలపించేలా వారి డ్రెస్‌కోడ్ ఉందని, వారిని చూసి బ్రయభ్రాంతుకలు గురైయానని అన్నారు.



# రాజధాని అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## - బిజెపి అధ్యక్షురాలు, ఎంపి పురందేశ్వరి

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామని బీజేపీ ముందు నుంచి చెబుతుందని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆమె స్పందించారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా రెపరెపలాడుతోందని ఆనందం వ్యక్తం చేశారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడారు. 27 ఏళ్ల సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అధికారంలో వచ్చాం. కార్యకర్తల కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. బీజేపీకి ఘన విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా ఎన్నికలు జరిగినా బీజేపీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఏపీలో గడిచిన ఐదు సంవత్సరాలలో విధ్వంసాలు, కక్షలతో పాలనతో సాగిందని పురందేశ్వరి అన్నారు.అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామని బీజేపీ ముందు నుంచి చెబుతుందని పేర్కొన్నారు. ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా బ్రిటిష్ కాలంలో పెట్టిన వాల్తేర్ డివిజన్ పేరును విశాఖ డివిజన్‌గా మార్చమని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో రోడ్డు మరమ్మతులు, నిర్మాణాలు చేస్తున్నాం అన్నారు. కె కె లైన్, అరకు రైల్వే స్టేషన్ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని మంత్రి చెప్పారు. ఆ రైల్వేస్టేషన్‌ను వదులుకొనే పరిస్థితి లేదు. విశాఖ డివిజన్‌లో కొనసాగించే విధంగా ప్రయత్నం చేస్తాం. ఏపీలో గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, అభివృద్ధి అనే పదానికి తావులేకుండా పోయిందన్నారు. దోచుకోవడంపైనే వైసీపీ నేతలు దృష్టి సారించారని ఫైర్ అయ్యారు. కేవలం తమ జేబులు నింపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తూ వైసీపీ పాలన సాగిందని కామెంట్స్ చేశారు. రాష్ట్రప్రజలు కూటమికి అనూహ్య విజయం అందించారని తెలిపారు. రాష్ట్రంలో ఏ విధంగా మద్యం స్కాం జరిగిందో.. అదే తరహాలో ఢిల్లీలో మద్యం స్కాం జరిగిందని ఆసక్తిర కామెంట్స్ చేశారు. ఢిల్లీ ఆప్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారనన్నారు. అందరికి సమాన అవకాశాలు ఇవ్వాలనే రాజ్యాంగ స్ఫూర్తితో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు అంగీకరించడం లేదని ఆసక్తిర కామెంట్స్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే అభివృద్ధి ఏవిధంగా ఉంటుందో చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ ఒక ఉదాహరణ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాలతో నడిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. గడిచిన ఐదు ఏళ్లలో పోలవరం ప్రాజెక్ట్‌కు చిటికెడు మట్టి కూడా వేయలేదంటూ వైసీపీ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. పోలవరం నిర్మాణానికి కేంద్రం సహాయ సహకారాలు అందిస్తోందని పురందేశ్వరి తెలిపారు. గడిచిన ఐదేళ్లలో అమరావతి రాజధానిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.

# నేటి నుండి ప్రతిష్టాత్మక ఐఎ అండ్ ఎడి

## సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్-2025

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇండియన్ ఆడిట్ మరియు అకౌంట్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నేటి నుండి 13 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్-2025 పోటీలు జరగనున్నాయి. విజయవాడలోని ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ లో దక్షిణాది నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిద్యం వహిస్తోన్న జట్లు పాల్గొని తలపడనున్నాయి. తొలిసారిగా ఈ క్రీడలను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తోండటం గర్వించదగ్గ విషయం. ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంటఖకు అర్హత పొందేందుకు ఈ టోర్నమెంట్ ఉపయోగపడనుందని కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో వారి రాష్ట్రాలకు ప్రాతినద్యం వహించే అవకాశాన్ని పొందుతారు. టోర్నమెంట్లో గెలిచిన టీంకు ట్రోఫీ అందజేయబడుతుంది. టోర్నమెంట్ ప్రారంభోత్సవం 10 ఫిబ్రవరి, 2025న ఉదయం 8 గం.లకు ముగింపు వేడుకతో టోర్నమెంట్ ముగుస్తుంది. క్రీడాభిమానం ఉన్న ప్రతి ఒక్కరూ సంబంధిత మ్యాచ్ లు వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఉ.9గంలకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరియు కేరళ మధ్య తొలి మ్యాచ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు తొలి మ్యాచ్ పూర్తవుతుంది. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు నుండి 4.30 గం.ల వరకు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల మధ్య రెండవ మ్యాచ్ జరుగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జట్లు కలిసి ఒక జట్టుగానే ముందుకు వెళ్లి తొలి మ్యాచ్ లో కేరళ జట్టుతో తలపడనున్నాయి.

## గడ్డి తగల బడిన ఘటనపై వైకాంగ్రెస్‌కు నోటీసులు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిలో వైకాంగ్రెస్ పార్టీ ఆఫీసుకి ఎదురుగా ఉన్న గార్డెన్‌లో ఇటీవల గడ్డి తగలబడి మంటలు వ్యాపించిన ఘటనపై పోలీసులు నోటీసులు జారీ చేశారు. వై కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి నోటీసులు పంపిన పోలీసులు సీసీ ఫుటేజ్ ఇవ్వాలని ఆదేశించారు. జగన్ ఇంటి వద్ద మంటల ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. మంటలు ఎలా అంటుకున్నాయో తేల్చడంలో భాగంగా సీసీ ఫుటేజ్ ఇవ్వాలని చెప్పారు. వై కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకి ఎదురుగా ఉన్న గార్డెన్‌లో మంటలు ఎలా అంటుకున్నాయన్న విషయం ఓ మిస్టరీగా మారింది. ఎవరైనా కావాలనే ఈ పని చేశారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీసీటీవీ ఫుటేజీలు ఇవ్వాలని వైసీపీ ఆఫీసును పోలీసులు కోరితే దీనిపై ఇంకా స్పందన రాలేదని తెలుస్తోంది. జగన్ నివాసానికి పక్కనే వై కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఉంటుంది. దానికి ఎదురుగానే గార్డెన్ ఉంటుంది. ఫిబ్రవరి 5న గడ్డి తగలబడి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో వై కాంగ్రెస్ పార్టీ నేతలు దీనిపై విమర్శలు చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా జగన్మోహన్ రెడ్డి ఇల్లు, ఆఫీసు వద్ద భద్రత కల్పించాలని అన్నారు. అక్కడ మంటలు చెలరేగడానికి కారకులెవరో గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వై కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగనారాయణమూర్తి అన్నారు. ఈ మేరకు ఆయన తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు.

# ఇంద్రకీలాద్రిలో 12న గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** :మాఘశుద్ధ పౌర్ణమి పర్వదినాన గిరి ప్రదక్షణను నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.55 గంటలకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమవుతుందని భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ దుర్గమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఇఓ తెలిపారు.



క్యూలైన్లలో తరలివస్తున్న భక్తజనం

**- దుర్గమ్మ ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ:** దుర్గమ్మ దర్శనానికి ఆదివారం భక్తులు విశేషంగా తరలివచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కె రామచంద్రమోహన్ చర్యలు తీసుకున్నారు.

# మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రులు ముందుకు రావాలి

## - వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్



**విజయవాడ, ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రులకు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు. పేద,మధ్యతరగతి వర్గాలకు వైద్యసేవలను కార్పోరేట్ వైద్యశాలలు అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు రూ. 25 లక్షల మేర వైద్య సహాయాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. వైద్యానికి 6.5 శాతం బడ్జెట్‌లో నిధుల పెంచి రూ.18,500 కోట్లు కేటాయించారన్నారు. వైద్యానికి 12 శాతం నిధులను బడ్జెట్‌లో కేంద్రం పెంచిందని వివరించారు. ఆదివారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ మీడియా మాట్లడుతూ.. క్యాన్సర్ నివారణకు 4 కోట్ల మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. ప్రభుత్వాసుపత్రులలో అందుతున్నా యన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించాలన్నారు. క్యాన్సర్ పరీక్షలు.. తొలి దశలోనే చేసుకోవాలని మహిళలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. క్యాన్సర్‌ను 63 శాతం నివా రణ చేయ వచ్చని చెప్పారు .గుండె జబ్బు లకు రూ. 45 వేల విలువైన ఇంజక్షన్‌ను రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం ఉచితంగా అందించే ఏర్పాటు చేస్తుం దని ఆయన స్పష్టం చేశారు. ఇక కంటి జబ్బు లున్న విద్యా ర్థులకు ఉచిత కంటి పరీక్షలు ప్రభుత్వ వైద్య లు నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం క్యాన్సర్ డేకేర్ సెంటర్లు విస్తృతంగా అందు బాటులోకి తీసుకుని వస్తోందన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సంబంధించి ఇంటింటికి ఆరోగ్య కార్యకర్తలు వచ్చే విధంగా చర్యలు తీసుకునా న్నమన్నారు. రాష్ట్రంలో క్షేత్ర స్థాయి నుంచి వైద్యసేవలను మెరుగుపర్చినట్లు తెలిపారు.

# స్నేహితురాలిపై అత్యాచారం

## మిత్రులతో కలిసి వేధింపులు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** స్నేహం అనే పదానికి కళంకం తెచ్చారా యువకులు. ఒక యువకుడు తన స్నేహితురాలిని సరదా ఉంటూ, అదను చేసి అఘాయిత్యానికి పాల్పడ్డాడు.ఆపై ఆమె నగ్న చిత్రాలు తీసాడు.అవి తన స్నేహితులకు చరవాణిలో పంపించాడు.వారితో కలిసి ఆమెను బెదిరించి లైంగికంగా వేధించేందుకు ప్రయత్నించాడు. ఈ దారుణమైన సంఘటన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల పరిధిలో జరిగింది,కంచికచర్ల సమీపంలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్న ఒక విద్యార్థిని సమీపంలోని పరిటాలలో తోటి విద్యార్థినులతో కలిసి ఉంటుంది. పరిటాల గ్రామానికి చెందిన గాలి సైదా అనే యువకుడితో స్నేహం ఏర్పడింది. కొద్ది రోజులుకు వీరిద్దరూ మరింత దగ్గరయ్యారు. స్నేహాన్ని ఆసరాగా తీసుకున్న సైదా విద్యార్థినికి మాటలతో భ్రమల్లో పెట్టాడు.తన గదికి తీసుకుని వెళ్ళాడు. అక్కడ ఆమె వద్దంటున్నా బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో విద్యార్థినిని నగ్నంగా ఫొటోలు కూడా తీశాడు. విద్యార్థిని నగ్న ఫొటోలు తన వద్ద పెట్టుకున్న సైదా తనను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. ఆ ఫొటోలను తన ఫ్రెండ్స్‌కి కూడా పంపించాడు.,వారు కూడా విద్యార్థినిని బ్లాక్‌మెయిల్ చేశారు.తమకు లోబడాలని బెదిరించారు. వేధింపులు భరించలేని యువత పోలీసులను ఆశ్రయించడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పారిశ్రామికవేత్త జనార్ధనరావు దారుణ హత్య

## తాతను 73సార్లు కత్తితో పొడిచిన మనవడు! ఆస్తి తగాదాలే కారణం

**హైదరాబాద్ (పం జాగుట్ట) ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆస్తి తగాదాల నేపథ్యంలో ప్ర ముఖ పారిశ్రామిక వేత్త వెల్జాన్ గ్రూపు సంస్థల అధినేత వెల మాటి చంద్రశేఖ ర(వీసీ) జనార్దన రావు (86)తన మనవడి చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. నగరంలోని సోమాజీగూడాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడిని పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేసారు. పంజాగుట్ట పోలీసుల కథనం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు ప్రాం తానికి చెందిన జనార్దన్‌రావు కొన్నేళ్లుగా సోమాజీగూడాలో నివాసం ఉంటు న్నారు. ఇటీవల తన పెద్దకుమార్తె కుమారుడైన శ్రీకృష్ణను వెల్జాన్ కంపెనీకి డైరక్టర్‌గా నియమించారు. మరో కుమార్తె సరోజినీదేవి కుమారుడైన కిలారు కీర్తితేజ (29)పేరిట రూ 4 కోట్ల షేర్లను బదలీ చేసారు. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఆస్తుల కోసం గొడవలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి సరోజినీదేవి తన కుమారుడైన కీర్తితేజతో కలిసి తండ్రి ఇంటికి వచ్చారు. ఆస్తి పంపకాల విషయంలో తాతతో కీర్తితేజ వాగ్వివాదానికి దిగాడు. తండ్రికి టీ తెచ్చేందుకు సరోజనీదేవి ఇంట్లోకి వెళ్లింది. ఇదే అదునుగా భావించిన కీర్తితేజ తన వెంట తెచ్చుకున్న కత్తితో 73 సార్లు తాత వి.సి.జనార్దనరావును పొడిచాడు. అరుపులు, కేకలు విన్న సరోజనీదేవి పరుగున వచ్చి కుమారుడిని వారించబోయారు. ఆమెపైనా దాడిచేసి కత్తితో నాలుగు చోట్ల పొడిచాడు. అక్కడే ఉన్న వాచ్‌మన్ వీరబాబు వచ్చేందుకు ప్రయత్నించగా దగ్గరకు రావొ ద్దంటూ కీర్తితేజ అతన్ని వారించాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం నిందితుడిని పంజాగుట్టలో అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.సరోజనీదేవి జూబ్లీ హిల్స్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. జనార్దనరావు మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి అనంతరం ఏలూరుకు తరలించారు. పోలీసులు కీర్తితేజ డ్రగ్స్‌కు బానిసయ్యాడనే అనుమానాలను వ్యక్తం చేసారు. జనార్దనరావు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి పలు దఫాలుగా రూ 40కోట్లు, తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ. 40 కోట్ల విరాళాలు ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లోని పలు స్వచ్ఛంద సంస్థలకు కూడా వి.సి.జనార్దనరావు విరాళాలు అందజేసారు.

10-2pg7exHMNWJQE.qxd:10-2pg7exHMNWJQE.qxd 10/02/25 11:42 PM Page 1



# హెచ్‌సిటీ ప్రాజెక్టు పనులు ప్రయోజనం కలిగేలా తీర్చిదిద్దాలి

## పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం దానకిషోర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** హెచ్‌సిటి కింద చేపట్టిన ప్రతి ప్రాజెక్టును ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసేలా, ప్రజలకు అధిక ప్రయోజనం, సౌకర్యం కలిగేలా తీర్చిదిద్దాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దానకిషోర్ జిహెచ్‌ఎంసి అధికారులకు సూచించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ప్రాజెక్ట్ (హెచ్ సిటీ) పనులపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ ఇలంబర్తి, అదనపు కమిషనర్‌లు, జోనల్ కమిషనర్‌లు, ఎస్‌ఈ, ఈఈ, సిటి ప్లానర్‌లతో ఆదివారం సచివాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. హెచ్‌సిటీ ప్రాజెక్టుతో హైదరాబాద్ నగరానికి ప్రధాన సమస్యగా మారిన రహదారులను పెద్ద ఎత్తున ప్రభుత్వం బాగుచేస్తుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలను తీర్చడం, వరద ముంపును తప్పించేలా నగరం నలుమూలలా పైవంతెనలు, అండర్ పాస్‌లు, ఆర్‌యుబి, ఆర్‌ఓబిలను రూ. 7,300 కోట్ల రూపాయలతో 50 పనులను హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మూ డు దశల్లో నిర్మిస్తుందన్నారు. మొదటి విడతలో 2100 కోట్లతో పనులు చేపట్టిందన్నారు.

ఈ పనులపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర సమీక్ష నిర్వహించిన తర్వాత పలు కీలక సూచనలు చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్టులో చేపట్టిన పనులు ప్రజలకు సౌకర్యవంతంగా, అధిక ప్రయోజనకరంగా ఉండాలన్నారు.

సిఎం ఆలోచనలు, ఆదేశాలకు అనుగుణంగా జిహెచ్‌ఎంసి కమిషనర్, అదనపు కమిషనర్‌లు, జోనల్ కమిషనర్‌లు, ఎస్‌ఈ, ఈఈ, సిటి ప్లానర్‌లు బృందాలుగా ఏర్పడి గ్రేటర్ హైదరాబాద్‌లో చేపట్టిన హెచ్ సిటి ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ఫ్లై ఓవర్‌లు, రోడ్డు విస్తరణ,అభివృద్ధి సహా అన్ని పనులను క్షేత్ర స్థాయిలో పర్యటించి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. ఒక్కో జోన్‌కు అదనపు కమిషనర్ గానీ జోనల్ కమిషనర్ నేతృత్వంలో క్షేత్ర పరిశీలన జరగాలన్నారు. హెచ్ సిటి ప్రాజెక్టు కింద చేపట్టిన ప్రతి ప్రాజెక్టు ప్రజలకు మరింత అధిక ప్రయోజనకరంగా మార్చేందుకు, ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసేందుకు ఏమైనా మార్పులు, చేర్పులు చేయాల్సి ఉంటే సలహాలు, సూచనలు లిఖిత పూర్వకంగా వెంటనే అందజేయాలని అధికారులకు ముఖ్య కార్యదర్శి అధికారులను ఆదేశించారు.



# వైభవంగా కాళేశ్వర మహాకుంభాభిషేక మహోత్సవం

### పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్

### వీక్షించి తరించిన భక్తజనం.. శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాంగణం

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** దక్షిణకాశిగా పేరుగాంచిన కాళేశ్వరముక్తేశ్వరస్వామి ఆలయంలో మహాకుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం ఆదివారం ఘనంగా జరిగింది. 42 సంవత్సరాల తర్వాత మహా కుంభాభిషేక మహాక్రతువుకు ఈ ఆలయం వేదికయింది. గంగా యమునా సరస్వతి సంగమైన ప్రయాగరాజ్‌లో మహాకుంభమేళా జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరంలో త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవి ష్కృతమైంది. ఆదివారం ఉదయం 10:42 సుముహూర్తాన మహా కుంభాభిషేక ఘట్టానికి రుత్వికులు శ్రీకారంచుట్టారు. 7 నుండి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగిన క్రతువులో 3వరోజు కుంభాభిషేక మహోత్సవ ఘట్టంలో భాగంగా విశేష పూజలు చేశారు. శతచండీ పారా యణం, సహస్రఘటాభిషేకం తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామివారికి సహస్ర ఘటాలతో విశేషఅభిషేకాన్ని ఘనంగా జరిపారు. ఉదయం 10 గంటల 42 నిమిషాలకు వేదపండితులు మంత్రోచ్చారణ మధ్య శృంగేరి పీఠం తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతిచే కుంభాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ముందుగా ఆలయఅర్చకులు పూర్ణకుంభస్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆల యంలో విశేషపూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగు ఏర్పాట్లు చేపట్టారు.

# పాఠశాల నుంచి ఆలస్యంగా వచ్చాడని తీవ్రంగా కొట్టిన తండ్రి

### ఆపస్మారకస్థితిలోకి వెళ్లిన కొడుకు మృతి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పాఠశాల నుంచి ఆలస్యంగా ఇంటికి వచ్చాడన్న అక్కసుతో కొడుకును కన్న తండ్రి చావ బాదిన సంఘటన చౌటుప్పల్ మండలం ఆరెగూడెంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఆరెగూడెంకు చెందిన కట్ట సైదులు కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని బంగారిగడ్డ ప్రాంతంలో ఇంటి నిర్మాణం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి భార్య నాగమణితో పాటు ముగ్గురు కుమారులు కలరు. చిన్న కుమారుడు కట్ట భానుప్రసాద్(14) స్థానిక అన్నా మెమోరియల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం పాఠశాల వార్షికోత్సవం కావడంతో ఇంటికి ఆలస్యంగా వచ్చాడు. అప్పటికే వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తండ్రి సైదులు మద్యం మత్తులో తూలియాడుతూ ఆలస్యంగా వచ్చాడని కొడుకుని చావ బాదాడు. దెబ్బలను భరించలేక బయటికి వెళ్లిపోయిన కుమారుడు కొద్ది సేపటి తర్వాత తండ్రి కోపం తగ్గిందని తిరిగి ఇంటికి వచ్చాడు. తిరిగి మళ్లీ కొట్టడంతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది గమనించి వెంటనే చికిత్స నిమిత్తం చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆసత్రిలో ఉన్న వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఆరెగూడెంకు తరలించారు. అదే రాత్రి అంత్యక్రియలను నిర్వహించేందుకు స్మాశాన వాటికకు వెళ్లిన తర్వాత విషయం తెలుసుకున్న పోలీసులు అంత్యక్రియలను ఆడ్డుకున్నారు. తండ్రి కొట్టడంతోనే భానుప్రసాద్ మృతి చెందాడని సామాజిక మాధ్యవాల ద్వారా తెలుసుకున్న పోలీసులు చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ గ్రామస్తులు, కుటుంబ సభ్యులను ఒప్పంచి పోస్టుమార్టంకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనికావేశంతో తండ్రి కొట్టడంతోనే చేతికి అందివచ్చిన కొడుకు మృతి చెందాడన్న విషయం ఆరెగూడెంలో దావహానంలా వ్యాపించడంతో తండోపతండాలుగా ప్రజలు మృతుని నివాసానికి చేరుకున్నారు. మృతుని తల్లి రోధనలను చూసి ప్రతి ఒక్కరు కన్నీళ్ల పర్యాంతమయ్యారు. పోస్టుమార్టం అనతంరం ఆదివారం ఆరెగూడెం గ్రామంలో అశ్రునయనాల మధ్య భానుప్రసాద్ అంత్యక్రియలు ముగిశాయి. కాగా మృతుని తల్లి నాగమణి ఫిర్యాదే మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు

# పాత ఎంపిడిఓ కార్యాలయంలో అగ్నిప్రమాదం

### మంటల్లో దగ్ధమైన పాతదస్త్రాలు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయం (ఒకప్పటి బ్లాక్ కార్యాలయం)లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం వేళ నిప్పు అంటుకొని పాత భవనం లోపలి నుండి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడాన్ని అటుగా వెళ్ళిన స్థానికులు గమనించి పోలీసులకు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఎస్ఐ కె.శ్రీనివాస్ సమాచారంతో అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే మంటలను అర్పివేసి మరింత నష్టం జరగకుండా మంటలను ఆర్పి నివారించారు. మంటలు పూర్తిస్థాయిలో ఆర్పి క్రమంలో కాలి బూడిదైన శవం కనిపించడంతో భయాందోళన గురై తిరిగి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మంటల్లో కాలి బూడిదైన శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన షార్ట్ సర్క్యూట్‌తో లేక ప్రమాదవశాత్తు జరిగిందా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సుదీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# షరతుల్లేకుండా కంది పంటను కొనుగోలుచేసి మద్దతు ధరకు అందించాలి

### సన్నవడ్ల బకాయి బోనస్ డబ్బులు రూ. 432 కోట్లు చెల్లించాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయం లో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట చేత గానీ అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి రాగానే తుంగలో తొక్కుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్న వడ్లకు 48 గంటల్లో రూ.500 బోనస్ డబ్బులు చెల్లిస్తామని చెప్పి 48 రోజులైనా రైతుల ఖాతాలతో జమ చేయలేదన్నారు. సన్న వడ్లు అమ్ముకున్న రైతులకు రూ.432 కోట్ల బోనస్ డబ్బులు ప్రభుత్వం బకాయి పడిందన్నారు. సన్న వడ్ల బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు తెలిపారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చీటికి మాటికి బిఆర్‌ఎస్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని చేతల్లో మాత్రం ఉత్తమ్‌కుమారెడ్డి మాటలు ఉత్తర కుమార ప్రగల్భాలుగానే మిగిలి పోతున్నాయన్నారు. బి ఆర్‌ఎస్ పాలనలో ఏనాడు రైతులను ఇబ్బం దులకు గురిచేయలేదని కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ శఠగోపం పెడుతున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ సర్కారు మాటల కోతల సర్కార్‌గా మారిందన్నారు. కంది రైతుల నుంచి 3 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. కంది పంటకు రూ.400 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. కంది పంటను ఎకరాకు మూడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.కంది పంట రైతులపై ఎందుకు పగ బట్టారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కోతలు, షరతులు లేకుండా వెంటనే కంది రైతుల నుంచి పూర్తిస్థాయిలో కంది పంట కొనుగోలు చేసి రూ.7550 మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. సన్ ఫ్లవర్ సైతం కొనుగోలు చేయడానికి నేటికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సన్‌ఫ్లవర్‌కు రూ.7280 మద్దతు ధర చెల్లించాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నవంబరు 30న మహబూబ్‌నగర్‌లో చెక్కు ఇస్తే ఇప్పటికి చెక్కు చెల్లని పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ పార్టీ తాను తవ్వుకున్న బావిలో తానే సమాధి అవుతుందన్నారు. రైతులను, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో గాలిలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిఆర్‌ఎస్ హయాంలో జగమంత పాలన అందిస్తే కాంగ్రెస్ హయాంలో సగమంత పాలన అందుతుందన్నారు. సమావేశంలోఎమ్మెల్సీ డా॥యాదవరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు గుండు భూపేష్, మనోహర్‌రావు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, పూజల చిన్నా తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి

### మోడీ నేతృత్వంలో స్థిరమైన, ఆర్థిక వ్యవస్థతో ముందుకెళ్తోన్న దేశం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా దీపక్ బాధ్యతల స్వీకరణలో పాల్గొన్న కేంద్రమంత్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న సర్కారు స్థిరమైన ఆర్థిక వ్యవస్థతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా లంకల దీపక్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలను విభజించి, అనేక రకాలుగా మోసపూరిత హామీలిచ్చి మభ్యపెట్టి, చివరకు లిక్కర్ కుంభకోణానికి పాల్పడ్డ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ఓడించి పాతరేశార న్నారు. దేశంలో వరుసగా అనేక రాష్ట్రాల్లో బిజెపి విజయదుందుభి మోగిస్తోందన్నారు. ఉత్తరప్రదేశ్ లో రెండోసారి, మధ్యప్రదేశ్‌లో మూడోసారి, గు జారాత్‌లో ఆరో సారి, గోవా లో మూడోసారి అధి కారంలోకి వచ్చా మన్నారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించింది, కాషాయ జెండా రెపరెపలాడించేలా నరేంద్ర మోడీ పాలన అందిస్తున్నారన్నారు. మన పక్కనున్న దేశాలు పాకిస్తాన్, బంగ్లదేశ్‌తో పాటు అమెరికా, యూకే, శ్రీలంక వంటి దేశాల్లో ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ ఐదో స్థానంలో ఉందన్నారు. ప్రపంచంలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం మన దేశ ప్రధాని నరేంద్ర మోడీని అభ్యర్థిస్తున్నారి అన్నారు. ఇటీవల హర్యానాలో, నిన్న ఢిల్లీలో భారతీయ జనతాపార్టీని గెలిపించారు. మన దేశ ప్రధాని నరేంద్రమోడిపై విశ్వాసంతో బిజెపిని ఆదరిస్తున్నారు. ఇక మిగిలింది మన తెలంగాణ రాష్ట్రం అన్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కారు రావాలన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజ లకు అనేక రకాల హామిలిచ్చి, ఏ ఒక్క హామీని నెవరేర్చకుండా వైఫల్యం చెందిం దన్నారు. వచ్చే శాసనసభ ఎన్ని కలకు ముందు మనమంతా సిద్ధంగా ఉండాలి. దానికంటే ముందు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలుంటాయి. ఈ ఎన్నికల్లో అహంకారపూరిత మజ్లిస్ పార్టీ కోరలు పీకి కాషాయ జెండా ఎగురవేయాలన్నారు. ఈసారి జిహెచ్‌ఎంసిలో వందకు వందసీట్లు గెలిపించుకునేలా బిజెపి శ్రేణులు కృషిచేయాలన్నారు. బిజెపిలో ప్రస్తుతం సంస్థాగత పర్వం కొనసాగుతుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో లంకల దీపక్ బాధ్యతలు స్వీకరించారని, దీపక్ నేతృత్వంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో బిజెపిని ముందుకు తీసుకెళ్లాలని, అందుకు అందరు సహకరించాలని కోరుతున్నానన్నారు.

# సంగీత, సాహిత్యాలకు సొబగులద్దిన రమణాచారి, రామాచారి

### మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల మాజీ గవర్నర్ సిహెచ్.విద్యాసాగర్‌రావు

### కె.రామాచారికి వంశీ-కె.వి.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు ప్రదానం



రామాచారికి వంశీ-కె.వి.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు ప్రదానం చేస్తున్న విద్యాసాగర్‌రావు, రమణాచారి, గోపి, వంశీరామరాజు, కృష్ణయ్య తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** తెలుగు భాష, సంగీత, సాహిత్యాల సొగబులద్దిన 73 వసంతాలు పూర్తిచేసుకున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, సంగీత గురువు డా. కె.రామాచారిలు అయితే ఒకరు సువర్ణాన్ని పూస్తే మరొకరు సుగంధాన్ని పూసి తెలుగు భాష, సంస్కృతిని రక్షిస్తున్నారని మహారాష్ట్ర, తమిళ నాడు రాష్ట్రాల మాజీ గవర్నరు సిహెచ్ .విద్యా సాగర్‌రావు అన్నారు. సంగీతమంటే పాటలు, డాన్స్‌లనే ఆలోచనలు సరికాదని, సంగీతంలో ఉన్న శక్తి ఈ వేదికపై ఎంతోమంది పిల్లలు పాడుతూంటే వారి జీవితంతో నిగ్రహశక్తిని నేర్పించిన సంగీతం, సంగీతాన్ని నేర్పించిన గురు రామాచారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రమణాచారి ఐఎఎస్ అధికారిగా పరిపాలనా దక్షతతోపాటు అన్ని రంగాల్లోని వారిని ఆదు కొని వివిధరంగాల్లో విప్లవాత్మక విధానాలను బైటకుతీసి, అమలు చేసి ఆలోచింపజేసి స్ఫూర్తిగా నిలిచార న్నారు. ఐఎఎస్ చాలా ప్రధానమైన బాధ్యతని, అందరూ రమణాచారి కార్యదీక్ష, దక్షతను స్ఫూర్తి తీసుకొని మెలగాలని నేటి ఐఎఎస్ అధికారులకు సూచించారు. తెలుగుభాష తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న కమ్మటిభాషని, తెలుగును రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ నెల 21న అంతర్జాతీయ తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకోవాలని యునెస్కో ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యు కేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ శిరోమణి డా. వంశీ రామరాజు నేతృత్వంలో ఆచార్య ఎన్.గోపి సభాధ్యక్షతన జరిగిన డా. కె.వి. రమణాచారి 73వ జన్మదినోత్సవాలకు కె.విద్యాసాగర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై విశిష్ట అతిథి కిమ్స్ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, గౌరవ అతిథులు దైవజ్ఞశర్మ, రేలంగి నరసింహారావు తదితరులతో కలిసి ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు, స్వరకర్త డా. కొమాండూరి రామాచారిని ఘనంగా సత్కరించి వంశీ- కె.వి. రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డును ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు.

# బిసి రిజర్వేషన్ల నివేదికపై కసరత్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల్లో బీసీలకు ఏ మేరకు రిజర్వేషన్లు కల్పించాలనే అంశంపై కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు దీనికి సంబంధించిన తుది నివేదికను రూపొందించే పనిలో డెడికేటెడ్ బీసీ కమిషన్ నిమగ్నమైంది. కోర్టు తీర్పునకు లోబడి రిజర్వేషన్ల సీలింగ్‌లో మార్పు లేకుండా ఈ కమిషన్ సిఫారసు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నివేదికను ఈ నెల 10 లేక 11వ తేదీల్లో కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగానే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి టికెట్లను కేటాయింపులు జరపనుండటంతో కమిషన్ నివేదికకు ప్రాధాన్యత సంతరించుకుంది. నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థలకు సంబంధించిన రిజర్వేషన్లను ఖరారు చేయనుంది.




నిరసన కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

# అక్రమ వలసదారుల పేరిట సంకెళ్లేసి అవమానించిన ట్రంప్ వైఖరిని ఖండించండి

### ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో సిపిఎం నిరసన

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** భారతీయ వలసదారుల పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న అమానుష వైఖరిని ఖండి స్తూ ఆదివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సిపిఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్‌సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం జాతీయ నాయకుడు బి.వెంకట్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న వైఖరి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని, అక్రమ వలసదారుల పేరుతో భారతీయుల కాళ్లకు, చేతులకు సంకెళ్లు వేసి సైనిక విమానంలో 104 మందిని కుక్కి పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు పంపించారని అన్నారు. భారతీయుల పట్ల వ్యవహరించిన వైఖరి యుద్ధ ఖైదీల పట్ల కూడా ఉండదని అన్నారు. ఈ విషయమై ప్రధానమంత్రి నరేంద్రమోడీ కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి జలియన్ వాలాబాగ్‌లో అనేక మంది అమరులైన పోరాటాల గడ్డ పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో విదేశీ (అమెరికా) సైనిక విమానం దిగడం భారత సార్వభౌమత్వానికి మాయనిమచ్చ అన్నారు. ఐదు కోట్ల మంది జనాభా ఉన్న కొలంబియా, అమెరికా పక్కనే ఉన్న మెక్సికో, ఇతర చిన్నదేశాలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరిని వ్యతిరేకించాయని అన్నారు. కనీసం ఆదేశాలకున్న ధైర్యం మన భారత ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఎందుకు లేదని ప్రశ్నించారు.

# కేంద్రం ఇచ్చే ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకోం

### కాంగ్రెస్‌కు మిగిలింది గాడిద గుడ్డే

### మీడియా సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గాడిద గుడ్డు నెత్తిన పెట్టుకొని ఊరేగిన రేవంత్‌కు అదే రిటర్న్‌గిఫ్ట్ వచ్చిందని ఎంపీ డీకే అరుణ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మీద ప్రజలకు నమ్మకం పోయిందని, అందుకే మొన్న మహారాష్ట్రలో, నిన్న ఢిల్లీలో ఓటర్లు గాడిద గుడ్డే ఇచ్చారని చెప్పారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఓటమిపై మహ బూబ్‌నగర్ బీజేపీ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అభి వృద్ధిని అటకెక్కించిన ఆప్‌ను ఢిల్లీ ప్రజలు ఊడ్చేశారని, ఏ చీపురు గుర్తుతో ఆప్ అధికారం లోకి వచ్చారో అదే చీపురు గుర్తుతోనే ఊడ్చేశారని చెప్పారు. ఢిల్లీలో బీజేపీది చరిత్రాత్మక విజయ మని ఆమె పేర్కొన్నారు. మోదీ అభివృద్ధి గ్యారంటీకి ఢిల్లీ ప్రజలు ఓటు వేశారని చెప్పారు. కాంగ్రెస్‌ను ఇక నమ్మే పరిస్థితి లేదని, ప్రజల్లో పూర్తి విశ్వాసాన్ని కోల్పో యిందన్నారు. పిఎం ఆవాస్ యోజన నిధులతో నిర్మించే వాటికి ఇందిరమ్మ ఇళ్లు అని పేరు పెడితే ఊరుకోమని, చిత్తశుద్ధి ఉంటే ఇందిరమ్మ ఇళ్లు వేరే కట్టించాలని, లేదా పేరు మార్చాలని ఎంపి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తేనే ప్రజలకు పథకాలు, హామీలు అమలవుతాయని పేర్కొన్నారు. ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్‌కు సీఎం రేవంత్‌రెడ్డికి కేజ్రీవాల్ గతే పడుతుం దన్నారు. అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చేదిగా కేంద్రం బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు. రూ.12 లక్షలు లోపు ఆదాయం ఉన్నవారికి టాక్స్ మినహాయింపు ఇవ్వడం శుభపరిణామన్నారు.

# ఆరు నెలల్లో 200 మందికిపైగా నక్సలైట్ల హతం

### తెలంగాణ సరిహద్దుల్లో నిరంతర కూంబింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టుల ఏరివేతకు నడుం బిగించిన పోలీసు బలగాలకు నక్సల్స్ ఖిల్లా బూజ్‌మడ్‌కు సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన పారామిలటరీ బేస్ క్యాంప్‌లు పోలీసుల ఆపరేషన్‌కు సహకరిస్తున్నాయి. ఈ బేస్ క్యాంప్‌ల వల్లే గడచిన ఆరు నెలల వ్యవధిలో ఛత్తీస్‌ఘడ్‌లో 200 మందికి పైగా నక్సలైట్లు ఎదురు కాల్పుల్లో చని పోవడం గమనార్హం. ఇదే సమయంలో మావోయిస్టులకు సంబంధించి పెద్దఎత్తున ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని పోలీసులు జప్తు చేయడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై వరుసగా దాడులు చేస్తున్న పోలీసులకు అటవీ ప్రాంతాలలో పదికి పైగా వున్న బేస్ క్యాంపులు సహాయకారిగా వున్నాయి. సాధారణం గా బేస్ క్యాంపులు లేని రోజుల్లో పోలీసులు జిల్లా కేంద్రం నుంచి ఆపరేషన్ చేబట్టి తిరిగి జిల్లా కేంద్రానికే చేరుకోవాల్సి వచ్చేది. మార్గమధ్యన నక్సలైట్లతో ఎదురుకాల్పులు జరిగి ఎవరైనా గాయపడితే జిల్లా కేంద్రం నుంచి సహాయ సిబ్బంది వచ్చే వరకు ఎదురుచూడాల్సి వచ్చేది. ఈ క్రమంలో కొన్నిసార్లు పోలీసుల తరఫున భారీ నష్టం వాటిల్లిన ఉదంతాలూ వున్నాయి. అయితే బేస్ క్యాంపులు ఏర్పాటయ్యాక పరిస్థితులు పూర్తిగా మారి పోయాయి. బేస్ క్యాంపుల్లో నక్సల్స్ ఆపరేషన్‌కు వెళ్లే పోలీసులకు అన్ని మౌలిక వసతులు వుంటాయి. ఆయుధాలు, మందుగుండు సామాగ్రితో పాటు వైద్యసేవలందించేందుకు పారా మెడికల్ సిబ్బంది, అత్యవసర సేవలకు అంబులెన్స్‌లు, ఇంకా అవసరం అను కుంటే నిమిషాల్లో వచ్చే హెలికాప్టర్లు అందుబాటులో వుంటాయి. ఇటీవల కాలంలో ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్, దంతేవాడ, సుకుమా జిల్లా అటవీ ప్రాంతాలలో జరిగిన పలు ఎన్ కౌంటర్‌లో పదుల సంఖ్యలో మావోయిస్టులు మరణించడం తెలిసిందే. మావోయిస్టులకు కీలకంగా వున్న అబూజ్‌మడ్‌కు భద్రతా బలగాలు చేరువలో వచ్చారనడానికి ఇవన్నీ సంకేతాలుగా నిలిచాయి. ఈ క్రమంలోనే అబూజ్‌మడ్‌కు అత్యంత సమీపంలో గల దుబ్బకొంట, నంబి ప్రాంతాలలో బేస్ క్యాంప్‌లను ఏర్పాటు చేయడం ద్వా రా దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు సులభంగా వెళ్లేందుకు మార్గం సుగమం చేశారు. ఇప్పటికే వందల సంఖ్యలో సిఆం ఆర్పిఎఫ్ బలగాలు ఆయుధాలు, మందు గుండు సామాగ్రితో అక్కడ మకాంవేసి నక్సల్స్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రస్తుతం 31 సాధారణ సిఆర్‌పిఎఫ్ బెటాలియన్లతో పాటు మరో బస్తర్ బెటాలియన్, ఆరు కోబ్రా బెటాలియన్ల సిబ్బంది మావోయిస్టుల ఏరివేతలో పాలుపంచుకుంటున్నాయి. అంటే సమారు 40 వేల మంది పారా మిలటరీ బలగాలు ఈ రాష్ట్రంలో మావోయిస్టుల ఏరివేతలో వున్నారు. . ఛత్తీస్‌ఘడ్‌లోని సుక్మా, బీజాపూర్, కంకేర్, నారాయణ్‌పూర్, బస్తర్ ప్రాంతాలు మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలు. మావోయిస్టుల ఖిల్లా అబూజ్‌మడ్ ఇక్కడే వుంది. దట్టమైన కీకారణ్యం జనజీవనం పెద్దగా లేని ఈ ప్రాంతంలో కొన్ని గిరిజన తెగలకు చె ందిన వారు మాత్రమే జీవిస్తారు. ఈ ప్రాంతంలో మావోయిస్టులు దశాబ్దాలుగా స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో చాలా కాలం పాటు త మ కార్యకలాపాలు సాగించారు. త్వరలో మరికొన్ని బేస్ క్యాంప్‌లు ఏర్పాటుకానున్నాయని సమాచారం. దీని వల్ల మావోయిస్టులను కట్టడి చేసేందుకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర పోలీసులకు మరింత సులభతరం అవుతుంది. మరోవైపు ఛత్తీస్‌ఘఢ్ నుంచి తెలంగాణలోకి నక్సలైట్లు రాకుం డా ఇక్కడి పోలీసులు సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేశారు.

10-2pg10exB.qxd:10-2pg10exB.qxd 01/01/01 7:59 AM Page 1



# ఛాంపియన్స్ ట్రోఫీ.. స్క్వాడ్‌లకు టెర్రర్


బుమ్రా


జామీ స్మిత్



లాకీ ఫెర్గూసన్


పాట్ కమ్మిన్స్

## గాయాల బారిన ప్లేయర్స్

## పలువురు స్టార్లు దూరం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ-2025 దగ్గర పడుతున్న కొద్దీ వివిధ జట్లు భయాలతో ఠారెత్తుతున్నాయి. ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్న చాలా మంది ఆటగాళ్లపై సస్పెన్స్ నెలకొంది. ప్రధానంగా గాయాల పాలైన పలువురు స్టార్లు ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే అవకాశాలు ఉత్పన్నమయ్యాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ముందు చాలా మంది ఆటగాళ్లు గాయాల కారణంగా ఆటకు దూరంగా ఉన్నారు. 2025 సంవత్సరంలో క్రికెట్ ప్రపంచంలో మొట్టమొదటి, అతిపెద్ద టోర్నమెంట్ ఛాంపియన్స్ ట్రోఫీ అవుతుంది. ఈ ఐసిసి టోర్నమెంట్ ఈ నెల 19 నుంచి ప్రారంభమవుతుంది. ఫైనల్ మ్యాచ్ మార్చి 9 న జరుగుతుంది. ఈ ట్రోఫీకి ఇప్పటికే అన్ని జట్లు తమ స్క్వాడ్లను ప్రకటించాయి. అయితే, స్క్వాడ్ ప్రకటన తర్వాత, చాలా జట్లు పెద్ద షాక్‌కు గురయ్యాయి. ప్రతీ జట్టులోని కొంతమంది ప్లేయర్లు గాయాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారణంగా కొంతమంది ఆటగాళ్లను టోర్నమెంట్ నుంచి తొలగించేందుకు సిద్ధమవుతున్నాయి. ఓ జట్టులో అయితే ఏకంగా 9 మంది ఆటగాళ్లు గాయాలపాలయ్యారు. భారత్ విషయానికి వస్తే జట్టులో గాయపడిన జస్ప్రీత్ బుమ్రాను చేర్చుకుంది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా వెన్ను నొప్పితో బాధపడాల్సి వచ్చింది. బుమ్రాకు స్కాన్, అసెస్‌మెంట్ పరీక్ష రెండు రోజుల క్రితం జరిగింది. నివేదిక అందిన తర్వాతే అతనిని ఛాంపియన్స్ ట్రోఫీలో ఉంచాలా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇక బుమ్రాతో పాటు, ఇంగ్లాండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జామీ స్మిత్ కూడా గాయపడ్డాడు. అతను ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లాండ్ జట్టులో భాగం. రాజ్‌కోట్‌లో భారత్‌తో జరిగిన మూడో టీ20లో అతని కాలికి గాయమైంది. ఈ గాయం నుంచి స్మిత్ ఇంకా కోలుకోలేదు. న్యూజిలాండ్‌కు చెందిన స్పీడ్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ తొడ కండరాల గాయం కారణంగా ఈ ట్రోఫీతో పాటు, పాకిస్థాన్‌లో జరగనున్న ట్రై నేషన్ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. దీంతో న్యూజిలాండ్ టీమ్‌కు తీవ్ర నష్టం ఏర్పడనుంది. ఇక పాకిస్తాన్ వర్ధమాన బ్యాట్స్‌మన్ సామ్ అయూబ్‌ను కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తొలగించాల్సి వచ్చింది. అతను చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. ఈ ఏడాది ప్రారంభంలో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు శామ్ అయూబ్ తీవ్ర గాయపడ్డాడు. అయూబ్ ఫిట్‌గా ఉండి ఉంటే, అతనికి ఖచ్చితంగా పాకిస్తాన్ జట్టులో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఇక ఈ ట్రోఫీ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియాకు అతిపెద్ద దెబ్బ తగిలింది.

ఛాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో చేరిన 3 ఆస్ట్రేలియా ఆటగాళ్లను తొలగించారు. ఒకరు పదవీ విరమణ చేశారు. వెన్ను గాయం కారణంగా మిచెల్ మార్ష్ ఇప్పటికే జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత, కెప్టెన్ పాట్ కమ్మిన్స్ చీలమండ, జోష్ హాజిల్‌వుడ్ తుంటి గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. ఇంతలో, ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ అకస్మాత్తుగా రిటైర్ అయ్యాడు. స్టోయినిస్ కూడా గాయాలతో బాధ పడుతున్నాడు. కాగా ట్రోఫీకి దక్షిణాఫ్రికా జట్టులో భాగమైన ఇద్దరు ఫాస్ట్ బౌలర్లుకూడా పెద్ద ఎదురు దెబ్బ తగిలారు. గజ్జల్లో గాయం, అన్రిక్ నోర్కియా వెన్ను గాయం కారణంగా జెరాల్డ్ కోయెట్జీ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు.




# సౌతాఫ్రికా టి20 ఫైనల్లో.. ఛాంపియన్‌గా ముంబై

## రెండు సార్లు విజేత సన్‌రైజర్స్‌కు ఎదురు దెబ్బ

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టి20 టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌కు ఎదురు దెబ్బ తగిలింది. 20 టోర్నమెంట్‌లో గ్రాండ్ విక్టరీ కొట్టి ముంబై కేప్ టౌన్‌ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పటికే రెండుసార్లు విజేతగా నిలిచిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టును చిత్తు చిత్తుగా ఓడించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టును 76 పరుగుల తేడాతో ముంబై మట్టికరిపించింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన ముంబై బౌలర్ ట్రెంట్ బోల్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది. ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన బోల్ట్ 9 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీయడం జరిగింది. దీంతో ఫైనల్‌లో సన్‌రైజర్స్ జట్టు కకావికలమైంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 181 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లు సరైన లెన్త్‌తో బౌలింగ్ చేయకపోవడంతో ముంబై భారీ స్కోర్ చేయగలిగింది. ఇక ముంబై ఇన్నింగ్స్‌లో ఏ ఒక్క ప్లేయర్ 40 పరుగులు చేయలేకపోయినా, సమిష్టిగా తలా కొన్ని పరుగులు చేశారు. కోణార్ 39 పరుగులు చేయగా, డేవాల్డ్ బ్రేవిస్ 38 పరుగులు చేసి రాణించాడు. వికెట్ కీపర్ రికెల్టన్ 33 పరుగులు చేసి జట్టుకు అమూల్యమైన పరుగులు అందించాడు. లిండే 20 పరుగులు, దుస్సేన్ 23 పరుగులు చేశారు. ఇక ముంబై కెప్టెన్ రషీద్ ఖాన్, హెన్రిక్స్, కోరబిన్ కూడా డకౌట్ అయ్యారు. ముంబై కేప్ టౌన్ ఉంచిన 182 పరుగుల లక్ష్యాన్ని చేదించే క్రమంలో సన్‌రైజర్స్ దారుణంగా విఫలమైంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో 18.4 ఓవర్లు ఆడిన సన్రైజర్స్... 105 పరుగులకే ఆల్ అవుట్ అయింది. టామ్ అంబెల్ ఒక్కడే 30 పరుగులు చేయగా టోనీ 26 పరుగులు చేయగలిగాడు. ఇక సన్‌రైజర్స్ కెప్టెన్ ఐడెన్ మార్క్రం దారుణంగా విఫలమై ఆరు పరుగులకే అవుట్ అయ్యాడు. ఇలా టాప్ ఆర్డర్ బ్యాటర్లు ఎవరూ కూడా రాణించకపోవడంతో సన్‌రైజర్స్ 105 పరుగులకే కుప్పకూలింది. కాగా ఇప్పటికే రెండు సార్లు ఛాంపియన్ గా నిలిచిన సన్‌రైజర్స్ ఈసారి ఫైనల్ పరాజయం పాలవగా, మొదటిసారి సౌతాఫ్రికా టీ20 టోర్నమెంట్ ఛాంపియన్‌గా ముంబై కేప్ టౌన్ నిలిచింది.

## గ్రాండ్‌స్లామ్ చెస్‌లో నాకౌట్‌కు గుకేశ్

**న్యూఢిల్లీ:** ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టూర్‌లో భారత యువ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ నాకౌట్‌కు అర్హత సాధించాడు. జర్మనీలోని హంబర్గ్‌లో జరిగిన క్వాలిఫయర్స్ చివరి మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్ చేతిలో ఓటమి పాలైనప్పటికీ గుకేశ్ ముందంజ వేశాడు. ఈ టోర్నీ మొత్తంలో 9మ్యాచ్‌లు ఆడిన గుకేశ్‌స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయాడు. ఒక్క మ్యాచ్ లోనూ విజయం సాధించని భారత గ్రాండ్‌మాస్టర్, ఏడు మ్యాచ్‌లను డ్రాచేసుకొని, మరోరెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయ్యాడు. ఫలితంగా గుకేశ్ ఖాతాలో 3.5పాయింట్లు చేరాయి. పదిమంది ప్లేయర్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో ఎనిమిదో స్థానంలో నిలవడం ద్వారా గుకేశ్ నాకౌట్లో అడుగుపెట్టాడు. క్వాలిఫయింగ్ దశ ముగిసే సరికి ఫ్రాన్స్ గ్రాండ్ మాస్టర్ అలిరెజా ఫిరౌజా, ఉజ్బేకిస్తాన్‌కు చెందిన జవోకిర్ సిందరోవ్ చెరో 6.5 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో నిలిచారు. ఇక అమెరికా గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరున (6 పాయింట్లు) మూడోస్థానం దక్కించుకోగా, మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే), హికారు నకమురా (అమెరికా) చెరో 5.5 పాయింట్లతో వరుసగా నాలుగో, ఐదో స్థానాల్లో నిలిచారు. జర్మనీకి చెందిన విన్సెంట్ కైమెర్ 4 పాయింట్లతో ఆరో ప్లేస్ దక్కించుకున్నాడు. ఉజ్బేకిస్తాన్‌కు చెందిన నొదిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్, గుకేశ్ చెరో 3.5 పాయింట్లతో వరుసగా ఏడు, ఎనిమిదో స్థానాల్లో నిలిచారు.

## ముగిసిన టెన్నిస్ స్టార్ 'మాయ' పోరు



**న్యూఢిల్లీ:** ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టోర్నీలో సంచలన ప్రదర్శన కొనసాగిస్తూ వచ్చిన భారత టీనేజ్ టెన్నిస్ స్టార్ మాయ రాజేశ్వరన్ రేవతి పోరు సెమీ ఫైనల్లో ముగిసింది. ముంబై ఓపెన్ డబ్ల్యూ టీఏ-125 టోర్నీలో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో బరిలో కిదిగిన ఆమె అద్భుత ప్రదర్శనతో పలువురు అంతర్జాతీయ క్రీడాకారిణులను కంగుతినిపించి ఒక్క సారిగా వార్తల్లో నిలిచింది. కానీ ఆమె జోరుకు సెమీస్‌లో చుక్కెదురైంది. ఈ మ్యాచ్లో 15 ఏళ్ల భారత ప్లేయర్ 3-6, 1-6తో స్విట్జర్లాండ్‌కు చెందిన ప్రపంచ 117వ ర్యాంకర్ జిల్ టెచ్‌మన్ చేతిలో పరాజయం చవి చూసింది. మొత్తానికి బరిలోకి దిగిన తొలి సీనియర్ స్థాయి టోరీల్నో మాయ చేసిన పోరాటం అందర్ని ఆకట్టుకుంది. రెండో సెమీస్‌లో ఎనిమిదో సీడ్ మనంచయ సవంగ్‌కావ్ (థాయ్‌లాండ్) 6-2, 6-2తో రెండో సీడ్ రెబెక్కా మరినో (కెనడా)పై గెలిచి ఫైనల్ చేరింది.

# రెండో టెస్టులో..ఆస్ట్రేలియా సూపర్ విక్టరీ

## శ్రీలంక 9 వికెట్ల తేడాతో ఓటమి




**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ 2023-25ను ఆస్ట్రేలియా సూపర్ విక్టరీతో ముగించింది. గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో ఆసీస్ క్లీన్ స్వీప్ చేసింది. శ్రీలంక నిర్ధేశించిన 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కంగారులు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి చేధించింది. ఉస్మాన్ ఖవాజా (27), మార్నస్ లబుషేన్ (26) ఆజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు 8 వికెట్లు నష్టానికి 211 ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తమ రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌటైంది. దీంతో పర్యాటక ఆసీస్ ముందు కేవలం 75 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే శ్రీలంక ఉంచగలిగింది. కాగా లంక బ్యాటర్లలో సీనియర్ ఆల్రౌండర్ ఏంజెలో మాథ్యూస్ (149 బంతుల్లో 76; 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా, వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ (50 బంతుల్లో 48 బ్యాటింగ్; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. ఈ మ్యాచ్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్న సీనియర్ బ్యాటర్ దిముత్ కరుణరత్నే (14) ఎక్కువసేపు నిలువలేకపోగా, పతుమ్ నిషాంక (8), దినేశ్ చండిమాల్ (12), కమిందు మెండిస్ (14), కెప్టెన్ ధనంజయ డిసిల్వ (23) విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మాథ్యూ కునేమన్, నాథన్ లియోన్ తలా 4 వికెట్లు పడగొట్టగా, వెబ్స్టర్ రెండు వికెట్లు సాధించాడు. ఇక ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌లో 414 పరుగుల భారీ స్కోర్ చేయగా, శ్రీలంక తమ మొదటి ఇన్నింగ్స్‌లో 257 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ స్పిన్నర్లు మాథ్యూ కునేమన్, నాథన్ లియోన్ సత్తా చాటారు. రెండు ఇన్నింగ్స్‌ల కలిపి కునేమన్, లియోన్ చెరో 7 వికెట్లు పడగొట్టారు. కాగా ఆస్ట్రేలియా ఇప్పటికే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్‌ను ఓడించి ఆసీస్ తమ డబ్ల్యూటీసీ బెర్తు ఖారారు చేసుకుంది.

# డీప్ సీక్ ఎఐపై హ్యాకర్ల ఫోకస్

**ముంబై, ఫిబ్రవరి 9:** ఇప్పటికే చైనా ఎఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్‌కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఎఐ మోడల్‌ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఎఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఎఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్‌ను డెవలప్ చేయడానికి ఎఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు. ఎఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషుల కంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఎఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్‌వేర్ టెక్నా లజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది. డీప్ సీక్ మార్కెట్‌లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్‌ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్




లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఒరాకిల్‌తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల బారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనాకు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఎఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్‌లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఒరాకిల్ ఛైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్‌కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగింది.

# భారీగా పెరిగిన విదేశీ మారకద్రవ్యం..

**ముంబై, ఫిబ్రవరి 9:** జనవరి 31తో ముగిసిన వారానికి భారతదేశ ఫారెక్స్ నిల్వలు 1.05 బిలియన్ డాలర్లు పెరిగి 630.607 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ ఇటీవల తెలిపింది. గత నివేదికలో మొత్తం నిల్వలు 5.574 బిలియన్ల డాలర్ల నుంచి పెరిగి 629.557 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. రూపాయిలో అస్థిరతలను తగ్గించడంలో ఆర్‌బీఐ కీలక చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా ఫారెక్స్ మార్కెట్ జోక్యాలతో పాటు పునఃమూల్యాంకనం వంటి చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఆర్‌బీఐ చర్యల కారణంగా గత కొన్ని వారాలుగా వాల్యూ పరంగా తగ్గుతున్న నిల్వలు వరుసగా రెండవ వారంలో పెరిగాయి. 2024 సెప్టెంబర్ చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికు చేరాయి. అంటే ఫారెక్స్ నిల్వలు 704.885 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. జనవరి 31తో ముగిసిన వారానికి నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 207 మిలియన్ డాలర్లు తగ్గి 537.684 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడైంది. డాలర్ పరంగా వ్యక్తీకరించిన విదేశీ కరెన్సీ ఆస్తులలో విదేశీ మారక నిల్వలలో ఉన్న యూరో, పౌండ్, యెన్ వంటి యూఎస్ యేతర యూనిట్ల పెరుగుదల లేదా తరుగుదల ప్రభావం ఉంటుంది. ఈ వారంలో బంగారం నిల్వలు 1.242 బిలియన్ డాలర్లు పెరిగి 70.893 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 29 మిలియన్ల డాలర్లు పెరిగి 17.889 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయని అపెక్స్ బ్యాంక్ తెలిపింది. ఈ బ్యాంక్ గత వారం తెలిపిన వివరాల ప్రకారం భారతదేశం యొక్క నిల్వ స్థానం 14 మిలియన్ల డాలర్లకు తగ్గి 4.141 బిలియన్ల డాలర్లకు చేరుకుంది.





# బెంగళూరులో ఇల్లు కొంటున్న తెలుగు టెక్కీలకు అలర్ట్!

**బెంగళూరు, ఫిబ్రవరి 9:** ఇండియన్ సిలికాన్ వ్యాలీగా ఉన్న బెంగళూరుకు దేశంలోని అనేక ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు పనిచేసేందుకు వస్తూనే ఉంటారు. అయితే ఆ నగరంలో ఎక్కువగా స్థిరపడిన వారిలో ఎక్కువ శాతం రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, టెక్కీలు, వ్యాపారులు ఉన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగం కోసం నగరానికి వెళుతున్న వారు క్రమంగా అక్కడే స్థిరపడాలని ఇల్లు కూడా కొనాలని ప్లాన్ చేసుకుంటున్నారు. బెంగళూరును దశాబ్దాలుగా వెంటాడుతున్న రెండు సమస్యల్లో ఒకటి ట్రాఫిక్ ఇబ్బందులు కాగా రెండవది నీటిఎద్దడి సమస్య. అయితే నిరంతరం నగరంలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా కర్ణాటక ప్రభుత్వం ఫ్లైఓవర్లను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దాదాపు రూ.9,800 కోట్లను కొత్త ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఉపయోగించటం వ్యర్థమని ప్లానర్లు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం నగరంలోని జేపీ నగర్ నుంచి హెబ్బల్ మధ్య నిర్మిస్తున్న పొడవైన డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణంపై ప్రస్తుతం నిపుణుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రతిపాదిత రోడ్ కమ్ మెట్రో కారిడార్ ప్రాజెక్ట్ తప్పుడు దిశలో ఒక అడుగని మొబిలిటీ నిపుణులు చెబుతున్నారు. టన్నెల్ రోడ్లు, డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లు వంటి మౌలిక సదుపాయ ప్రాజెక్టులు ప్రజా రవాణా నెట్‌వర్క్‌లో ప్రయాణికుల సంఖ్యను, వాటాను తగ్గిస్తాయని వారు వాదిస్తున్నారు. రూ.9,800కోట్ల ప్రాజెక్టు కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే అందిస్తుందని రద్దీ పాయింట్‌ను మారుస్తుందని నిపుణులు సూచిస్తుంది. కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న చర్యలు నగరంలో నివసించే ప్రజల జీవితాల నాణ్యతను మెరుగుపరచదని నిపుణులు వాదిస్తున్నారు. ప్రజారవాణా కనెక్టివిటీ ద్వారా మాత్రమే అందరికీ ప్రాప్యత లభిస్తుందని వారు చెబుతున్నారు. ప్రాజెక్ట్ కోసం అన్ని వనరులను ప్రజా రవాణా వ్యవస్థలకు లాస్ట్ మైలు కనెక్టివిటీని అభివృద్ధి చేయడానికి ఉపయోగించాలి. ప్రైవేట్ ఆటగాళ్లను ఈ స్థలంలోకి అనుమతించడానికి ప్రభుత్వం స్టేజ్ క్యారేజ్ చట్టాన్ని సవరించాలని పబ్లిక్ మొబిలిటీ ప్రతిపాదకుడు సందీప్ అనిరుధన్ పేర్కొన్నారు. ప్రస్తుతం చాలా మంది తెలుగు ఐటీ ఉద్యోగులు ఇంటి అద్దెలు చెల్లించటం కంటే సొంతిల్లు కొనుక్కుని దానికి ఇఎంఐ చెల్లించటం ఉత్తమంగా బెంగళూరులో భావిస్తున్నారు. ఈ క్రమంలో సొంత ఇల్లు కొనుక్కునే ముందు ఆ ప్రాంతానికి రవాణా వ్యవస్థ కనెక్టివిటీ, ట్రాఫిక్ సమస్యలు వంటి వాటిని ముందుగా పరిగణలోకి తీసుకుని ప్రాపర్టీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు సదరు ప్రాంతంలో నీటి సమస్యలను సైతం ప్రజలు పరిగణలోకి తీసుకోవాలని రియల్టీ నిపుణులు సూచిస్తున్నారు. ఇవి భవిష్యత్తులో ఇల్లు అమ్మాలనుకున్నప్పుడు మంచి ధర రావటానికి కూడా సహాయంగా నిలుస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.



# నేటి మార్కెట్‌కు నిపుణులు సూచన

**ముంబై, ఫిబ్రవరి 9:** గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడుదొడుకులను చూశాయి. దీనికి ప్రధాన కారణాలను పరిశీలిస్తే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై విధించిన టారిఫ్స్ ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్ల పనితీరును వాణిజ్య యుద్ధ భయాలు కమ్మేయటంతో తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. ఇవి పెట్టుబడిదారుల సెంటిమెంట్లను భారీగా దెబ్బతీశాయి. ఇదే క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్ల విషయానికి వస్తే, ట్రంప్ ట్రేడ్‌యుద్ధంతో పాటు డిపోర్టేషన్, రిజర్వు బ్యాంక్ మానిటరీ పాలసీ సమావేశం వంటి ఇతర అంశాలు మార్కెట్లను ప్రభావితం చేశాయి. రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపును ప్రకటించినప్పటికీ వరుసగా మూడోరోజు కూడా శుక్రవారం మార్కెట్లు నష్టాల్లోనే క్లోజ్ కావటం గమనార్హం. ఈవారం ట్రేడింగ్ సెషన్లను పరిశీలిస్తే ప్రధానంగా కీలక బెంచ్ మార్క్ సూచీలు భారీ ఒలటాలిటీని చూశాయి. ఇటీవలి బడ్జెట్లో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించిన ఆదాయపు పన్ను కోతలు, ఆర్బీఐ వడ్డీ రేట్ల తగ్గింపులు ఆర్థిక వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. అయితే దాని విజయం పన్ను పొదుపులు అధిక వినియోగం, పెట్టుబడిగా ఎంత ప్రభావవంతంగా అనువదిస్తాయనే దానిపై ఆధారపడి ఉంటుందని కేపిటల్ మైండ్సెట్ ప్రతినిధి కృష్ణ అప్పల అభిప్రాయపడ్డారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉంటే భారత ఆర్థిక వ్యవస్థ స్థిరమైన రికవరీని చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు. వ్యాపారులు, ఇన్వెస్టర్లు కొత్తగా వచ్చే అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఇది కీలకమైన కాలంగా మారుతుందని అన్నారు.

# చిన్న, మధ్యతరహా వ్యాపారుల కోసం ఎస్ఎంఎఫ్‌జి

**ముంబై, ఫిబ్రవరి 9:** ఎస్ఎంఎఫ్ జీ ఇండియా క్రెడిట్ బిజినెస్ లోన్ కొత్త బ్రాండ్ ఫిల్మ్ రిలీజ్ చేసింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపారులకు ఆర్థిక సాయం అందించే థీమ్‌తో దీన్ని రూపొందించింది. వారిలో ఒక ఆశ నింపేందుకు, వారి జీవితాలను సమూలంగా మార్చేందుకు, వారి ముందున్న అనంతమైన అవకాశాలను తెలియజేస్తూ ఈ బ్రాండ్ ఫిల్మ్ రూపొందింది. చిన్న, మధ్య తరహా వ్యాపారుల కోసం ఎస్ఎంఎఫ్‌జీ ఎంత కమిట్‌మెంట్‌తో ఉందో ఈ ఫిల్మ్ తెలియజెప్తుంది. వారు మరింత పెద్ద కలలు కనేందుకు, మరింత ఎదిగేందుకు, అభివృద్ధి చెందేందుకు ఎస్ఎంఎఫ్ జీఇండియా క్రెడిట్ బిజినెస్ లోన్ ఎలా సహకరిస్తుందో కళ్లకు కట్టినట్టు ఉంది. వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు కష్టాలు పడుతున్న ఓ చిన్న రిటైలర్ జీవితంలో జరిగే సంఘటనలకు హాస్యాన్ని జోడించి, మ్యూజికల్ టచ్ ఇచ్చి మరింత హృద్యంగా ఈ ఫిల్మ్ చిత్రీకరించారు. ఎస్ఎంఎఫ్ జీ ఇండియా క్రెడిట్ బిజినెస్ లోన్ అనేది ఆ చిరు వ్యాపారి జీవితాన్ని ఎలా మలుపుతిప్పింది? ఆ తర్వాత అతని జీవితం ఎలా మారిపోయింది?, అతనికి కొత్త గుర్తింపును ఎలా తీసుకొచ్చింది? ఆతని ఆర్థిక పరిస్థితి ఎంత మెరుగు పడిందనే అంశాలను హృద్యంగా చిత్రీకరించారు. ఒక వ్యక్తి ఆశయం, అతని ఆర్థిక స్వావలంబన ఎంత పవర్ ఫుల్‌గా ఉంటుందో ఈ ఫిల్మ్‌లో అంతర్లీనంగా ఉంటుంది. ఈ ఫిల్మ్ గురించి ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అజయ్ పరీక్ మాట్లాడుతూ 'భారతదేశ జీడీపీలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల వాటా 30శాతం ఉంది. ఉద్యోగాల కల్పనలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కానీ, వారికి రుణాలు కావాల్సినప్పుడు మాత్రం కొన్ని సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. అలాంటి వారికి సరళమైన రేటుకే వడ్డీకి, తక్కువ డాక్యుమెంట్లు, సులభమైన చెల్లిపు పద్ధతుల్లో ఎస్ఎంఎఫ్ జీ ఇండియా క్రెడిట్ రుణాలు ఎలా కల్పిస్తుందో ఈ బ్రాండ్ ఫిల్మ్ తెలియజేస్తుంది. టార్గెట్ ఆడియన్స్‌ను చేరుకోవడానికి సరిపోయే భిన్నమైన కథనం, మ్యూజికల్ టచ్, సరదాగా ఉండే సన్నివేశాలు అన్నీ ఈ ఫిల్మ్‌లో ఉన్నాయి.' అని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14